12-3Pg1fBV.qxd:12-3Pg1fBV.qxd 01/01/01 7:51 AM Page 1

మాజిక్ గత వారం...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
: fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 41 పేజీలు: 12 వెల: 6.50



ఓపెన్ హైమర్‌కు 'ఆస్కార్' అవార్డుల పంట

- వివరాలు 'తెర'లో







# అభివృద్ధి అంటే ఇదే

## పులివెందుల ప్రగతి అనంతం..

### రూ. 861.84 కోట్లతో పలు నిర్మాణ పనులను ప్రారంభించిన సిఎం జగన్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



సోమవారం పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సిఎం జగన్

**పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త:** సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరి ముందు నిలుచున్నానంటే మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే కారణమని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది ఇక అనంతం అని, కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుదని, సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందులలో రూ.861.84కోట్లతో అభివృద్ధి చేసిన నిర్మాణ పనులను సోమవారం సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.861.84కోట్లతో >>2

# మారిన లెక్కలు!

## బిజెపికి పది అసెంబ్లీ, ఆరు లోక్‌సభ స్థానాలు

### సీట్లు తగ్గించుకున్న పవన్‌కల్యాణ్, టిడిపిలు

### జనసేన 21 అసెంబ్లీ రెండు లోక్‌సభ స్థానాలు

### ఇతర స్థానాల్లోనే టిడిపి పోటీ

**అమరావతి, మార్చి 11:** అటు సార్వత్రిక ఎన్నికలు ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మూడు పార్టీలమధ్య ఏకాభిప్రాయం కుదిరింది. సోమవారం టిడిపి అధినేత చంద్రబాబు నివాసంలో జరిగిన శిఖరాగ్ర చర్చల్లో >>2



సిఎఎ నోటిఫికేషన్ అనంతరం వారణాసిలో బిజెపి కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# అమల్లోకి సిఎఎ

- దేశవ్యాప్తంగా పౌరసత్వ చట్టం అమలుకు నోటిఫికేషన్
- కేంద్రం సంచలన నిర్ణయం
- 2019 డిసెంబర్‌లోనే పార్లమెంట్ ఆమోదం
- 2014కు ముందు పాక్, బంగ్లా, అఫ్ఘాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం
- దేశంలో ఐదేళ్లు ఉంటేచాలు.. నిబంధన సడలింపు

**న్యూఢిల్లీ, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఎన్డీయే సర్కారు కీలక నిర్ణయాలనుప్రకటిస్తోంది. మరికొన్ని రోజుల్లోనే నోటిఫికేషన్ రావచ్చున్న అంచనాల నేపథ్యంలో ఎన్డీయే సర్కారు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. సోమవారం నుంచే సిఎఎ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. 2016లోనే పార్లమెంటులో ఆమోదం పొందినా చట్టరూపంలోకి రాలేదు. సోమవారం కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదలచేసింది. 2019 డిసెంబరు 11వ తేదీ ఈ పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంటు ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ఆనాటి రాష్ట్రపతి రామ్‌నాథ్ >>2

## 50 ఆలయాల అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు

2లో

### టిటిడి డేటా కేంద్రాల నిర్వహణకు 12 కోట్లు



# అగ్ని-5 సక్సెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షణరంగ పరిశోధన సంస్థ డిఆర్డీఓ రూపొందించిన అగ్ని-5 క్షిపణి పరీక్షలు విజయవంతం అయ్యాయి. మిషన్ దివ్యాస్త్రపేరిట రూపొందించిన ఈ క్షిపణి ప్రయో గించిన వెంటనే విభిన్న ధృవాల్లోకి వెళ్లి లక్ష్యాన్ని ఛేదించి >>2

జీవితాలను పణంగా పెడుతూ, రాత్రనకా, పగలనకా సముద్రం పైన కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచుతూ.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న మన ప్రభుత్వం..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం లో రూ. 289 కోట్లతో నిర్మించిన
జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం మరియు

ONGC పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు
ఐదో విడతగా రూ. 161.86 కోట్ల పరిహారం చెల్లింపు..

25,000 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలంలో రూ. 289 కోట్లతో నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించడంతో పాటు, ONGC పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వమే చొరవ తీసుకుని ONGC ద్వారా ఐదో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ. 11,500 చొప్పున 6 నెలలకుగాను రూ. 69,000, మొత్తంగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ఇప్పుడు అందిస్తున్న రూ.161.86 కోట్ల సాయంతో కలిపి జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వం చొరవతో ఇప్పటివరకు ఐదు విడతల్లో అందించిన ఓఎన్‌జీసీ పరిహారం మొత్తం రూ. 647.44 కోట్లు..

మత్స్య రంగానికి వివిధ పథకాల ద్వారా ఈ 58 నెలల కాలంలో మన ప్రభుత్వం అందించిన లబ్ధి రూ. 4,913 కోట్లు..

మత్స్య, ఆక్వా రైతులకు సేవలు అందించేందుకు వీలుగా వెబ్ అప్లికేషన్ eMatsyakar ప్రారంభం... సహాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్
155251 / జగనన్నకు చెబుదాం 1902

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రత్యేకతలు..
- 25 వేల మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చనున్న ఫిషింగ్ హార్బర్..
- 1,250 మోటరైజ్డ్, మెకనైజ్డ్ బోట్లు నిలుపుకునేందుకు అవకాశం..
- ఏడాదికి 41,250 టన్నుల మేర సముద్ర మత్స్య సంపద ఉత్పత్తి చేసే అవకాశం..
- కోల్డ్ చైన్, ఐస్ ప్లాంట్లు, చిల్ రూమ్‌లు వంటి మౌలిక సదుపాయాల కల్పన, బోట్ రిపేర్ వర్క్ షాపులు, గేర్ షెడ్ లు, నెట్ మెండింగ్ షెడ్ల ద్వారా మత్స్యకారులకు మరింత లబ్ధి..



సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి, వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మన ప్రభుత్వం.. నేడు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం.. చురుగ్గా ఇతర ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులు..

మత్స్య ఎగుమతులకు మరింత ఊతమిస్తూ ఈ 58 నెలల్లోనే సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం.. శరవేగంగా నిర్మాణ పనులు.. పోర్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున ఉపాధి, తక్కువ రవాణా ఖర్చుతో ఎగుమతులు..



డా॥ సీదిరి అప్పలరాజు
మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సీఎం క్యాంపు కార్యాలయం నుండి 12 మార్చి 2024 మధ్యాహ్నం 3 గం.లకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రారంభించి, ఓఎన్‌జీసీ పైప్‌లైన్ పనుల కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు పరిహారాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

12-3pg2exHMNWJQE.qxd:12-3pg2exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1





సోమవారం అమరావతిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న చంద్రబాబు

# అమల్లోకి సిఏఏ

>> కోవిడ్‌కూడా సంతకంచేసారు. అయితే ఈ సవరణ చట్టంపై తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. నిబంధనలు, విధివిధానాలు మాత్రం ఇప్పటివరకూ కేంద్రం రూపొందించలేదు. అంతేకాకుండా సిఎఎను అమలులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించడం ఇపుడు సంచలనానికి దారితీసింది. ఈ చట్టంప్రకారం 2014కు ముందు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర పౌరులకు భారత పౌరసత్వం కల్పించడమే ఈపౌరసత్వ సవరణ చట్టం ప్రధాన లక్ష్యం. ఎవరైతే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు 2014కంటే ముందు భారత్‌కు వలసవచ్చి ఉన్నవారికి భారత పౌరసత్వం కల్పిస్తారు. అయితే 1995లో వచ్చిన పౌరసత్వ చట్టానికి సవరణలుచేస్తూ 2019లో పౌరసత్వ సవరణ చట్టం తెచ్చింది. ఈ కొత్త చట్టంలో విదేశాలనుంచి వలసవచ్చిన ముస్లింలను మినహాయించడం తీవ్ర వివాదానికి కారణం అయింది. దీనితో 2019లో తీసుకువచ్చిన ఈచట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తనిరసనలు వ్యక్తం అయ్యాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన ముస్లిమేతర పౌరులకు ఎలాంటి ధృవీకరణపత్రాలు లేకపోయినా, గడువు ముగిసినా వారు భారత పౌరసత్వంకోసం దరఖాస్తుచేసుకోడానికి అర్హులని ఈచట్టంచెపుతోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకుంటే భారత పౌరసత్వం అందిస్తారు. ఈ సిఎఎ బిల్లును ముందు 2016లోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోప్రవేశపెట్టింది. అప్పుడు ఎన్డీఏ మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషత్‌పార్టీసహా అన్ని విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అలాగే 2014 డిసెంబరు 31వ తేదీ లోపు భారత్‌లో వలసవచ్చినమతపరమైన మైనార్టీలకు ఆక్రమవలసదారులపౌరసత్వం ఇస్తారు. అయితే వలసదారులు భారత్‌లో కనీసం 11 ఏళ్లు ఉండాలన్న నిబంధనను ఐదేళ్లకు తగ్గించారు. విదేశాలనుంచి వలసవచ్చినవారికి పౌరసత్వం ఇచ్చేందుకు ఇలా మతాన్ని ప్రాతిపదికగా తీసుకోవడం మనదేశంలో ఇదే తొలిసారి. ఇక సిఎఎ పరిధిలోముస్లింలను చేర్చకపోవడం కూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది. గజిట్ విడుదలప్రకారం ఈ కొత్తచట్టంలో

- హిందువులు, జైనులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు 2014డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చి ఉన్నవారైఉండాలి. వీరు బంగ్లాదేశ్, పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి వలసవచ్చినవారై ఉండాలి.
- గడచిన 14 ఏళ్లలో కనీసం ఐదేళ్లు అయినా ఉండాలి. అదికూడా గత ఏడాది కచ్చితంగా దేశంలోనే నివసిస్తూ ఉన్నవారై ఉండాలి. వాస్తవానికి 11 ఏళ్లపాటు ఉండాలన్న నిబంధన ఉన్నా ఇపుడు ఐదేళ్లకు సడలించారు.
- అయితే ఈ పౌరసత్వ చట్టం అస్సాం, మేఘాలయ,మబిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలను మినహాయించింది. వీటిని రాజ్యాంగంలోని ఆరో అధికరణంలో చేర్చి ఉన్నందున అస్సాంలోని కార్బి ఆంగ్లాంగ్, మేఘాలయిలోని గారో హిల్స్, మిజోరమ్‌లోని చక్మాజిల్లా త్రిపురలోని ఇతర గిరిజన ప్రాంతాలకు ఈ చట్టం మినహాయింపునిచ్చింది.
- ముస్లింలను ఈ చట్టంలో చేర్చకపోవడాన్ని ఇప్పటికీ ఆ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఉగ్రవాద విధ్వంసక చర్యల పాత్ర పొరుగునుంచే ఎక్కువ ఉంటున్నందున ప్రత్యేకించి ఈమూడు దేశాల్లోనే ఈ వర్గాన్ని సిఎఎ పరిధిలోకి తీసుకురాలేదని తెలుస్తోంది.
- గడచిన నాలుగేళ్లలో అనేకసార్లు పొడిగిస్తూ వచ్చినతర్వాత ఇపుడు కొత్త చట్టం అమలులో రెండుమూడురోజుల్లోనే ఎన్నికలకోసం ప్రకటించిందని ప్రధాన విపక్షాలన్నీ ధ్వజమెత్తు తున్నాయి. అయితే వీటిని ఎన్డీఏ ప్రభుత్వం కొట్టిపారేసింది.
- పౌరసత్వ సవరణ చట్టాన్ని రెండుమూడురోజుల్లోనే అమలుకు తీసుకువస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలిపర్యటనల్లో చెపుతున్న సంగతి కూడా తెలిసిందే.

**పలుచోట్ల కట్టుదిట్టమైన భద్రత**

సిఎఎ నిబంధనలను కేంద్ర హోంశాఖనోటిఫై చేయడంతో ఢిల్లీలో పలు చోట్లభద్రతను కట్టుదిట్టంచేసారు. ఈశాన్య ఢిల్లీలోని షాహీన్‌బాగ్, జామియా, ఇతర సున్నిత ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాలను కొన్నిచోట్ల మోహరించారు.

# అభివృద్ధి అంటే ఇదే

>> అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఇది అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమన్నారు. పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ పులివెందులలో పర్యటించారు. ఉదయం 10.45 గంటలకు బాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు మార్గాన కదిరిరోడ్డులో రూ.500కోట్ల నాబార్డు, ఆర్ఐడిఎఫ్ నిధులు వెచ్చించి అధునాతన వసతులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్న మెంట్ జనరల్‌హాస్పిటల్ భవనాలను ముఖ్యమంత్రి జగన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో ప్రతి ఏడాది 150మంది వైద్య విద్యార్థుల అడ్మి షన్‌తో పాటు మొత్తం 750మంది విద్యార్థులు, 627 పడకల సామర్థ్యంతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేశారు. ఈ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపీడీ బ్లాక్, ఐపీడీ బ్లాక్, 24గంటలు ఆక్యూటేరేట్ బ్లాక్ భవనాలు ఉన్నాయి. అనంతరం పులివెందులనియోజకవర్గ పరిధిలోని నల్లపురెడ్డి పల్లె మార్గంలో రూ.20.18కోట్ల రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక, సాంకేతిక సదుపాయాలతో 5 ఎకరాల్లోనూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్‌హౌస్‌ను సిఎం ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న నాలుగు కోల్డ్‌రూములు, 125 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు ప్రీ కూలింగ్ ఛాంబర్లు, రేపెన్ ఛాంబర్లు, మిషనరీ రూమ్స్, 60మెట్రిక్ టన్నుల వేబ్రిడ్జితో పాటు బనానా, చీనీకాయలకు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లీనింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేశారు. అనంతరం 2.79ఎకరాల్లో రూ.38.15కోట్ల ప్రభుత్వ, పాడా నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ ఆర్ మినీ సెక్రెటేరియట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. పట్టణ నడిబొడ్డున రూ.70.00లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్ను, వైఎస్ఆర్ విగ్ర హాన్ని సిఎం ఆవిష్కరించారు. మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.11.04 కోట్లతో ప్రభుత్వం, ఏపీఎస్‌డీసీఎల్ నిధులతో అభివృద్ధి చేసిన సెంట్రల్ బోలేవార్డును ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం 100 ఎకరాల్లో రూ.65.99 కోట్ల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌ను సిఎం ప్రారంభించారు. అనంతరం రూ.175కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన ఆదిత్యా బిర్లా యూనిట్‌ను సిఎం ప్రారంభించారు. అనంతరం అక్కడ నుండి ఇడుపులపాయకు సిఎం జగన్ బయలుదేరి వెళ్లి అక్కడ రూ.39.13కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 16 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ పార్కును సిఎం ప్రారంభించారు. అనంతరం కడపకు వెళ్లి ప్రత్యేక విమానంలో విజయవాడకు వెళ్లారు.

## అగ్ని-5 సక్సెస్

>> విధ్వంసంచేస్తుంది. భారత అణుపాటవానికి నిదర్శనంగా ఈ క్షిపణిని రూపొందించారు. పూర్తి అణుసామర్థ్యంతో ఉన్న అగ్ని-5 క్షిపణి స్వతంత్ర బహుళ లక్ష్య ప్రవేశ వాహిక(ఎంఐఆర్‌వి)గా పనిచేస్తుంది. ఈ పరీక్షను మిషన్‌దివ్యాస్త్రగా కేంద్రంప్రకటించింది. మొట్టమొదటిసారిగా ఈ సాంకేతికపరిజ్ఞానం పరీక్ష కూడా విజయవంతం అయింది. అంతేకాకుండా ఏకకాలంలో బహుళ వార్‌హెడ్స్‌ను విడుదలచేస్తూ ఒకే సారి లక్ష్యాలను ఛేదించుకుంటూ పోతాయి. రక్షణరంగంలో సరికొత్తదైన టెక్నాలజీ ఇపుడు భారత సొంతం అయింది. క్షిపణిప్రయోగం విజయవంతం కావడంతోప్రధానిమోదీ డిఆర్డీఓ శాస్త్రవేత్తలను అభినందించారు.



కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి షెకావత్

**ఇంద్రకీలాద్రి, మార్చి 11, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దర్శించుకున్నారు. సోమవారం దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం చేసుకున్న తరువాత ఆయనకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మారిన లెక్కలు!

>> సీట్ల పంపకాలు కొలిక్కివచ్చాయి. కేంద్ర జలశక్తి వనరులశాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్‌పాండా, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. సుమారు ఎనిమిది గంటలపాటు సాగిన ఈ సమావేశంలో ఎట్టకేలకు సీట్ల సర్దుబాటు కొలిక్కివచ్చింది. బిజెపి చేసిన డిమాండ్లకు రెండుపార్టీలుకూడా తలొగ్గాల్సి వచ్చింది. అయితే ఈ కీలక సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురంధేశ్వరి పాల్గొనక పోవడం పలు చర్చలకు దారితీసింది. ఇక సీట్ల పరంగాచూస్తే గతంలో 24 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించిన పవన్ ఇపుడు మూడు స్థానాలు తగ్గించుకుని 21 స్థానాలకు దిగివచ్చారు. అలాగే రెండు లోక్‌సభ స్థానాల్లో పోటీచేసేందుకు నిర్ణయించింది. ఇక బిజెపినుంచి అయితే తమ పార్టీకి విజయావకాశాలుపెరిగాయని, పార్టీపరంగా పోటీచేసేందుకు ఆశావహులు, ఔత్సాహికులు భారీసంఖ్యలోఉన్నందున రెండంకెల బలాన్ని ఇవ్వాలని కేంద్రమంత్రి పట్టుబట్టారు. దీనితో అటు జనసేన, ఇటు టిడిపిలు రెండూ కూడా తమ సీట్లను అనివార్యంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. ఎట్టకేలకు భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో పది అసెంబ్లీస్థానాలు, ఆరు ఎంపి స్థానాల్లో పోటీచేసేందుకు అంగీకరించింది. జనసేనపరంగా ఇప్పటికే నెల్లిమర్ల, అనకాపల్లి, కాకినాడరూరల్, రాజానగరం, రాజోలు, నిడదవోలు, తెనాలిస్థానాల్లో పోటీచేస్తుంది. ఇతర స్థానాల్లోకూడా టిడిపి, బిజెపి, పవన్ పార్టీలు ఎవరెవరు ఎక్కడినుంచి పోటీచేస్తారన్న వివరాలనుకూడా సత్వరమే విడుదలచేసి పార్టీఉమ్మడి కార్యాచరణను ప్రారంభించాలని నిర్ణయించాయి. మారిన లెక్కలప్రకారం తెలుగుదేశం పార్టీ 144అసెంబ్లీస్థానాల్లోను, 17 లోక్‌సభ స్థానాల్లో పోటీకి నిర్ణయించింది. పార్టీ విజయావకాశాలను బేరీజువేసుకుంటూ బిజెపిని తమతో కలుపుకునివెళ్లేదిశగా ఎంతమాత్రం రాజీలేని ధోరణితో జనసేన, టిడిపిలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యేలోపు సమిష్టికార్యాచరణను రూపొందించాలని నిర్ణయించాయి. అంతేకాకుండా మూడు పార్టీల ఆధ్వర్యంలో మహాబహిరంగసభ ఏర్పాటుపైనా ప్రాథమికస్థాయిలో చర్చలుజరిగినట్లు సమాచారం. సీట్లపరంగా పొత్తులు కొలిక్కిరావడంతో ఈనెల 17వ తేదీ మూడు పార్టీలు సమిష్టిగా భారీ బహిరంగసభను నిర్వహించేందుకు నిర్ణయించాయి. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద బహిరంగ సభా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# టెట్, డిఎస్సీ మధ్య గడువు పెంపు

## ఈ నెల 30 నుంచి ఏప్రిల్ మధ్య నిర్వహణ

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),డిఎస్సీ మధ్య గడువు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకు టెట్, డిఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. టెట్,డీఎస్సీ పరీక్షలు వెంటవెంటనే నిర్వహించడం వల్ల తగిన శిక్షణ,అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఉండడం లేదని అభ్యర్థులు ఆరోపించారు.రెండు పరీక్షలు మధ్య తగిన గడువు ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు.ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.దీంతో తాజా టెట్,డిఎస్సీ షెడ్యూల్‌ను అనుసరించి మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు రోజుకు రెండు విడుతలగా సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టుల పరీక్షలు నిర్వహిస్తారు.ఏప్రిల్7న ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర(టీజీటీ), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర(పీజీటీ). ప్రిన్సిపల్ పోస్టులకు ఇంగ్లీషు ప్రావీణ్య పరీక్ష ఉంటుంది.
ఏప్రిల్13 నుంచి ఏప్రిల్ 30 వరకు స్కూల్ అసిస్టెంట్, టిజిటి,పిజిటి,వ్యాయమ డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టులకు పరీక్షలుఉంటాయి.ఈ నెల20 నుంచి పరీక్ష కేంద్రాల ఎంపికకు అభ్యర్థులు ఆప్షన్స్ నమోదుచేసుకోవాలి.ఈ నెల 25 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేశ్‌కుమార్ తెలిపారు.

# దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిలును సోమవారం మంజూరు చేసింది. 2021 నవంబరు 17న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శివశంకర్‌రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టుచేశారు.
సిబిఐ కోర్టు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని రిమాండ్‌పై చంచల్ గూడ సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ నేపథ్యంలో హైదరాబాదు హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షలతో రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అలాగే హైదరాబాదు విడిచి వెళ్లకూడదని, పాసుపోర్టు సరెండరు చేయాలని, ప్రతి సోమవారం హైదరాబాదు సిసిఎస్ పోలీసుల ముందు హాజరు కావాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# 50 ఆలయాల అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో 15 చారిత్రాత్మక,పురాతన ఆలయాలు,13 టిటిడి నిర్మించిన ఆలయాలతో బాటు ఆధీనంలోకి తీసుకున్న 22 ఆలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీవాణి ట్రస్టునిధులు ఉపయోగించేందుకు నిర్ణయించారు. టిటిడి ఐటి సేవలకోసం టైర్ 3 డేటా సెంటర్, డిజాస్టర్ రికవరీ సెంటర్‌లు ఐదేళ్లపాటు నిర్వహణకు 12కోట్లు రూపాయలు మంజూరు చేస్తూ ఆమోదించారు. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శిద్దా వీరవెంకటసుధీర్‌కుమార్, వై.సీతా రామిరెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్,వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు.పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. టిటిడిలో గతంలో చాలామంది నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్ఓఆర్)ద్వారా కాకుండా బోర్డు ఆమోదంతో పరిపాలన సౌలభ్యం కోసం కాంట్రాక్టు, పొరుగుసేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. జిఒ నంబర్ 114 ప్రకారం కొన్ని నిబంధనలను సడలించి వారి సేవలు ఉపయోగించుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఉపయోగంలో ఉన్న యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)-1లో 10 లిఫ్టులు ఏర్పాటు చేసేందుకు టెండర్ ఆమోదించారు. తిరుమలలో బాలాజీనగర్ తూర్పువైపు,పద్మావతి విశ్రాంతి భవనం ఔటర్ కారిడార్ ప్రాంతంలో మిగిలి పోయిన ఫెన్సింగ్‌ఏర్పాటుకు 1.50కోట్లు రూపాయలు నిధులు మంజూరుకు ఆమోదించారు. 14కోట్ల రూపాయలతో తిరుమలలోని టిటిడి ఉద్యోగుల పాత సిటైప్ క్వార్టర్స్, డిటైప్,కొత్త సిటైప్, డి టైప్ క్వార్టర్స్‌లలో మిగిలిన ఉన్న 184 క్వార్టర్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. ఐటి స్టాండర్డ్ ప్రోటోకాల్ ప్రకారం లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఏడు సంవత్సరాలకోసారి టెక్ రీప్లేస్‌మెంట్ చేయాలని, ఇందులో భాగంగా ఐదేళ్లపాటు డేటా సెంటర్ల నిర్వహణకు 12కోట్లు రూపాయలు మంజురుకు ఆమోదించారు.
తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో ప్రమాదవశాత్తు మరణించిన తిరుమల ఆలయ పరిచారక యతి రాజన్ నరసింహన్ కుటుంబానికి 5లక్షలు రూపాయలు ఆర్థికసాయం ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల కోడ్ త్వరలో రానుండటంతో సోమవారం టిటిడి పాలకమండలి సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా హైదరాబాద్-తిరుపతి,విశాఖపట్నం-తిరుపతి మధ్య నడిచే పలు విమానాలు ఏకంగా శేషాచలం కొండలపై తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంపై ప్రయాణిస్తున్నాయి. ఈ విమానాలు ఆలయం మీదుగా వెళ్లడాన్ని ఆగమశాస్త్ర నిబంధనలు అంగీకరించవు. ఈ నేపథ్యంలో తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించే పరిస్థితి లేదని సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ తేల్చడంతో పాలకమండలిలో నిర్ణయం తీసుకోలేదు.

**వారం - వర్జ్యం**

తేది: 12-03-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ 7:54,తదియ పూర్తి
రేవతి రా 8:29 వ,ఉ 09:46 -11:12,
దు:ఉ 08:51 - 09:39, 2) రా 11:12-12:00
శుభసమయం ఉ.5:30-6:30,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

**వార్తాఫలం**

**మేషం**:ప్రయాణాలలో నూతన మిత్రులపరిచయాలుకలుగును. పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**వృషభ**: కాంట్రాక్టులు పొందుతారు.సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం**:బంధువుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**కర్కాటకం**: విందు, వినోదాలలో పాల్గొంటారు.నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం**: సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు.పాత బాకీలు తీరుస్తారు.

**కన్య**: : కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధన లాభం.

**తుల** : అరుదైన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తాయి.నూతన వస్తు, వస్త్ర కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం**:ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**ధనుస్సు**: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**మకరం** :నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం**:దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం** :దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:11/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 953806
2nd Prize Rs.7000/- 82954
3rd Prize Rs.3500/-
05831 18746 24556 53085 59712
68858 74927 78237 88083 97875
4th Prize Rs.200/-
2381 4159 4605 5266 5669 7765 8220
8458 9172 9518
5th Prize Rs.100/-
0958 2488 2522 2753 2783 5777 5968
6663 8514 9866
6th Prize Rs.50/-
0111 0891 2904 4371 6329 8099 9260
0119 1237 2949 4552 6428 8165 9370
0133 1342 3068 4768 6449 8194 9513
0216 1393 3181 4862 6651 8304 9677
0228 1470 3213 4956 6704 8314 9745
0300 1526 3253 4966 6837 8337 9771
0389 1772 3428 5273 6915 8355 9782
0403 1883 3653 5410 6972 8387 9784
0492 1999 3667 5658 7313 8551 9938
0653 2040 3766 5675 7418 8722 9950
0669 2518 3796 5697 7511 8752
0688 2519 4070 5727 7519 8767
0759 2537 4072 5819 7678 9059
0806 2549 4348 5973 8028 9159
0820 2859 4357 6090 8076 9227

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 124795
2nd Prize Rs.7000/- 91571
3rd Prize Rs.3500/-
07636 11567 16217 28502 32417
60177 82177 97505 98515 99722
4th Prize Rs.200/-
0654 0728 1718 1780 2668 2744 5583
6389 6516 7959
5th Prize Rs.100/-
1085 2059 2332 2614 5624 6858 7195
7877 8321 9999
6th Prize Rs.50/-
0137 1153 2522 4960 6686 7845 9058
0234 1169 2773 5066 6704 7882 9061
0303 1255 3723 5090 6810 7935 9171
0351 1362 3733 5227 6837 7965 9219
0566 1379 3886 5266 6919 8002 9221
0772 1438 3917 5356 6920 8006 9259
0785 1480 3920 5380 7214 8111 9452
0841 1552 3963 5469 7299 8250 9931
0898 1568 3971 5550 7341 8537 9956
0952 1728 4140 5872 7449 8597 9989
0968 1837 4337 5966 7526 8608
0969 1897 4352 6050 7678 8610
1015 2003 4522 6127 7795 9006
1059 2130 4803 6420 7803 9040
1112 2312 4939 6508 7809 9054

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:11/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 453368
2nd Prize Rs.7000/- 47461
3rd Prize Rs.3500/-
22663 28717 30007 37345 48563
61333 62745 71884 71938 83261
4th Prize Rs.200/-
1917 2331 3238 3521 4001 4249 5156
5350 8432 8881
5th Prize Rs.100/-
0273 2021 4279 4636 6388 6833 7386
7388 7974 8916
6th Prize Rs.50/-
0202 1800 3361 4472 6732 8050 9036
0275 1877 3435 4566 6831 8187 9045
0586 1962 3470 4643 6932 8227 9051
0614 2036 3593 4858 7019 8309 9225
0714 2055 3635 5474 7026 8422 9569
0801 2318 3655 5715 7040 8451 9584
1015 2483 3725 5801 7104 8531 9673
1021 2557 3953 5873 7174 8579 9719
1031 2579 4117 5897 7178 8611 9740
1164 2603 4151 6312 7219 8649 9993
1169 2687 4330 6314 7414 8662
1330 2748 4338 6367 7487 8712
1410 2794 4358 6550 7609 8894
1570 2970 4384 6716 7639 8899
1729 3111 4455 6726 7730 8964

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 244979
2nd Prize Rs.7000/- 27324
3rd Prize Rs.3500/-
18494 20030 27149 43443 50548
51137 83466 86483 93351 96401
4th Prize Rs.200/-
0603 0894 1629 3140 4204 4766 5554
5866 7061 8388
5th Prize Rs.100/-
0775 1329 1558 2626 3422 5502 6737
7651 8382 8836
6th Prize Rs.50/-
0080 2241 3148 4457 6062 7982 8996
0127 2286 3156 4490 6100 8148 9031
0155 2347 3468 4515 6159 8190 9408
0209 2400 3658 4566 6166 8327 9421
0356 2489 3672 4769 6300 8391 9549
0869 2516 3704 4911 6365 8551 9695
0904 2525 3815 4926 6504 8568 9736
1320 2715 3843 5054 6726 8581 9819
1403 2740 3875 5149 7064 8676 9882
1432 2786 3878 5224 7113 8683 9913
1604 2841 4040 5353 7139 8753
1619 2887 4072 5489 7496 8785
1637 2918 4105 5602 7587 8819
1879 2968 4443 5792 7592 8877
2053 3077 4448 6007 7973 8995

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:11/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 351227
2nd Prize Rs.7000/- 19864
3rd Prize Rs.3500/-
18631 28433 29404 35371 45061
64116 67561 70846 78149 79484
4th Prize Rs.200/-
3398 3526 4744 4883 5407 6614 8321
8713 9546 9911
5th Prize Rs.100/-
0154 0778 1286 2847 3454 4780 4819
5019 9147 9366
6th Prize Rs.50/-
0002 1266 2709 4260 5750 7521 9099
0037 1271 2802 4309 5844 7700 9129
0097 1299 2943 4556 6097 7766 9230
0124 1453 2990 4607 6254 7797 9260
0239 1523 3123 4699 6388 8231 9307
0360 1612 3307 4768 6637 8255 9472
0487 1690 3608 4927 6764 8259 9537
0595 1717 3621 4982 6948 8335 9638
0952 2089 3688 5004 7005 8553 9671
1032 2149 3853 5063 7012 8579 9768
1087 2204 3859 5131 7057 8676
1102 2377 3927 5354 7082 8681
1113 2427 3963 5378 7219 8788
1249 2540 3977 5448 7265 8872
1264 2692 4173 5656 7356 8950

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 513642
2nd Prize Rs.7000/- 74623
3rd Prize Rs.3500/-
01388 26071 48058 56864 57391
68844 70596 72561 83583 91909
4th Prize Rs.200/-
0279 0542 0988 2215 3904 4766 6289
6945 9383 9595
5th Prize Rs.100/-
0464 0552 1100 1831 3471 4943 4970
7406 7558 9778
6th Prize Rs.50/-
0041 1713 2448 4517 6408 7424 8829
0176 1839 2591 4531 6422 7516 8964
0256 1942 2672 4588 6509 7541 8987
0317 1945 2975 4860 6537 7662 9240
0450 1955 3226 5114 6702 7883 9551
0800 1969 3255 5139 6806 8016 9577
0948 2003 3342 5204 6881 8176 9655
0995 2065 3399 5215 6889 8192 9881
1131 2098 3624 5224 6931 8273 9960
1362 2117 3909 5250 7174 8311 9979
1444 2297 4175 5456 7285 8419
1451 2346 4192 5484 7330 8548
1460 2379 4233 5502 7365 8558
1528 2398 4244 6249 7415 8621
1633 2412 4363 6321 7422 8672

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:11/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 734206
2nd Prize Rs.7000/- 62805
3rd Prize Rs.3500/-
14385 20992 28934 53793 63612
74322 80081 83770 84059 92241
4th Prize Rs.200/-
0206 0582 0857 1322 4849 5111 5798
6487 8828 8940
5th Prize Rs.100/-
1162 2959 3133 4274 6191 6920 7481
8540 8691 9078
6th Prize Rs.50/-
0131 1647 3858 5026 6019 7113 9087
0342 1880 3922 5175 6030 7388 9121
0382 2184 3932 5196 6060 7411 9127
0557 2271 3992 5214 6069 7560 9320
0602 2297 4002 5224 6075 7628 9350
0632 2320 4056 5234 6216 7670 9468
0653 2514 4096 5246 6279 7719 9702
0730 2529 4142 5265 6379 7789 9753
0733 2624 4163 5326 6584 7951 9854
0749 2735 4193 5379 6627 7995 9930
1013 3027 4297 5570 6706 8254
1334 3232 4309 5603 6737 8417
1362 3369 4335 5775 6844 8611
1394 3677 4456 5815 6955 8993
1450 3678 4629 5817 6976 9058

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 843111
2nd Prize Rs.7000/- 42339
3rd Prize Rs.3500/-
00012 07609 08684 17551 24649
27162 34650 35179 43551 93188
4th Prize Rs.200/-
0846 1393 3535 6886 6946 6982 7075
7123 8202 8482
5th Prize Rs.100/-
0121 1364 2364 4944 5271 6596 7334
7560 8301 8833
6th Prize Rs.50/-
0018 1336 3335 4300 6021 7570 9284
0083 1630 3379 4301 6137 7693 9290
0305 1780 3421 4486 6158 7933 9422
0467 2011 3457 4665 6182 7943 9495
0522 2024 3529 4742 6300 8067 9528
0728 2087 3647 4885 6418 8325 9631
0827 2193 3710 5016 6424 8423 9756
0967 2346 3809 5125 6563 8541 9863
0993 2469 3825 5157 6696 8676 9922
1032 2500 3917 5192 6701 8704 9931
1145 2573 4049 5202 6880 8711
1155 2583 4066 5406 6978 8992
1236 2678 4089 5731 7271 8994
1239 3045 4220 5751 7455 9189
1288 3183 4287 5755 7513 9193

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:11/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 638173
2nd Prize Rs.7000/- 74934
3rd Prize Rs.3500/-
16704 21391 29848 37790 41593
51043 60202 72582 81715 82601
4th Prize Rs.200/-
0249 0732 1037 1874 1884 2583 6126
6666 8376 9925
5th Prize Rs.100/-
2929 3644 4265 5310 5539 5639 5986
6125 6723 7864
6th Prize Rs.50/-
0133 1427 3503 4988 5880 6967 8970
0170 1546 3548 5061 5923 6988 9135
0282 1711 3734 5083 6048 6993 9394
0366 1735 3831 5099 6058 7147 9490
0448 1780 3853 5134 6080 7587 9602
0597 1807 3863 5280 6172 7842 9609
0760 2050 3929 5300 6218 7857 9610
0795 2144 3931 5438 6449 7902 9670
0837 2319 4089 5546 6487 8093 9762
0991 2332 4143 5548 6563 8145 9858
1034 2388 4187 5567 6619 8539
1121 2425 4365 5605 6717 8575
1136 3073 4712 5606 6771 8660
1150 3216 4870 5707 6848 8712
1186 3432 4972 5727 6924 8949

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 263232
2nd Prize Rs.7000/- 83325
3rd Prize Rs.3500/-
02083 16049 21922 27372 40962
64410 69860 78615 83743 88820
4th Prize Rs.200/-
1538 2127 2165 2230 3164 4858 5611
6007 6763 9203
5th Prize Rs.100/-
2000 2130 2891 6212 6315 6611 7822
9173 9450 9641
6th Prize Rs.50/-
0037 1778 2968 4628 6130 7381 8704
0041 1787 2976 4918 6200 7522 8788
0084 1796 3152 5175 6294 7585 8863
0107 1845 3346 5236 6371 7636 8883
0170 1857 3506 5319 6464 7707 8916
0308 1896 3585 5517 6499 7859 8989
0475 1932 3863 5597 6528 7893 9015
0586 1945 3954 5699 6922 7946 9089
0670 2081 4116 5707 6952 7971 9410
0703 2174 4197 5886 7026 8024 9440
0805 2197 4282 5983 7273 8175
0812 2360 4365 6027 7279 8362
1078 2374 4397 6037 7357 8549
1439 2673 4437 6081 7360 8627
1700 2816 4621 6127 7363 8629

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:11/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 258903
2nd Prize Rs.7000/- 93329
3rd Prize Rs.3500/-
14121 25263 25608 36242 36754
47195 58189 69603 71624 82889
4th Prize Rs.200/-
0261 0520 2448 4081 4892 6431 6869
7179 8486 8888
5th Prize Rs.100/-
0457 1476 1760 1803 3999 5870 6331
6512 7405 8814
6th Prize Rs.50/-
0160 1338 2232 3887 5352 8171 9349
0176 1339 2361 3966 5666 8180 9447
0198 1374 2570 3976 6028 8221 9469
0237 1421 2666 4109 6384 8310 9607
0391 1528 2672 4125 6537 8464 9610
0519 1626 2881 4147 6593 8506 9664
0545 1692 2974 4183 6636 8701 9670
0739 1720 3058 4188 6751 8716 9724
0789 1825 3161 4439 6818 8800 9894
1144 1834 3241 4440 6919 8823 9945
1203 1842 3262 4824 7114 8828
1222 1939 3408 4920 7436 8912
1241 2131 3656 5064 7763 9018
1243 2143 3675 5168 7829 9034
1257 2153 3871 5297 7876 9339

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 768124
2nd Prize Rs.7000/- 92138
3rd Prize Rs.3500/-
13316 13727 24447 35933 46671
57718 68989 79172 81752 92869
4th Prize Rs.200/-
1726 1832 5000 5232 5772 7459 7793
9085 9550 9989
5th Prize Rs.100/-
0824 1922 2321 2661 3328 4756 6191
6321 7243 7532
6th Prize Rs.50/-
0096 1208 3080 4787 5745 7496 9275
0150 1317 3158 4800 5932 7587 9289
0335 1325 3496 4894 6112 7694 9293
0404 1703 3577 4962 6356 7727 9319
0526 2077 3579 5305 6515 7842 9394
0538 2103 3992 5352 6562 7877 9548
0550 2214 4104 5375 6601 7948 9633
0562 2294 4117 5534 6625 8142 9767
0760 2393 4207 5552 6699 8436 9786
0850 2507 4333 5560 6846 8510 9843
0851 2589 4361 5594 6969 8580
1023 2705 4563 5630 7001 8720
1076 2726 4675 5652 7207 8882
1092 3026 4705 5659 7351 9032
1126 3031 4710 5669 7391 9208

12-3Pg3fB.qxd:12-3Pg3fB.qxd 01/01/01 6:55 AM Page 1



## నరసాపురం టౌన్ ఎస్సై, రైటర్ అరెస్ట్

### రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి

**ప్రభాతవార్త : నరసాపురం.** నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా సిబ్బందితో దాడిచేశారు. ఏలూరు ఏసిబి ఇన్‌చార్జ్ డీఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ఈ దాడి నిర్వహించారు. నెం. 498 కేసులో లంచం అడగటంతో సంబంధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

ఎస్సై ప్రసాద్‌కు ఇరవై వేలు, రైటర్ నాగేశ్వరరావుకి ఇరవై ఐదు వేలు ఇవ్వటంతో ఏసీబీ సిబ్బంది వారిరువురిని ట్రాప్ చేశారు. ఇచ్చిన నగదు జీపులో పెట్టి వెళ్ళిపోతుండగా ఎసై ప్రసాద్‌ని ఏసిబి అధికారులు పట్టుకున్నారు. దీంతో ఈ సంఘటన పట్టణంలో సంచలనం కల్గించింది.

ఇరువురిని అదుపులోకి తీసుకుని నగదు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీశ్రీహరిరాజు తెలిపారు.

## సిద్ధం సభలకు అధికార పార్టీ రూ.600కోట్లు ఖర్చు ప్రభుత్వ ఆదాయం దోచుకుంటోంది



**- ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల టిడిపి, జనసేన, బిజెపిల అనైతిక పొత్తు, ఇప్పటికి రాష్ట్రంలో ప్రధాని మోడీ వారసుడు జగనే**

**విజయవాడ,మార్చి 11,ప్రభాతవార్తప్రతినిధి:** సిద్ధం సభలకు అధికారపార్టీకి రూ.600కోట్లు ప్రభుత్వ ఆదాయం దోచకుంటోందని పీసీసీ అధ్యక్షురాలు విరుచుకుని పడ్డారు.ఒక్కో సిద్ధం సభలకు రూ.90కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తోందని ఆరోపించారు.ఒక్కో సిద్ధం సభకు రూ.90కోట్లు ఖర్చు చేస్తోందని ఆరోపించారు.మొత్తం సిద్ధం సభలన్నింటి ఖర్చు ప్రభుత్వమే ఖర్చుచేసిందన్నారు.ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు.టీడీపీ,జనసేన,బీజెపిల పొత్తు అనైతికం అన్నారు.ఆదివారం విజయవాడ షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగువారి ఆత్మగౌరవాన్ని చంద్రబాబు.జనసేన పవన్ కల్యాణ్ తాకట్టు పెట్టారు.ఇంత తంతు జరిగినా ఇప్పటికి ప్రదాని నరేంద్రమోడీ ఏపీ నిజమైన వారసుడు జగన్ అన్నారు.చంద్రబాబు.పవన్, నరేంద్రమోడీ, అమిత్‌షాలపై ఆమె ఘాటైన విమర్శలు చేసారు.సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నింటి మరిచారన్నారు. మెగా డీస్సీ పేరుతో నిరుద్యోలను దగా చేసారన్నారు.గత ఎన్నిలక ప్రచారంలో జగన్ ఇచ్చిన మాట ప్రకారం ఏపీపీఎస్సీ ద్వారా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు.ఉద్యోగాలపై మేం నిలదీస్తే తీవ్రవాదుల్లో చేసారు.గృహనిర్భందాలలు,అరెస్టులు చేసారు. ప్రతి పక్షలకు కనీసం ప్రశ్నించే హక్కులేకుండా పోయిదన్నారు.కేంద్రంతో బిజెపి 10 ఏళ్ళుగా అధికారంలో పదేళ్ళ 20 కోట్లు ఇవ్వాలి,ఎక్కడ ఇచ్చింది ఎక్కడ అన్నారు.తాను ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలనే దానిపై చర్చ జరిగిందన్నారు.పూర్తి వివరాలు ప్రకటిస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రత్యేక హోదా అనే కీలక నినాదం,విభజన హామీల అంశాన్ని కీలకం తెస్తామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వామపక్ష పార్టీలతో పొత్తులో వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్తామన్నారు.

## తిరుమల సమాచారం

### నిబంధనలు పాటించకుంటే వెంకన్న దర్శనానికి అనుమతి నో

**- మాజీ బోర్డుసభ్యులకు తాజా పాలకమండలి ఆదేశం**

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు రోజూ వస్తుండటంతో టిటిడి మాజీ పాలకమండలి సభ్యుల దర్శనంలో నిబంధనలు మరింత కఠినతరం చేశారు. మాజీ పాలకమండలి బోర్డు సభ్యులు సంవత్సరంలో కొన్నిసార్లు మాత్రమే వారి కుటుంబసభ్యులతో (భార్యపిల్లలతో)స్వామివారి దర్శనం చేసుకోవచ్చు. అయితే ఇటీవల కొందరు మాజీ బోర్డుసభ్యులు తమకున్న ప్రాధాన్యతను ఇతరులతో కలసి రావడం, మాజీ హోదాలో బయటివారిని తీసుకురావడం ఎక్కువైంది. దీంతో ఆలయ అధికారులు, ఉద్యోగులు మాజీల పెత్తనంతో విసిగిపోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సోమవారం తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి కీలక ప్రకటన చేశారు. సాధారణంగా మాజీ టిటిడి బోర్డుసభ్యులకు కొన్ని సార్లు మాత్రమే వారి కుటుంబంతో తిరుమలకు వస్తే ప్రాధాన్యతతో ఇష్టదైవమ్ వేంకటేశ్వరుని దర్శనం చేసుకునే వీలుంది. అయితే ఇటీవల కొందరు మాజీ బోర్డు సభ్యులు అందుకు విరుద్ధంగా తమ కుటుంబసభ్యులతో గాకుండా ఇతరును వెంట బెట్టుకుని ఆలయంలోనికి స్వామివారి దర్శనం కోసం పదేపదే వస్తున్నారు. దీంతో మాజీ బోర్డు సభ్యులు ఆ హోదాలో కేవలం వారి కుటుంబ సభ్యులతో మాత్రమే స్వామివారి దర్శనానికి రావాలని, ఇతరులతో వస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ శ్రీవారి దర్శనానికి అనుమతించేదిలేదని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు.

### అనంతకృష్ణశర్మకు ఘన నివాళులు



**తిరుపతి,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలను రాగిరేకుల నుండి పరిష్కరించి , గ్రంథస్తం చేయడంతో బాటు వందల కృతులను స్వరపరిచిన సంగీత సాహిత్య విద్వాంసుడు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అని వక్తలు కొనియాడారు. 45వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం అన్నమాచార్య కళామందిరంలో, పద్మావతివర్సిటీ కూడలిలో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, ఆచార్య రాళ్ళపల్లి దీప్త, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కోడ్ వస్తే సిఫార్సులేఖల స్వీకరణ రద్దు

**తిరుమల,మార్చి 11 ప్రభాత వార_ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరి కొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలు వడనున్న నేపధ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై సోమవారం టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అది ,కార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు.ప్రజాప్రతినిధులు తదితరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు , ఐఏఎస్,ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది.

## రూ.85వేల కోట్ల వ్యయంగల ఆరు వేల ప్రాజెక్టులు నేడు జాతికి అంకితం..

### - నేడు పట్టాలకెక్కనున్న వందేభారత్ రైళ్లు..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ డిసిఎం మనోజ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 11 ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.85వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆరు వేల భారీ ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ నెల 12న మ ంగళవారం వర్చువల్ ద్వారా జరిగే కార్యక్రమంలో ప్రారంభించడంతోపాటు, మరికొన్నింటిని శంకుస్థాపనలను చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిసిఎం మనోజ్‌నాగరాజన్ తెలిపారు.

చిసోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో డిసిఎం సోమశేఖర్ నాయుడుతో కలిసి ఆయన మాట్లాడారు. గుంటూరు-గుంతకల్లు మధ్య చేపట్టిన 401.47 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంలో ఇప్పటికే పూర్తి అయిన దాదాపు 303 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గానికి ప్రధాని మోదీ నేడు జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు.

చి ప్రయాణికులు సౌకర్యార్థం సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య అదనంగా మరో వందేభారత్ ఎక్స్ ప్రెస్‌తోపాటు, దేశ వ్యాప్తంగా 10 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వన్ స్టేషన్-వన్ ప్రోడక్ట్ ్ర పథకం కింద దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1650 రైల్వేస్టేషన్లలో ఉత్పత్తి విక్రయ కేంద్రాలను, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఏర్పాటు చేసిన 223, గుంతకల్లు డివిజన్ పరిధజలో 23 విక్రయ కేంద్రాలను ప్రధాని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మూడవ గతిశక్తి కార్గో టెర్మినల్‌లలో, నక్కనదొడ్డి ఐఓసికి సంబంధించి ఒకటి, ముద్దనూరు, ప్రసన్నాయనపల్లి రైల్వే స్టేషన్‌లలో గూడ్స్ షెడ్‌లను,

చి తిరుపతిలో ఏర్పాటు చేసిన జన ఔషధ కేంద్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సాయి ప్రసాద్‌రావు, సుశ్రుల్ గుప్తా, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని ఇద్దరు కార్మికులు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

### ప్రమాదానికి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటున్న మృతుల బంధువులు

### ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌పిఎఫ్ డిఎస్‌పి మురళీకృష్ణ

**తుగ్గలి,మార్చి 11,ప్రభాతవార్త** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జల కిష్టన్న(64),ఏకాసి ఓబులేసు(42)లు గుంతకల్లు వైపు నుండి డోన్‌కు వెళ్తున్న (07822 నంబరు) రైలు ఢీకొని దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మద్దికెర,తుగ్గలి రైల్వేస్టేషన్ల మద య 341-22కి.మీ వద్ద రాంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ప్రైవేటు రైల్వే కార్మికులు రైల్వే లైను మరమత్తు పనులు చేస్తున్నారు. అయితే ఒకే సమయంలో ఒక లైన్‌లో తుగ్గలి నుండి మద్దికెరకు గూడ్స్ రైలు,మరొక లైన్‌లో మద్దికెర నుంచి తుగ్గలికి డెమో రైలు ఒకే సమయంలో రావడం జరిగింది. అయితే రైళ్ల శబ్దానికి రైల్వే లైన్ మరమత్తు పనుల్లో నిమగ్నమైన ప్రైవేటు కార్మికులను డెమో రైలు ఢీకొనడంతో రాంపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికులు గుజ్జల కిష్టన్న,ఏకాశి ఓబులేసులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కొప్పు కాశీ అనే వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. రైలు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని రైల్వే లైన్ల మధ్య జీవులుగా పడి ఉన్న మృతదేహాలను చూసి బోరున విలపించారు. రైల్వేలైన్ మరమత్తు పనులు చేసే సమయంలో రైల్వే పనులను పరిశీలిస్తూ ప్రైవేటు కార్మికులకు తగు జాగ్రత్తలను చెప్పవలసిన రైల్వే అధికారులు కానీ సిబ్బంది కానీ ఆ ప్రాంతంలో లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. రైలు శబ్దాలను గమనించక లైను మరమత్తు పనిలో ఉన్న ఇద్దరు ప్రైవేటు కార్మికులను రైలు ఢీకొనడంతో వారు అక్కడికక్కడచి మృతిచెందారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. మృతిచెందిన గుజ్జల కిష్టన్నకు ఇటీవల భార్య మృతిచెందారు. ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. అలాగే మృతిచెందిన ఏకాశి ఓబులేసుకు భార్య లక్ష్మీదేవి, చిఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు వున్నారు. మృతిచెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.30 చిలక్షలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.




వార్త

తమ కాళ్ళమూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు

'దొ'రతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు'ఇది ఎవరిని ఉద్దేశించి ఏ సందర్భంలో ఎంతకాలం క్రితం అన్నారోకానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకుపూర్వం కూడా శ్రీనాథ కవి ' సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని' ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ, సంస్థలు కానీ, కనీస ఆదాయం లేకుండా నడిపించడం సాధ్యంకాదనేది వాస్తవం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వాలు వెచ్చిస్తున్న ఈ రోజుల్లో పాలకులకు నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలకు చేయూతనందించాల్సిన అవసరం ఉంది. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. సంక్షేమ కార్యక్రమాలు లెక్కకు మించి అమలు చేస్తున్నప్పుడు నిధులు ఎంత అవసరమో ప్రస్తావించాల్సిన పనిలేదు. ఇందుకోసం ప్రజల మీద భారం వేయాల్సిందే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదో ఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బు వసూలు చేయడం తప్పదు. కానీ అందుకు ఒక పద్ధతి, విధానం ఉండాలి. మార్గం ఉండాలి. ఈ నిధుల సేకరణలో ప్రజలకు కష్టనష్టాలు ఉండకూడదు. అది మోయలేని భారంగా కాకూడదు. పన్నుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. పన్నుల కారణంగానే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్క నిత్యావసర వస్తువులే కాదు వైద్యం, విద్య, ఒకటేమిటి అన్ని రకాలుగా వ్యయం అందుకోలేనంతగా పెరిగింది. రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని వారి సంగతే కాదు మధ్యతరగతి ప్రజలు, ఎగువ మధ్యతరగతి వర్గాలు అల్లాడిపోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు పెరిగేకొద్దీ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అప్పులు తీసుకున్నా వడ్డీల రూపంలో కూడా భారం పడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా పన్నులు ఎక్కడ వేయాలి? ఎలా వేయాలి? అనేది పాలకుల నిత్యాన్వేషణగా మారిపోయింది. మద్యంవిషయంలో ప్రభుత్వం ఆర్థికపరంగానే కాదు, ఆరోగ్యపరంగా కూడా ప్రజలతో ఆడుకుంటుంది. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. యేడాది యేడాదికి మద్యం ఆదాయం పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆదాయం పెంచుకునేందుకే టార్గెట్‌లు పెట్టి మద్యం విక్రయాలు చేస్తున్నారు. బెల్టుషాపులతో ఎన్నికోట్ల మంది ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారో ప్రధానంగా అనారోగ్యానికి గురై కొందరు శాశ్వత రోగాలపాలై మంచం పట్టి కృంగి కృశించి పోతున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరొకపక్క మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో అధికశాతంవాహన చోదకులు మద్యంమత్తులో ఉన్నవారేనని దర్యాప్తు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇక అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు లాంటి నేరాలు పెరగడానికి మద్యం మత్తే కారణమవుతున్నది. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. మద్యపానానికి డబ్బు ఇవ్వలేదని సొంత తండ్రినే కుమారుడు చంపుతున్న ఉదంతాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఆదాయం కోసం మద్యాన్ని వదిలిపెట్టే పరిస్థితుల్లో పాలకులు లేరు. వాస్తవంగా మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు మనకు అందించిన అమృతసందేశం. మద్యపానానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడు ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీనుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగానే రాయలసీమ, ఆంధ్రప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగాఅమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగామద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూఆనాడు ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా వ్యవహరించింది. తాగుబోతులు అంటే ప్రజల్లో ఆనాడు హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. ఒకదశలో మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టక తప్పదనే పరిస్థితి తీసుకువచ్చారు. కానీ కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో మద్యపాన నిషేధానికి తూట్లు పొడవడం ఆరంభించి ఇప్పుడు ఆదాయం కోసం ప్రభుత్వమే తాగించే పరిస్థితికి చేరుకుంది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోతున్నది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పాలకులు విశాల దృక్పథంతో ఆలోచించాలి. సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించడం ఏమాత్రం సమంజసంకాదు.

నిన్నటి తప్పుల గురించి కాని రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడటమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.



జాన్సన్

# ఈసారైనా నవభారతం ఆవిష్కృతమవుతుందా?

**త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సా మాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాట వాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజ స్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమో వేచిచూడాలి.**

**తిప్పినేని రామదాసప్ప నాయుడు**

భారత రాజకీయ యవనిక మీద మరో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైంది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు దేశ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు 17సార్లు జరిగినాయి. ఇందులో నాలుగుసార్లు మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు 18వసారి ఎన్నికలకు జాతర ప్రారంభమైంది. డెబ్భైఐదు సంవత్సరాల వెనక్కి వెళ్లి ఆ తర్వాత జరిగిన జరుగుతున్న పరిణామాలను ఒకసారి పరిశీలిస్తే అనేక రకాల ఆసక్తికరమైన అంశాలు అవగతమవుతున్నాయి. మనదేశం, మన ఆత్మగౌరవం, మన రాజ్యాంగం, మన పాలనా విధానం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది అనేక విధాలుగా పోరాడి ఎన్నో అవస్థలుపడ్డారు. కోట్లాది ప్రజల భారత గొంతుకనాడు స్వరాజ్యం కోసం కదం కలిపింది. వేలాది మంది వీరులు అమరులయ్యారు. ఇలా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత అనేవిధంగా ప్రజాస్వామ్యం ఏర్పడింది. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా త్వరితగతిన అభివృద్ధి సాధించబోతున్నామని చెప్పారు. ఇలా 17 సంవత్సరాలు పాలన సాగించారు. తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి కేవలం 18 నెలలు మాత్రమే అధికారంలో కొనసాగి కాంగ్రెస్ పార్టీపెద్దలు చెప్పినట్లు నడుచుకున్నారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా వచ్చారు. 'గరీబీ హటావో, (పేదిరకం నిర్మూలన), నినాదాన్ని భుజానికెత్తుకొని దేశమంతా కలియతిరిగారు. మధ్యలో రెండున్నర సంవత్సరాలు మినహా ఈమె కూడా 1966 నుంచి 1984 వరకు ఇంచుమించు 17 సంవత్సరాలు పాలన సాగించారు. నియంతృత్వానికి చరమగీతం పాడి అసలైన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ కాంగ్రెసేతర పార్టీలు అన్నీ ఒకేకూటమిగా ఏర్పడ్డాయి. 1977లో జనతా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి తరపున మొరార్జీ దేశాయ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఏవేవోకొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అనేక పార్టీల కూటమి కావడంతో రకరకాల లుకలుకలు వచ్చాయి. కూటమి చీలిపోయింది. ప్రభుత్వం కూలిపోయింది. పార్లమెంట్‌లో అడుగుపెట్టకుండానే చరణ్‌సింగ్ ఆరునెలలు ఆపద్ధర్మ ప్రధానిగా వ్యవహరించారు. మళ్లీ 1980లో ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నిక అయ్యారు. 1984లో అక్టోబరు 31న దారుణహత్యకు గురయ్యారు. ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానిగా వచ్చారు. 1989 వరకు ఆ పదవిలో కొనసాగారు. 'బేకారీ హఠావో' (యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన) నినాదాన్ని హోరెత్తించారు. 1989లో మళ్లీ కొన్ని పార్టీలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మరో గొడుగు కిందికివచ్చాయి. ఈకొత్త కూటమి ద్వారా 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓడిపోయింది. జనతాదళ్ పార్టీ కూటమి ద్వారా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. జాతీయ పార్టీ బిజెపి, ఆ కూటమికి బయటి నుంచి మద్దతు ఇచ్చింది. వి.పి.సింగ్ సామాజిక న్యాయం అంటూ మండల కమిషన్‌ను తెరమీదకు తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా బిసిలకు అగ్రతాంబూలమంటూ 'మండల కమిషన్' సిఫార్సు మేరకు బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. ఇది మరో రూపంలో అవతలి వర్గాల ఆందోళనకు దారితీసింది. దాని ద్వారా విపి సింగ్ ప్రభుత్వం యేడాది కాలానికే కుప్పకూలింది. చంద్రశేఖర్ ఆరు నెలలుప్రధానిగా కొనసాగారు. 1991 మధ్యంతర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజీవ్ గాంధీ హత్య చేయబడ్డారు. పివి నరసింహారావు మొదట కాంగ్రెస్ (ఐ)పార్టీకి సారధిగా ఎన్నికై ఆ తర్వాత ప్రధానిగా ఎంపికయ్యారు. అయితే పివి కూడా మైనార్టీ కూటమి ద్వారానే అయిదేళ్లు పాలన సాగించారు. వీరు ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు. 1996లో పి.వి ప్రభుత్వం ఓడిపోయింది. కాంగ్రెసేతర పార్టీల కూటమి ద్వారా 'యునైటెడ్ ఫ్రంట్' అధికారం చేపట్టింది. దేవేగౌడ పియం పీఠం మీద ఆశీనులయ్యారు. వీరు కూడా యేడాది కాలానికే పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఐ.కె గుజ్రాల్ కేవలం నాలుగు నెలలు ప్రధానిగా కొనసాగారు. 1998 నుంచి 2004 వరకు ఏడు సంవత్సరాలు అటల్‌బిహార్ వాజ్‌పేయి బిజెపి కూటమి ద్వారా ప్రధానిగా వ్యవహరించారు. వీరు సుపరిపాలన, జాతీ యపాలన అనుసంధాన ప్రక్రియ అంటూ ముందుకు సాగారు. 2004లో కాంగ్రెస్ (ఐ) పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. మన్మోహన్ సింగ్ పదేళ్ల ప్రధానిగా కొనసాగారు. పేదలకు, రైతు కూలీలకు అండదండలు అంటూ పారదర్శక పాలన అంటూ కొన్నిసంస్కరణలు తీసుకువచ్చారు. 2014 లో యుపిఎ కూటమివద్ద ఎన్డీయే కూటమిముందు అంటూ దేశ ప్రజలు మళ్లీ బిజెపి కూటమి అయిన ఎన్డీయేకు అధికారం అప్పగించారు. ఈ ఎన్నికలలో బిజెపికి మ్యాజిక్ ఫిగర్ దాటి 287 సీట్లు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రధాని అయ్యారు. నల్లధనం వెలికితీత, నిరుద్యోగ నిర్మూలన, జాతీయస్థాయిలో నదుల అనుసంధానం, అవినీతి నిర్మూలన, పేదరిక నిర్మూలన అంటూ చెప్పారు. 2019ఎన్నికలలో మళ్లీప్రధానిగా మోడీయే ఎన్నికయ్యారు. ఈసారి బిజెపికి 303సీట్లు వచ్చాయి. ఇంకా మోడీ ప్రధానిగా కొనసాగుతున్నారు. పదేళ్ల పూర్తి చేసుకోబోతున్నారు. ఇలా ఎంతోమంది నేతలు ప్రధానులుగా కేంద్రమంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా పాలన అందించారు. అనేక రాజకీయ పార్టీలు దేశ సార్వభౌమాధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుంటూ వస్తున్నాయి. అయినా నేటికి 140కోట్ల భారత జనాభాలో నలభై కోట్ల మంది పేదలుగా ఇరవై కోట్లమంది అత్యంత నిరుపేదలుగా జీవిస్తున్నారు. కూడు, గూడు, గుడ్డలేని వారు కూడా చాలా మంది ఉన్నారు. నేటి మన పాలకుల విధానాల ద్వారా ధనవంతుడు మరింత ధనవంతుడిగా, పేదవాడు మరింత పేదవానిగా మారిపోతున్నాడు. సగటు మధ్యతరగతి ప్రజలు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చనిపోతున్నారు. నాటి ప్రధాని నెహ్రూ మొదటి, రెండు పంచవర్ష ప్రణాళికల కాలాన్ని అప్పటి పరిస్థితులను బట్టి వ్యవసాయరంగానికి పెద్ద పీటవేశారు. ఆ వ్యవసాయం రంగమే నేడు రైతులకు గుదిబండగా మారింది. నేటికీ మనదేశంలో 49శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర అనేది ఎండమావిగానే మిగిలిపోయింది. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయికరణతోపాటు భూపరిమితి చట్టాన్ని తీసుకువచ్చి కొంతమేర పేదలకు భూములు పంచడం వంటివి చేశారు. అయితే ఆమె హయాంలో ప్రారంభమైన రాజకీయ అనైతిక పద్ధతులు నేడు వికృత రూపం దాల్చాయి. విపి సింగ్ ఆ రోజు చెప్పిన బిసిలకు రిజర్వేషన్లు అనేవి నేటికీ చట్టసభల్లో బిసిలబిల్లు అనేది అమలుకావడం లేదు. వాజ్‌పేయి హయాంలో జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన కొన్ని అనుసంధాన విధానాలు కొంతమేర మంచిఫలితాలు ఇస్తున్నప్పటికీ నదుల అనుసంధానం అనేది ఇంకా పూర్తికాలేదు. నీటి కోసం కొన్ని ప్రాంతాల మధ్య, కొన్ని రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగే ప్రమాదం ముంచుకొస్తున్నది. మన్మోహన్ సింగ్ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో నేటి పాలకులు సవాలక్ష కొర్రీలతో అడ్డుకట్టలు వేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కూడా వారి హయాంలోనే వచ్చింది. దీనిని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయవలసిఉంది. మోడీ హయాంలో 370 ఆర్టికల్ రద్దుద్వారా ఒకే దేశం ఒకే ప్రజ' అనేనినాదం బాగున్నప్పటికీ నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పరిస్థితులు అగుపిస్తున్నాయి అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.' త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సామాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాటవాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజస్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమోవేచి చూడాలి. •



# దేశంలో పేదరిక నిర్మూలన అంకెల్లోనే?

**ఐ.పి.రావు**

భారతదేశంలో ఐదు శాతం మంది గత దశాబ్దకాలంలో పేదరికం నుంచి బయటపడ్డారు అని ఘనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2011-12 కుటుంబ వినియోగ వ్యయ సర్వేతో పోల్చుతూ నేడు నీతిఆయోగ్ నివేదిక పేర్కొంది. కానీ 2011-12 సర్వేలోని ప్రమాణికాలు పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం ప్రస్తుత ఈరోజు ఆదాయం, రుణాలు, ప్రభుత్వ ఉచిత పథకాలు ఆధారంగా పేదరికం తగ్గింది అని ప్రకటించారు. ఇది ఏమాత్రం సమంజసం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, అధిక ధరలు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుంటే, పేదరికం తగ్గింది అని ఎలా చెప్పగలరు అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో డిగ్రీలు, బి.టెక్ వంటి సాంకేతిక విద్యల్లో పట్టాలు పొంది మార్కెట్లోకి ప్రవేశిస్తున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక అలమటిస్తుంటే, పేదరికం తగ్గింది అని చెప్పడం హాస్యాస్పదం. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, దేవాలయాలు, విగ్రహాలు నిర్మాణంచేస్తూ, సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వందే భారత్ రైళ్లు ప్రవేశపెడుతూ ఇదే అభివృద్ధి అని, త్వరలో మూడోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుంది అని నేటి పాలకులు చెబుతూ పేదరికంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రజల కనీస అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ లేకుండా కొన్ని కోట్ల మంది ప్రజలు దేశంలో కాలం గడుపుతున్నారు. అందుచేతనే కదా అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్రప్రభుత్వం ఉచిత, సంక్షేమ పథకాలు పెంచుతూపోతున్నారు. వాస్తవంగా ప్రజలు పేదరికం నుంచి బయటపడితే ఉచిత సంక్షేమ పథకాలు తగ్గాలి కదా? మరి రోజురోజుకు పెరగడం ఏమిటి? అని ఆర్థిక నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా పేదరికం తగ్గితే వలసలు ఆగాలి కదా? రోజురోజుకు అంతర్గత, అంతర్జాతీయ వలసలు పెరగడం ఏమిటి? కనీసం తాగడానికి నీళ్ల లేని ఆవాసాలు దేశంలో అనేక రాష్ట్రాల్లో నేటికీ కనపడుతుంది. డోలీలు పైనే గిరిజనుల ప్రయాణాలు, విద్యుత్ లేని ఇల్లు లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఆకలి సూచీలో మనం ఎక్కడఉన్నామో మన అందరికీ తెలుసు. నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఎలా మండుతున్నాయో, ఆ మంటల్లో మన వేతనాలు ఎలా కరిగిపోతున్నాయో పాలకులకు తెలియడం లేదా? కేవలం సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, జిఎస్టీ ప్రతి నెలా 1.7 లక్షల కోట్ల రూపాయలు రావడంతో దేశం అభివృద్ధి చెందుతున్నది అని పాలకులు చెబుతున్నమాట. మేడిపండు చూడ మేలిమై ఉండు అన్నట్లు ఉంది. వాస్తవానికి పేద, మధ్యతరగతి ప్రజల జీవనప్రమాణాలు ఎలాఉన్నాయో ఇకనైనా పాలకులు గ్రహించాలి. విద్యావైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలన చేయాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో కూడా వ్యవసాయరంగానికి తక్కువ నిధులు కేటాయించారు. సబ్సిడీలు రాయితీలపై కోతలు విధించారు. ఉన్నత విద్యారంగానికి కేటాయింపులు అంతంత మాత్రమే జరిగాయి. ప్రత్యేకించి యు.జి.సికి 60 శాతం మేర నిధులు తగ్గించడం జరిగింది. నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థకువెన్నుముకగా వ్యవసాయ రంగమే ఉన్నది. అటువంటి వ్యవసాయ రంగానికి రైతులకు బడ్జెట్లో నిధులు కోత పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో రైతులు పోరాడుతున్న 'కనీస మద్దతు ధర'కు నేటికీ కేంద్ర ప్రభు త్వం భరోసా ఇవ్వకపోవడం గమనార్హం. అంటే వ్యవసాయ రంగం, రైతులపై నేటి పాలకులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో కనీసం ఎన్నికల వేళ పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. రాబోయే ఎన్నికల్లో పేద మధ్యతరగతి, రైతులు, యువత ఆశయాలు నెరవేర్చే పార్టీలకు దేశ ప్రజలు అండగా నిలవాలి. •

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రత పెరుగుదల

**మోటె చిరంజీవి**

మార్చి మొదలైంతో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలుచోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు ఇలా దంచికొడుతుంటేముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ యేడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చినెలలో 36డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు, మరికొందరు ఏసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింగ్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరిబోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది. ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరువ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏంటి? ఈ విధంగా రోజురోజుకు వడగాలులు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పనిచేయడానికి సహాయపడుతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావ రణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు,



సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడంవల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచుపలకలు ద్రవీకరణ చెందడం ఇవన్నీకూడా పర్యావరణ మార్పులవల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మనదేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణమార్పులపై అంతర ప్రభుత్వాలసంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15 శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడంవల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెల, మేకల పెంపకం, చెరవులలో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలోకన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఏసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఏసి రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలనుకాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమైన భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలైన ఓజోన్‌పై ప్రభావంచూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. •

# ప్రజావాక్కు



## శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

ప్రతి నిత్యం దేవుని మందిరాల వద్ద, అనేక ఉత్సవాల సందర్భంగా, ఊరేగింపుల సందర్భంగా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లతో, డీజేబాక్స్‌లతో పెద్దగా భరించరానంత శబ్దంతో పాటలు పెట్టడం ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అయిపోయింది. ఈ శబ్దకాలుష్యం మూలంగా పసిపిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పసిపిల్లలు ఎంతో భయపడుతున్నారు. ఎంతో మందికి నిద్రాభంగం. రాత్రివేళల్లో ఎవరికీ ప్రశాంతత ఉండడం లేదు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు. చదువుపై ఏకాగ్రత చూపలేకపోతున్నారు. మానసిక రోగులకు, గుండె జబ్బులున్నవారికి మరీ ప్రమాదకరం. అధికారులు శబ్దకాలుష్యాన్ని అరికట్టాలి. శబ్దకాలుష్య నివారణలో అందరూ భాగస్వాములు కావాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

## కృషి చేయాలి

రామప్పకి యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేసినట్టే వెయ్యి స్తంభాల గుడికి కూడా యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేయాలి. కాకతీయ రాజు రుద్రదేవుడు తన స్వతంత్రను ప్రకటించుకోవడానికి గుర్తుగా వేసిన హనుమకొండ శాసనం, కట్టిన రుద్రేశ్వర ఆలయం తెలంగాణ చారిత్రక ఆస్తి కాబట్టి యునెస్కో గుర్తింపు వల్ల మన చరిత్ర విశ్వవ్యాప్తంగా మారి ఎక్కువ మంది పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. అది మాత్రమే కాదు ఓరుగల్లు కోట కూడా అందుకు అర్హమైనదే.

-భారత అవినాష్, జనగామ

## రక్షణ కల్పించాలి

చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి వచ్చి వసతి గృహాల్లోఉంటున్నఅమ్మాయిలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితేకానీ ప్రభుత్వం సమస్య పరిష్కారానికిసరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి.

-కె.ఆదిత్య, హైదరాబాద్

## నమ్మినవారికే ఓటు వేయండి

ఎన్నికలకాలం. తెల్లారకముందే వినపడుతున్న మైకుల శబ్దాల్లో తమ నాయకుల గొప్పతనాన్ని ప్రతినాయకులపై దూషణను వింటూనే నిద్ర లేస్తున్నాం. ప్రజల సమస్యల పరిష్కారాల వాగ్దానాలు వినపడుతున్నట్టు లేదు. పనిలేకుండా పాటల డిజి స్పీకర్ల గర్జింపులు, పాదయాత్రలతో పలకరింపులు, ఇవన్నీ మీ గుమ్మం గడప తొక్కి ఓటు కోసం మీ క్షేమాలు విచారిస్తున్నప్పుడు పొంగిపోకుండా, మీ మనసులో ఉన్న నాయకుల కోసం కుంగిపోకుండా రాష్ట్ర సంక్షేమం, విషయం కన్ఫ్యూజన్ లేకుండా గుర్తుచేయండి. మీ ఆలోచనలకు తగ్గ నాయకుడిని మీకు గుర్తించగలిగిన వానికి పార్టీతో పనిలేకుండా తప్పక ఓటు వేయండి. మనకెందుకులే అనుకుంటూ మనం నిద్రనటిస్తే గుక్కెడు నీళ్ల కోసం, పట్టెడన్నం కోసం కొత్తగా కొలువుదీరే ప్రభుత్వాల కోసం పడిగాపులు కాసే వాళ్లెంతోమంది శాశ్వత నిద్రలోకి జారుకుంటారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## కాంగ్రెస్ పార్టీలో కష్టజీవులెందరో

తాను చాయ్‌వాలానని చిన్నతనంలో గుజరాత్ రైల్వే స్టేషనులో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని ప్రధాని నరేంద్రమోడీ తరచు చెబుతుంటారు. ఇది ఎంతవరకు నిజమో తెలియదు. కాని పెద్ద సంసారాన్ని పోషించడానికి తండ్రి పడుతున్న కష్టాన్ని చూడలేక చిన్నతనంలో ఇంట్లోంచి వెళ్లిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో బూట్‌పాలిష్ కూలి పనిచేసి రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముతూ రాత్రింబవళ్లు అదే రైల్వేస్టేషను ఫ్లాట్‌ఫారమ్‌లో ఉన్న లైట్ల కింద చదువుకొని అక్కడే పడుకుని ఇలా ఎన్నో కష్టాలు పడి ఉన్నత స్థితికి వచ్చారు. లాయరుగా, జడ్జిగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవడమే కాక కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన వారు పి.శివశంకర్‌గారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బరి తెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కక్కృతికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం.

-బి.మధు బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## సత్తెనపల్లి వైకాపా ఖాళీ అవుతుంది : కన్నా

సత్తెనపల్లి, మార్చి 11 ప్రభాతవార్త : సత్తెనపల్లి వైకాపా ఖాళీ అవుతుందని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి వైకాపా మహిళా అధ్యక్షురాలు షేక్.ఫాతిమాబి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు, వారి కుటుంబసభ్యులకు కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట



ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వానికి, పార్టీకి ఫాతిమాతో పాటు ఆమె భర్త షేక్.సాంబ పార్టీలో చేరినట్లు తెలిపారు.

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి :**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కొర్రపాటి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కస్తూరిబా గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, స్టడీ మెటీరియల్ పంపిణీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను, ఎగ్జామ్ కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ కొర్రపాటి సురేష్, టిడిపి నాయకులు ఆళ్ళ అమరేశ్వరరావు, కొత్త రమేష్, పూజల వెంకటకోటయ్య, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం

సత్తెనపల్లి, మార్చి 11 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్ నందు ముస్లింల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీమంత్రి, టిడిపి



నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని షాదీఖానా లేదన్నారు. దుకాన్‌మకాన్ పథకం లేదన్నారు. మసీదులకు మరమ్మత్తు పనులు చేయలేదన్నారు. రంజాన్ తోఫా లేదన్నారు. మైనార్టీలకు విదేశీ విద్యను దూరం చేశారన్నారు. ప్రాథమిక విద్యకు సైతం నోచుకోవడం లేదన్నారు. దాడులు పెరిగాయన్నారు. ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎం.పి.అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణలు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చౌట శ్రీనివాసరావు, ఎల్లినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, సయ్యద్ ఖాశిం, అమీర్, సయ్యద్ మహబూబ్, షేక్.జానీ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధి చికిత్సలో భీష్మ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ శేషయ్య



గుంటూరు కల చ్రరల్, మార్చి 11,ప్రభాతవార్త : షుగర్‌వ్యాధి చికిత్సలో భీష్మ పితామహుడిగా దేశంలో వైద్యులందరూ డాక్టర్ పద్మశ్రీ శేషయ్య ను గౌరవిస్తారని ఆయన శిష్యుడిగా తానెంతో గర్వపడతానని అవగాహన ఆరోగ్యసభలో ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభలో షుగర్ వ్యాధి పై పరీక్షలకు సంబంధించి విశేష పరిశోధనలు చేసిన డాక్టర్ పద్మశ్రీ శేషయ్య జన మ్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.కార్యక్రమంలో డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో వచ్చే షుగర్‌వ్యాధి మీద అనేక పరిశోధనలు చేసి దాన్ని కనుగొనటానికి సులువైన పరీక్షను డాక్టర్ శేషయ్య కనిపెట్టారన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రామలింగారెడ్డి,వివి రామ్‌లు ప్రసంగించారు.

## గ్రానైట్ రాయితో దేవతామూర్తుల బొమ్మలు ఏర్పాటు

గుంటూరు కల్చరల్, మార్చి 11,ప్రభాతవార్త : స్థానిక కొత్తపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో ప్రహరీ గోడకు గ్రైనెట్ రాయితో దేవతామూర్తుల బొమ్మలను దాతల సహకారంతో



ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ ముస్తాఫా హాజరై స్వామివారిని దర్శించి గ్రైనెట్‌రాయి దేవతామూర్తుల విగ్రహాల శిలాఫలకాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ సూరినేడి దుర్గా వరప్రసాద్,దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వాణాధికారి దీవి శ్రీనివాసరావు,ధర్మకర్తల మండలి సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఉడతా మహేష్‌కుమార్,దమ్ములపాటి విజయనిర్మల,ఇస్లావత్ గాంధీ నాయక్,యంబాడి రాంబాబు,సూరిబోయిన వెంకట్రావు,మైలవరపు సుజన,తరిమెళ్ళ వనజ,జవ్వాజి లక్ష్మీ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్, సీడ్స్ డీలర్స్‌తో కన్నా ఆత్మీయ సమావేశం

సత్తెనపల్లి, మార్చి 11 ప్రభాతవార్త : పట్టణంలోని ఫర్టిలైజర్స్, సీడ్స్ డీలర్స్‌తో ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఎం.పి.కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ వ్యాపారపరంగా ఉన్న సమస్యలను టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో వ్యాపారులందరూ నష్టపోయారని, ప్రతిదానికి ట్యాక్స్ రూపంలో ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారన్నారు. మన దేశానికి రైతన్న వెన్నెముక లాంటివాడని అలాంటి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలన్నారు. వరికపూడిసెల ప్రాజెక్ట్ టిడిపితోనే పూర్తవుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్, సీడ్స్ వ్యాపారులు పాల్గొన్నారు.

## వృత్తిపరమైన సామర్థ్యాల పెంపుదలకు కృషి

విజయవాడ, మార్చి 11, ప్రభాతవార్త:

భారత దేశపు ప్రధాన లూబ్రికెంట్ తయారీ సంస్థ క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్, 'క్యాస్ట్రోల్ సిఆర్‌బి టర్బోమ్యాక్స్ ప్రగతికి పాఠశాల' పేరుతో భారతదేశ మంతటా 10వేల మంది ట్రక్ డ్రైవర్లకు సాధికారత కల్పించే లక్ష్యంతో ప్రయత్నం ప్రారంభించి ట్రక్ డైవర్లకు వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి విజయవాడలో రెండు రోజుల పాటు చేపట్టిన కార్యక్రమంలో ఇంటరాక్టివ్ నాలెడ్జ్ సెషన్ల ద్వారా 500 మందికి పైగా డ్రైవర్ల నైపుణ్యాలను పెంపొందించిందని సంస్థ ఎండి సందీప్ సాల్గాన్ తెలిపారు.

# అమరావతి వార్త



## పట్టణంలో మంత్రి అంబటి పర్యటన

సత్తెనపల్లి, మార్చి 11 ప్రభాతవార్త : పట్టణంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు సోమవారం పర్యటించారు. ద్విచక్ర వాహనాలతో ఆయన ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గాంధీబొమ్మల సెంటర్, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలలో ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు.వారితో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని



కోరారు. ప్రభుత్వం చేసిన మంచిని నాయకులు ఇంటింటికి తీసుకెళ్ళాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్, నాగార్జుననగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు ధరఖాస్తులు

ఎ కొండూరు, మార్చి 11, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరులోని కస్తూర్బాగాంధీ (కెజిబివి)లో 2024-25 విద్యా సంవత్సరానికి 6,11 తరగతుల్లో ప్రవేశాలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా బేగం సోమవారం మీడియాకు తెలిపారు. వీటితో పాటు 7, 8, 9 తరగతుల్లో ఖాళీలను బట్టి సీట్లు భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ మీరున్నిసా బేగం తెలిపారు. ఈ నెల 12 నుండి ఏప్రిల్ 11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనాదలు బడి బయట పిల్లలు డ్రాపౌట్స్ (బడి మానేసినవారు) పేద ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ దారిద్రరేఖకు దిగువున (బిపిఎల్) ఉన్న బాలికలు మాత్రమే ప్రవేశానికి అర్హులని తెలిపారు.

"హెచ్‌టిటిపిఎస్// ఏపికెజిబివి.ఏపికెజిబివి. ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఐఎన్" వెబ్‌సైట్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా పారదర్శక పరిశీలన అనంతరం ఎంపికైన వారి ఫోన్ నంబర్లకు మెసేజ్ రూపంలో సమాచారం అందిస్తామని వివరాలకు ఆర్టీఈ టోల్ ఫ్రీ నెంబర్ 18004258599కు సంప్రదించాలని ప్రవేశాల కోసం దరఖాస్తు చేసే విద్యార్థిని కుటుంబ ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20లక్ష పట్టణ ప్రాంతాల్లో రూ.1.40లక్ష లోపు ఉండాలని ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నిసా బేగం తెలిపారు.

## 'మసీదుల వద్ద కొరవడిన పారిశుధ్యం'

ఎ కొండూరు, మార్చి 11, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ముస్లీం సోదరులు ఎక్కువగా నివసిస్తున్న చీమలపాడు, కంభంపాడు, కృష్ణారావుపాలెం, రామచంద్రాపురం గ్రామాల్లో రంజాన్ నెల సందర్భంగా నేడు సోమవారం నుండి రంజాన్ నెలవంక దర్శనమివ్వడంతో మంగళవారం తెల్లవారుజాము నుండి ఉపవాసం (రోజా) దీక్షలు చేపట్టి మస్జీద్‌ల్లో ఖురాన్ పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక తరాలీ నమాజ్ 20రకాత్‌లు 30రోజుల పాటు ఆచరిస్తారు. ఈ నేపథ్యంలో ఆయా మస్జీద్‌ల వద్ద గ్రామ పంచాయతీ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి పారిశుధ్య చర్యలు తాగునీటి సౌకర్యాల కొరకు ఎటువంటి చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టలేదు. పట్టణ ప్రాంతాల్లో ఆయా కార్పోరేషన్ మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఈ చర్యలు ప్రతి ఏడాదిలాగానే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మస్జీద్‌ల వద్ద మురుగుకాల్వల్లో మురుగునీరు నిల్వ దోమలపై స్వైరవిహారం మంచినీటి చర్యలు శూన్యం లాగా మారడంతో ముస్లీం సోదరులు పంచాయతీ అధికారుల తీరును విమర్శిస్తున్నారు. అలాగే ఈ నెల 11 నుండి నెలవంక దర్శనంతో నెలరోజుల పాటు సుమారు 18 గంటలపాటు కఠోర నియమాలతో నిష్టతో రోజా ఉపావాసాలు పాటిస్తున్నారు.

అందువల్ల పగలు, రాత్రి విద్యుత్ సరఫరాలో ఎటువంటి కోత అంతరాయం లేకుండా చూడాలని ప్రత్యేక తరావీ నమాజ్, పవిత్ర ఖురాన్ పఠనం రాత్రి సమయాల్లో ఉపవాసదీక్షాపరులు చేస్తుంటారు. అందువల్ల పగలు, రాత్రి నెల రోజులపాటు విద్యుత్ సరఫరాలో కోత విధించవద్దని వెంటనే పారిశుధ్య చర్యలు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రాంత ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు రోజా (ఉపవాస) దీక్షాపరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ నెల రోజాలు ప్రజలకు శాంతి సందేశాన్ని అందించాలి

వేమూరు, మార్చి 11, ప్రభాతవార్త: పరమపవిత్రమైన దైవకారుణ్యం విశేషంగా వర్షించనున్న రంజాన్ రోజా (ఉపవాసాలు) అందరికి శాంతి సందేశాన్ని అందించాలని మరియు మానవజాతికి సన్మార్గం రుజుమార్గం సత్యాసత్యాలు వేరుచేసి చూపే సంతోషమైన వెలుతురు చిమ్మే అపూర్వ రోజాలు అవ్వాలని భగవంతుడిని అల్లాను కోరుకుంటున్నట్లు ఎబిఎస్‌టిఎ ఫౌండర్



సజ్జాద అల్ ఖాదరియా అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరీ సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఆత్మ పరిశీలన, క్రమశిక్షణ, ధార్మిక చింతనలో నెల రోజుల పాటు నేటి నుండి రోజాలు ఉపవాస దీక్షను భక్తిశ్రద్దలతో చేపట్టిన సోదర సోదరీమణులకు దైవప్రార్ధనలతో మత సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం సర్వభూత ప్రేమ ఏకత్వజ్ఞానం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రపంచశాంతికి దోహదం చేసే ఈ పవిత్ర రంజాన్ మాసంలో సర్వేశ్వరుడైన అల్లా మీ కష్టాలను తొలగించి మీకు శాంతి సంపద ఆరోగ్యం శ్రేయస్సు సంపాదించాలని అల్లాను ప్రార్ధిస్తున్నట్లు సజ్జాదఅల్ ఖాదరియా అతాముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరీ పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీమల్లేశ్వరస్వామివార్ల తెప్పోత్సవం

పెదకాకాని,మార్చి11,ప్రభాతవార్త: పెదకాకానిశ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణబ్రహ్మోత్సవములు సోమవారం శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనముఇచ్చినారు.ఉదయం గం.5.00లకు సుప్రభాతసేవ,మహాహరతులు, గం.9.00లకు శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాధరుద్రాభిషేకములు,శ్రీభ్రమరాంబ అమ్మవారికి కుంకుమమార్చన పూజలు అర్చకస్వాములునిర్వహించినారు.శ్రీమహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగముగా



సోమవారము ఉదయం గం.10.00లకు పూర్ణహుతి,వసంతోత్సవము అవభృతోత్సవము జరిగినవి.మధ్యాహ్నం గం.4.30లనుండిశ్రీభ్రమరాంబసమేతశ్రీ మల్లేశ్వరస్వామివార్ల తెప్పోత్సవము ప్రత్యేకపూల అలంకరణతో ఏర్పాటు చేసిన హంస వాహనముపై దేవస్థానము ప్రక్కన గల చెరువునందు అత్యంత వైభోపేతముగా వివిధశాఖల సహకారముతో నిర్వహించినారు.తెప్పోత్సవము నందు ఆలయఅర్చకస్వాములు పంచహరతులతో శ్రీ భ్రమరాంబ సమేతశ్రీమల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేకహరతులు సమర్పించినారు.పొన్నూరు సమన్వయకర్త అంబడి మురళికృష్ణ తెప్పొత్సవంలో పాల్గొన్నారు.అధికసంఖ్యలో భక్తులు తెప్పొత్సవము నందు వీక్షించినారు.భక్తులకు పులిహోర,రవ్వకేసరి ప్రసాదము పంపిణీ చేసినారు.ఈకార్యక్రమంలో అలయ ఉపకమీషనర్ శ్రీరామవరప్రసాదరావు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకర్ పాలకమండలి సబ్యులు తోట రంవీద్ర,కారంకి నాగేశ్వరమ్మ,గుమళ్ళ వెంకటరావు, గంగవరపు మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

పెదకాకాని,మార్చి11.ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని పెదకాకాని సిఐ.వీరస్వామి అన్నారు.పెదకాకానిగ్రామంలో సోమవారం సాయుధపోలీస్ బలగాలతో కవాతు నిర్వహించారు.ఈసందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ జిల్లా ఎస్పితుషార్ డూడీ ,నార్త్‌డిఎస్పి రవికాంత్ ఆదేశాల మేరకుసమస్యాత్మక గ్రామాలలో



పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.సార్వత్రిక ఎన్నికలనేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జగ్రత్త చర్యలు చేపట్టామన్నారు.పోలీసులు భద్రత కల్పిస్తారని ప్రజల్లో ఆలోచన కల్పించే ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు సీఐ.వీరస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదకాకాని స్టేషన్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



పెదకాకాని,మార్చి11,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొప్పురావూరు గ్రామంలో గల ఎస్సీకాలనీ నందు ఆదివారం రాత్రి 12.00గంటలకు అలూరిసాంబయ్య అనే వ్యక్తి మనస్థాపం చెంది గానుగ చెట్టుకుఉరి వేసుకొని ఆత్యహత్య చేసుకున్నాడు.సమాచారం పోలీసులకి రావడంతో పెదకాకాని సిఐ.వీరాస్వామి,సంఘటన స్థలానికి చేరుకొని,కుటుంబ సభ్యులు ఆలూరి వీరబాబు నుంచి వివరాలు సేకరించి,కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పెదకాకాని పోలీసువారు తెలిపారు.

## మహిళా వ్యాపారవేత్తలకు ఘన సత్కారం

గుంటూరు విద్య, మార్చి 11,ప్రభాతవార్త : బిఎన్‌ఐ గుంటూరు ఆధ్వర్యంలో స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 80మంది మహిళా వ్యాపారవేత్తలకి సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.సిగ్నొరైస్ అవార్డు కోసం 200నామినేషన్లలో 82మంది మహిళా పారి శ్రామికవేత్తలు ఎంపికయ్యారు.గత 40సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వివిధ వ్యాపారస్థుల పరస్పర పురోభివృద్ధికోసం నిర్వహిస్తున్న బిఎన్ఐ,గత 5సంవత్సరాల నుండి



గుంటూరులో 200మంది వ్యాపాస్తులతో 6చాప్టర్‌తో ఉన్న విషయం తెలిసిందే.గుంటూరు బిఎన్ఐ ఎగిజ్క్యూటివ్ డైరెక్టర్ శేఖర్‌బాబు,కీర్తి బొల్లినేని అధ్యక్షురాలు వాసవ్య మహిళా మండలి,విజయవాడ,బెంగళూరుకు చెందిన ఎంటర్‌ప్రెన్యూవర్ అన్నే కుమార్‌లు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.మహిళలు వ్యాపావేత్తలుగా ఉన్నతికి ఎదగాలని సభలో పలువురు ఆకాంక్షించారు.నక్షత్ర ఈవెంట్స్ ప్రధాన స్పాన్సర్‌గా హరీష్ రవ్వ,కోట బాబురావులు అసోసియేట్స్,కోస్పాన్సర్లుగా వ్యవహరించారు.శ్రావణి,సృజన ఇతర కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## స్పెల్‌బీ విజేత రాయన్ నవీద్ సిద్దిఖీ

విజయవాడ, మార్చి 11, ప్రభాతవార్త :భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత భీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నగరంలో తమ స్పెల్‌బీ - స్పెల్ మాస్టర్స్ ఆఫ్ ఇండియా 13వ ఎస్‌బిఐ లైఫ్ స్పెల్‌బి గ్రాండ్ ఫైనల్‌లో బాంబే స్కాటిష్ స్కూల్ మహిమ్‌లో 8వ తరగతికి చెందిన విద్యార్థుల్లో 13 ఏళ్ల రేయాన్ నవీన్ సిద్దిఖీ, స్పెల్ మాస్టర్ ఆఫ్ ఇండియా జాతీయ టైటిల్‌ను, మొదటి రన్నరప్‌గా ఆదితా నాగ్ ప్రశంసనీయమైన నైపుణ్యం ప్రదర్శించగా ప్రముఖ నటి మందిరాబేడి గ్రాండ్ ఫినాలే నిర్వహించి విజేతలను ప్రకటించారు. నేషనల్ చాంపియన్‌కు రూ.ఒకలక్ష బహుమతి మరియు అన్ని ఖర్చులు భరించి తల్లిదండ్రులతో కలసి డిస్నీల్యాండ్, హాంకాంగ్‌కు యాత్రచేసే అవకాశం లభించింది.

## 'యే దిల్ మాంగే మోర్.. ప్రారంభం

విజయవాడ, మార్చి 11, ప్రభాతవార్త: శతాబ్దానికి పైగా చరిత్ర ఉన్న పాప్ సంస్కృతికి నివాళిగా, సమకాలీన స్ఫూర్తిని ఆలింగనం చేసుకుంటూ దాని గొప్పవారసత్వం నుంచి స్ఫూర్తిం పొందుతూ పెప్సీ సాహసోపేతమైన కొత్త ప్రపంచ బ్రాండింగ్‌ను ఆవిష్కరించిందని పెప్సికో ఇండియా సంస్థ పెప్సీ కోలా కేటగిరీ లీడ్ శైలజా జోషి అన్నారు. సమష్టిగా, పెప్సీ ఆర్ భారతదేశంలో సూపర్ స్టార్ యష్‌ను కలిగియున్న తన క్లాసిక్ యే దిల్ మాంగే మోర్ ప్రచారానికి శ్రీకారంచుట్టిందన్నారు. ఇది ఒక శక్తివంతమైన పిలుపు అని, యువత తమ అపరిమితమైన సామర్థ్యాన్ని వెలికితీయాలని ఎపుడూ మరిన్నింటి కోసం ప్రయత్నించాలని కోరుతుందన్నారు.

## యువతకు నాడీ జోతిష్య అవగాహన

విజయవాడ, మార్చి 11, ప్రభాతవార్త:మనదేశ సంస్కృతిలో తాళపత్ర గ్రంథాల్లో



పొందుపరచిన నాడీ జ్యోతీష్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ నాడీ జ్యోతీష్యులు డాక్టర్ కె.సెంతాల్ జ్యోతీష్య ప్రయోజనాలు గురించి సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో తెలిపారు. తొమ్మిదిమందిఆది మహర్షులు దేశ సంస్కృతిలో మన వంశవృక్ష వివరాలను పొందుపరిచారని, అందరికి అందుబాటులో విజయవాడలో ఉన్నందున అవకాశాన్ని వినియోగించుకోవాలని అవగాహన కార్యక్రమంలో తెలిపారు.

# 'సిద్ధం' సభలపేరిట సామాన్యులపై జగన్ యుద్ధం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: సిద్ధం సభలపేరిట సామాన్యులపై సియం జగన్ యుద్ధం ప్రకటించారని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. సభకు రాకపోతే ఫించన్లు ఆపుతామని, ప్రభుత్వ లబ్ధి తీసేస్తామని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు రాం అని చెప్పిన ప్రజలపై వైసిపి కార్యకర్తలుదాడులు చేయడం అత్యంత హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు 5 కోట్ల ఆంధ్రులు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. మేదరమెట్ల సిద్ధం సభలో జగన్‌రెడ్డి బేలతనం బైటపడిందని ప్రత్తిపాటి అన్నారు. దౌర్జన్యాలు, లిక్కర్ పంపిణీ ఎన్నిచేసినా జనం రావడంలేదనే జగన్ గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. గ్రాఫిక్స్ బాగోతం బైటపడుతుందనే మీడియాను స్వేచ్ఛగా సిద్ధం సభకు అనుమతించలేదని, సభకు రావద్దంటూ మీడియాకు నోటీసులు ఇచ్చినప్పుడే గ్రాఫిక్స్ నిజమనే విషయం ప్రజలకు అర్థం అయిందన్నారు. సిద్ధం సభలో స్వంత ఐప్యాక్ డ్రోన్ తిరిగినా జగన్ కంగారెత్తి పోయారని, జగన్ కంగారును గమనించే అంబటి రాంబాబు డ్రోన్‌ను కూల్చమని సూచనలు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. గ్రాఫిక్స్ పేరిట జనం చెవిలో పూలు పెడదాము అనుకుంటే హడావుడిగా నిజాలు బయటపడ్డాయని ఎద్దేవా చేశారు. అందుకే ఓడిపోయినా పథకాలు కొనసాగించాలని జగన్ చెపుతున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాలుగా వైసిపి నేతల జేబులు ఫుల్, పేదల కుటుంబాలలో ఆనందం నిల్‌గా ఉందని అన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు నష్టపోయిరని, నేరపాలనలో 5 కోట్లమంది బాధితులేనని వారంతా ఏకమయ్యేసరికి జగన్ భయపడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజా ఆకాంక్షమేరకే టిడిపి, బిజెపి, జనసేన ఒకటయ్యారని, త్వరలోనే నియంత దోపిడి పాలన అంతం కాబోతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## 'బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ' పథకాలపై ప్రచారం

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: పట్టణంలోని 19వ వార్డులో సోమవారం సాయంత్రం మాజీమంత్రి ప్రత్తిపాటి బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ప్రచారం సందర్భంగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ వార్డులోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్తిపాటికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ప్రత్తిపాటితో మాట్లాడుతూ మాచేత ఓట్లు వేయించుకొని కనీసం మొహం కూడా చూపించకుండా ఇక్కడ గెలిచి మంత్రి అయిన ఆమె గుంటూరు వెళ్లిపోయిందని అన్నారు. అలాంటి వారిని నమ్మి మోసపోయామని, అటువంటివారికి కానీ, ఆ పార్టీకి కానీ రానున్న కాలంలో బుద్ది చెప్పటానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని, గత 5 సంవత్సరాలుగా కష్టాలు పడిన ప్రజలు వాటన్నింటిని దూరం చేసే ప్రభుత్వం ఏర్పాటవుతుందని వివరించారు. సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి పేదవాడి భవిష్యత్ మారనున్నదని ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి, జనసేన వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## శరత్‌బాబు అరెస్ట్‌ను ఖండిస్తూ ప్రత్యేక పూజలు

నాదెండ్ల,మార్చి11,ప్రభాతవార్త: మండలంలోని నాదెండ్ల గ్రామ సమీపంలో ఉన్న నందికుంట విఘ్నేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్తిపాటి తనయుడు శరత్‌బాబు తక్షణమే విడుదల కావాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని, అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ పట్టణానికి చెందిన 9వ వార్డు మహిళా నాయకులు



అక్కడకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డిలాంటి రాక్షసుడు ఒక్క అవకాశం అని ప్రజలను మోసంచేసి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రతిపక్షాలపై, టిడిపిలో బలమైన నాయకులు, వారి కుటుంబాలపై అక్రమ కేసులు పెడుతూ, అరెస్ట్‌లు చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ఇలాంటి వారు అధికారంలో ఉండటానికి వీలులేదని, రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డిని, వారి పార్టీని ఓడించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన టిడిపి మహిళా నాయకులు, యువత, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## 'రక్తదానం ప్రాణదానంలాంటిదే'

నాదెండ్ల,మార్చి11,ప్రభాతవార్త: మనం దానంచేసే రక్తంలో ప్రతిబొట్టు మరొకరి జీవనరేఖగా వారి ప్రాణాలు నిలబెడుతుందనే విషయాన్ని గుర్తించాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రక్తదానం, ప్లాస్మాదానం అంటే ఆపదలో ఉన్నవారికి పునర్జన్మను ఇవ్వడమేననే అవగాహన అందరిలో పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. తలసేమియా



రోగోలతోపాటు ప్రమాదాలలో క్షతగాత్రులకు రక్తం అత్యవసరం కాగా అది అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. సోమవారం మండలంలోని గణపవరం గ్రామంలో జనసేన నాయకుడు మండలనేని చరణ్‌తేజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్‌లు కలసి ప్రారంభించారు. చరణ్‌తేజ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరంలో పెద్దసంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలను, చరణ్‌తేజ బృందాన్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు. రక్తదాన శిబిరాలే కాకుండా పేదలకు ఆదుకునేందుకు చరణ్‌తేజ అనేక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అతనిని అభినందించారు. భవిష్యత్‌లో కూడా ఇలాగే పేద ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని ప్రత్తిపాటి చరణ్‌తేజకు సూచించారు.

## శరత్‌బాబుకు మద్దతుగా పావులూరి శ్రీనివాసరావు రిలేదీక్షలు

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: ప్రత్తిపాటి శరత్ అక్రమ అరెస్ట్‌పై జరుగుచున్న నిరసన కార్యక్రమాలు రిలేనిరాహారదీక్షలు సోమవారం కూడా కొనసాగాయి. శరత్‌బాబు జైలునుంచి త్వరగా విడుదల కావాలని కాంక్షిస్తూ, నియోజకవర్గంలో పలు గ్రామాలలోని ఆలయాలలో పూజలు,



కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. కాగా పార్టీ కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగుయువత దీక్షలో పాల్గొంది. ఈ దీక్షలో టిడిపి సీనియర్ నాయకులు పావులూరి శ్రీనివాసరావు పాల్గొని తన సంఘీభావాన్ని తెలియచేశారు. నల్లకండువాలు ధరించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ వియ్ స్టాండ్ విత్ శరత్ అంటూ నినాదాలు చేశారు. జగన్ ప్రభుత్వం ప్రత్తిపాటి శరత్‌బాబును అక్రమంగా అరెస్ట్‌చేసి వేదింపులకు పాల్పడుతుందని శ్రీనివాసరావు అన్నారు. తప్పుడు కేసులతో ప్రతిపక్ష నాయకులను తొక్కేసే ప్రయత్నం జగన్ ప్రభుత్వం చేస్తుందని విమిర్శించారు. జగన్ ప్రైవేటు సైన్యంగా మారిన పోలీసుల అక్రమ నిర్బంధంనుంచి శరత్‌ను విడిచిపెట్టేవరకు తమ నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తామని టిడిపి నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు.

## ఈవూరివారిపాలెంలో నిరసన ప్రదర్శన

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: మండలంలోని గొట్టిపాడు పంచాయితి పరిధిలోని ఈవూరివారిపాలెం, నాగబైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు సోమవారం ప్రత్తిపాటి శరత్‌బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా



ప్రదర్శనలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని దేవాలయాలలో శరత్ బాబు త్వరగా విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు ఈవూరి బ్రహ్మానందం,నాగబైరు ఆంజనేయులు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, నాగబైరు శివరాం, నాగబైరు శివప్రసాద్, కొత్తమోహన్‌రావు, దండా శివ, అనీల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం

నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త : మేదరమెట్ల సిద్ధం సభకు వెళ్ళి వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దుర్గారావు కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనీల్‌కుమార్ యాదవ్‌లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్



గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు దుర్గారావు తిరుగు ప్రయాణంలో కనుమూయడం జరిగిందన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి రూ.10 లక్షలను అందించామన్నారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా నివాళులర్పించారు. వార్డులో ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. అన్ని విధాలా వారి కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయ హుండీ ఆదాయం రూ.6,86,297

నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపులను నిర్వహించినట్లు ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వి.ఎస్.పి.సాంబశివరావులు తెలియజేశారు. మొత్తం 120 రోజులకు హుండీ లెక్కింపులను నిర్వహించగా రూ.6,86,297లు వచ్చాయని తెలియజేశారు. ఈ ఆదాయంలో హుండీల ద్వారా రూ.5,79,313లు, అన్నదానం హుండీల ద్వారా రూ.1,06,984లు రావడం జరిగిందన్నారు. హుండీ లెక్కింపుల పర్యవేక్షణకు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ఛైర్మన్ వి.ఎస్.పి.సాంబశివరావు, సభ్యులు ఎం.వి. వేణుమాధవరావు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నట్లు ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

## అనీల్‌కుమార్ సంస్కారంతో మాట్లాడాలి : టిడిపి

నకరికల్లు, మార్చి 11 ప్రభాతవార్త : వైకాపా ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ సంస్కారంతో మాట్లాడాలని, దిగజారి తమపార్టీ నాయకులను విమర్శిస్తే సహించబోమని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక ఎం.పి.అభ్యర్థి సానాన్ని టిడిపి గెలవబోతుందన్నారు. అత్యధిక మెజార్టీతో ఎం.పి.సీటును కైవసం చేసుకునేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. పల్నాడు ప్రజలు వైకాపాను నమ్మే పరిస్థితులలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలవదని గ్రహించిన సిఎం రూ.100 కోట్లతో రాష్ట్ర నలుమూలల నుండి సిద్ధం సభకు ప్రజలను తరలించారని ఈ సందర్భంగా గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## రావిపాడులో రూ.55 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త : మండలంలోని రావిపాడు గ్రామంలో రూ.55 కోట్ల 10 లక్షలతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి రెండు మిల్క్ చిల్లింగ్ సెంటర్‌లు, రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు,



రెండు వైఎస్సార్ ఆరోగ్య హెల్త్ సెంటర్‌లు, రెండు రైతు భరోసా కేంద్రాలు, ఇంటింటికి మంచినీటి కుళాయిలు ప్రారంభించే కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలో గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ఏ గ్రామంలో జరగని విధంగా రావిపాడులో అభివృద్ధి, సంక్షేమాన్ని అందించామన్నారు. మొత్తం రూ.55 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం జరిగిందన్నారు. గ్రామంలో కుల,మత, పార్టీలకు అతీతంగా 90 శాతం ఇళ్ళకు వివిధ సంక్షేమ పథకాలను అందించామన్నారు. రూ.37 కోట్లను పెన్షన్లు, అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా రుణాల మాఫీ వంటి సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్దిదారులకు అందించామన్నారు. అదే విధంగా రూ.2.5 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలోనూ, జమ్మినగర్‌లోనూ, ఎస్సీ కాలనీలలోనూ మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా నీరు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు - చట్టాలపై అవగాహన

రొంపిచర్ల, మార్చి 11 ప్రభాతవార్త : బాలల హక్కులు - చట్టాలపై ఈపూరు గ్రామంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సిడిపిఓ ఉమామహేశ్వరి ఆదేశాల మేరకు డిసిటిఓ శౌరిరాజు, పిఓ వై.ప్రశాంత్‌కుమార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలపై చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలకు సంబంధించి ఉన్నటువంటి హక్కులను వివరించారు. చదువుకునేవారితో పాటు యువతకు సరైనటువంటి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనాథలు, వ్యక్తులు రక్షణలో ఉండే అనాథలకు సంబంధించి వివరాలను పూర్తి స్థాయిలో తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా వారికి అందించాల్సిన చేయూతను, భరోసాను ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆటోనగర్‌కు శంకుస్థాపన



నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త : ఆటోనగర్ నిర్మాణంతో వందలాది కుటుంబాల పోషణకు, ఆర్థిక అవసరాలకు ఎంతో మంచి జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపిఐఐసి ఛైర్మన్ జెంకే వెంకటరెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్‌లు అన్నారు. సోమవారం ఆటోనగర్‌కు భూమిపూజ నిర్వహించిన అనంతరం జరిగిన సభలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఆటోనగర్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. గత 30-40 ఏళ్ళుగా ఆటోనగర్ కోసం చేతివృత్తులు చేసుకునేవారు, ఆటోరంగంలో ఉన్నవారు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆటోనగర్‌ను నిర్మాణం చేస్తున్నామన్నారు. రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని 550 మంది కలిగిన ఆటో యూనియన్‌కు అప్పజెప్తున్నామని తెలిపారు. విజయవాడ, గుంటూరు వంటి నగరాలలో ఆటోనగర్‌లు ఎంతగా అభివృద్ధి చెందాయో, వేలాది మందికి ఎంతగా ఉపాధిని ఇస్తున్నాయో అందరికీ తెలుసునన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆటోనగర్ ద్వారా వందల కుటుంబాలు ఉపాధిని పొందే అవకాశం ఏర్పడుతుందన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి యూనియన్ నాయకులు, సభ్యులు, కార్మికులు అండగా నిలవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఏపిఐఐసి డైరెక్టర్ కాకుమాను సదాశివారెడ్డి, జెడ్ఎంఆర్ గోపాలకృష్ణ, యూనియన్ నాయకులు ఓబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'స్పందన' ఫిర్యాదుదారులకు అన్నదానం

నరసరావుపేట టౌన్, మార్చి 11 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు హాజరయ్యారు. స్పందన కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్ ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి బత్తుల మురళీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రతి వారం క్రమం తప్పకుండా స్పందన కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా భోజన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు, దాతలు ఈ కార్యక్రమానికి తమవంతు సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా బత్తుల మురళి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య విద్యానిధికి రూ25వేలు విరాళం అందజేత

చిలకలూరిపేట, మార్చి11, ప్రభాతవార్త: ఆర్యవైశ్య విద్యానిధికి పట్టణానికి చెందిన కొప్పురావూరి రంగారావు జ్ఞాపకార్థం వారి కుమార్తెలు రోహిణి దంపతులు, అనురాధ దంపతులు పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం నిమిత్తం రూ25వేలు విరాళాన్ని ఆర్యవైశ్య విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములకు సోమవారం స్థానిక ఆర్యవైశ్య



కళ్యాణమండంప ఆవరణలో అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య విద్యానిధి సభ్యులు కోట ప్రతాప్‌కుమార్, కెవిఎస్ కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## శరత్‌బాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ప్రదర్శన

నాదెండ్ల,మార్చి11,ప్రభాతవార్త: మండలంలోని ఎండుగుంబాలెం గ్రామంలో ప్రత్తిపాటి శరత్‌బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు సత్యనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వియ్ స్టాండ్ విత్ శరత్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామంలోని



వీధులలో ప్రదర్శన నిర్వహించారు. ప్రత్తిపాటి కుటుంబసభ్యులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని నినాదాలు చేశారు. వైసిపి ప్రభుత్వం కుట్ర పన్ని అరెస్ట చేసిందని, అక్రమ నిర్బంధం నుంచి శరత్‌బాబు తక్షణమే విడుదల చేయాలను వారు డిమాండ్‌చేశారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించాలని కలెక్టర్‌కు పిర్యాదు

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: పట్టణంలో నరసరావుపేట రోడ్డులో బీసి భవన్‌కు కేటాయించిన స్థలం ఎదుట కొంతమంది అక్రమంగా రేకులషెడ్లు, చిన్న పాకాలు నిర్మాణం చేస్తున్నారని, వీటిని తొలగించమని స్థానిక అధికారులకు ఇప్పటికే తెలియచేసినా వారు పట్టించుకోవడంలేదని బీసి సంక్షేమసంఘం రాష్ట్ర యువజనసంఘా కార్యదర్శి ఆలా శివకోటి తెలియచేశారు. ఇదే విషయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రంలో శివగోపి అందచేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఆక్రమణలు తీయిస్తానని చెప్పారని వారు తెలిపారు.

## సిద్దం సభకు వెళ్లివస్తూ గుండెపోటుకు ఒకరి మృతి

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: మేదరమెట్లలో జరిగిన సిద్దం సభలో పాల్గొని తిరుగుప్రయాణంలో గుండెపోటుకు గురైన పట్టణంలోని పండరీపురంకు చెందిన వైసిపి కార్యకర్త దానం సాంబశివరావు గుంటూరు లలిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా సోమవారం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు గుంటూరు ఆసుపత్రికి వెళ్లి సాంబశివరావును, వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని పట్టణంలో ప్రదర్శన

చిలకలూరిపేట,మార్చి11,ప్రభాతవార్త: అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన 3నెలల్లో చిన్నమదుపుదారులందరికి న్యాయం చేస్తానని,



6నెలలలో బాధితులందరికి పూర్తి న్యాయం చేస్తానని తన పాదయాత్రలో ప్రతి నియోజకవర్గంలో మాట ఇచ్చారు. రాష్ట్రంలో 20లక్షల మంది బాధిత కుటుంబాలతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన జగన్ 5 సంవత్సరాల కాలంలో అగ్రిగోల్డ్ బాధితులకు ఎటువంటి న్యాయం చేయకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ చివరి బడ్జెట్‌లో కూడా అగ్రిగోల్డ్ బాధితుల కోసం ఏ కేటాయంపు చేయకపోవడం దారుణమని అన్నారు. ఇకనైనా వారికి న్యాయం చేయాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంత్రునాయక్, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, పలుసంఘాల నాయకులు పేలూరి రామారావు, బి భగత్‌సింగ్, కోటేశ్వరరావు, శివ కోటేశ్వరరావు, పవన్‌కుమార్, సుబ్రహ్మణ్యాలం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నసిరుద్దిన్,షేక్ కరిమూన్, ఖాజాబుడే, బాజీ, ఈశ్వర్, రాజా, భాషా, కారుచోల స్వప్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'తిరుమల' ఆధ్వర్యంలో సేవా శిబిరం

నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సేవా శిబిరాన్ని సోమవారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సాతులూరు గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ శోభారాణి, పి.ఎస్.రాఘవయ్య శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాల డ్రాపౌట్స్, స్వచ్ఛభారత్, మొక్కల పంపకం, పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు హనుమంతరావు, కె.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల హ్యూమన్ రైట్స్ యాంటికరప్షన్ అసోసియేన్ అధ్యక్షునిగా ఖాజావలి

నకరికల్లు, మార్చి 11 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లుకు చెందిన షేక్.ఖాజావలి మండల హ్యూమన్ రైట్స్ యాంటికరప్షన్ అసోసియేన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన ఖాజావలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఛైర్మన్ గుండారెడ్డి మల్లికార్జునరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తన



బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తానని ఖాజావలి తెలియజేశారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కమిటీ సభ్యులు, మిత్రులకు ధన్యావాదాలు తెలిపారు.

## గ్రామాలలో వెల్లువెత్తుతున్న నిరసనలు

యడ్లపాడు, మార్చి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రోజువారీగా తెలుగు దేశం పార్టీ నాయకులు నిరసనలు తెలుపుతున్నారు. మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్‌ను ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్తుచేసిందని, ఇది పూర్తిగా నిరాదారమైన అరోపణలు చేయటం అత్మవి శ్వాసాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతోనే



ఇటువంటి చర్యలకు ప్రభుత్వం పూనుకొంటుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను మానుకొని ప్రజా క్షేత్రంలో బలాబలాలను తేల్చుకోవాలనన్నారు. ప్రతి గ్రామంలోనూ రోజువారీగా ప్లకార్డులు, కొవ్వొత్తులతో నిరసనలు తెలుపుతున్నారని, ఇది గమనించైనా ప్రభుత్వం ఇటువంటి చర్యలు మానుకోవాలన్నారు.

## చికిత్సపొందుతూ యువకుడు మృతి

యడ్లపాడు, మార్చి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సమీపంలో అటో ట్రాక్టర్ ఢీకున్న సంఘటనలో యువకుడుకు తీవ్రగాయాలు అయ్యి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై శామ్యూల్ రాజీవ్‌కుమార్ వివరిస్తూ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన అంకాల గంగయ్య(22), రమణాల వెంకటేశ్వరరావు ఇరువుల కొటప్పకొండ తిరుణాలకు వెళ్ళితిరుగు ప్రయాణంలో అటోలో ప్రయాణిస్తున్న తరుణంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొనటంతో తీవ్రగాయాలు అయిన గంగయ్యను గుంటూరు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగిందని, సంఘటనకు



సంబంధించి గంగయ్య తండ్రి అంకాల సింగయ్య అటో అతివేగముగా ప్రయాణించటం వల్ల డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కుమారుడు మృతి చెందటం జరిగిందని ఫిర్యాదుచేయటం జరిగిందన్నారు. అతని ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు.

## ఎన్నికల విధులను అప్రమత్తతతో నిర్వహించాలి:కలెక్టర్

బాపట్ల,మార్చి11,ప్రభాతవార్త: ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని, అధికారులు జిల్లాలోని ఆర్వోలు,అందరూ అప్రమత్తతతో బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్వోలతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే విడుదల అవుతుందన్నారు.నోటిఫికేషన్ వెలువడిన తరువాత రిటర్నింగ్ అధికారులు నేరుగా ఎన్నికల సంఘానికి అనుసంధానమై ఉంటారనే



విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నియమనిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు.నామినేషన్ దశ నుంచి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అన్ని దశల్లో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి విషయంలో చెక్ లిస్ట్ తయారు చేసుకుని అందుకనుగుణంగా బాధ్యతలు నిర్వర్తిస్తే ,పొరబాట్లకు ఆస్కారం ఉండదన్నారు. ప్రతి రోజు సంబంధిత నివేదికలను తయారు చేయడంలో అలసత్వం పనికిరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్వోలు,తదితరులు పాల్గొన్నారు.

## 'స్పందన' అర్జీలను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

బాపట్ల,మార్చి11,ప్రభాతవార్త: స్పందన వచ్చే ప్రతి అర్జీలను నిర్దేశించిన గడువులోగా అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు.స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందనకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాష మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వారి సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీల ద్వారా వినతిపత్రాలు అందించారు.తన పరిదిలో గల సమస్యలను జిల్లా కలెక్టర్ అక్కడికక్కడే



పరిష్కరించారు.మిగిలిన వాటిని పరిశీలించి విచారించాలని జిల్లా అధికారులను ఆన్‌లైన్ ద్వారా మండల స్థాయి అధికారులకు సూచించారు.సమగ్ర భూ సర్వే త్వరితగతినపూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు.విధి నిర్వహణలో అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. స్పందన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 82మంది వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్డీవో జి.రవీందర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీగా విఠలేశ్వర్ బాధ్యతల స్వీకారం



బాపట్ల,మార్చి11,ప్రభాతవార్త: బాపట్ల అడిషనల్ ఎస్పీగా టి.పి విఠలేశ్వర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కనుఅందించారు.విజయవాడ ఏసిబి విభాగంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలలో భాగంగా బాపట్ల జిల్లాఅడిషనల్ ఎస్పీగా బదిలీ అయినా టిపి విఠలేశ్వర్ బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా బాద్యతలు స్వీకరించారు.

## 'మౌలిక వసతులు కల్పించాం..గృహ నిర్మాణాలు చేపట్టండి'

కొల్లిపర,మార్చి 11 ప్రభాతవార్త: జగనన్నకాలనీల్లో మౌళిక వసతులు కల్పించామని..లబ్ధిదారులందరూ వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టాలని హౌసింగ్ ఏఈ సుబ్బారావు అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించి గృహ నిర్మాణాలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్న వెంటనే ప్రభుత్వం తమ ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారుడు



సది వినియోగించుకోవాలన్నారు.సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు,హౌసింగ్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తెదేపా నేతల పర్యటన

కొల్లూరు, మార్చి 11, ప్రభాత వార్త : మండల పరిధిలోని సుగ్గునలంక, ఈపూరు లంక గ్రామాల్లో ఉమ్మడి తెలుగుదేశం, జనసేన పార్టీ 2024ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మాజీ ఎంపిపి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్‌లు ఇంటింటికి వెళ్ళి సూపర్ 6 పధకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ



అభ్యర్ధిగా పోటీ చేయనున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర రామ్మోహన్‌బాబు, గుమ్మడి సాంబశివరావు, వేములపల్లి మోహన్‌కృష్ణ, సిగిరిశెట్టి రాఘవరావు, కోగంటి శివ, వెంకటేశ్వరరావు, కిష్కిందపాలెం గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: నక్కా ఆనందబాబు

అమృతలూరు, మార్చి 11, ప్రభాత వార్త: పేదల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని ఐదేళ్ల కాలంలో రెట్టింపు చేయాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వేమూరు నియోజకవర్గం తెదేపా-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తెలిపారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఆనందబాబు ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. బాబు సూపర్ 6కరపత్రాలను అందజేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ తెలుగు దేశం పాలనలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. వేమూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంటు రోడ్లు వేశామని తెలిపారు. వైసిపి పాలనలో ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నా పట్టించుకొనే నాథుడే లేడని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో టిడిపి ముందుంటుందని, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఆనందబాబు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం

బాపట్ల,మార్చి11,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల సహాయ సహాకారాలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణ అన్నారు. మండల పరిదిలోని వెదుళ్ళపల్లి వృక్షనగర్‌లో గల ఎంపిపి పాఠశాలకు దాత మేడపాటి వెంకట్ అందించిన రూ.1లక్ష రూపాయల విలువైన వస్తువులను సోమవారం డిఈవో,ఎంపిపి,ఎంఈవోలు ప్రారంబించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న డిఈవో కె.నారాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటుగా దాతలు ముందుకు రావాలన్నారు.అటువంటి దాతల



సమాయాన్ని అందించే విధంగా తాను విదులు నిర్వహించే పాఠశాలకు తన వంతు కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాద్యాయురాలు యాతం సౌజన్య చేస్తున్న కృషి గొప్ప విషయమన్నారు.పాఠశాలకు దాత ఆంధ్రప్రదేశ్ నాన్‌రెసిడెన్సియల్ ట్రస్ట్ తాడేపల్లి ప్రసిడెంట్ మేడపాటి వెంకట్ తన తండ్రి సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం సుమారు లక్ష రూపాయల విలువైన





రెండు అపీస్ టేబుల్స్,నాల్గు ఫ్యానులు,43 అంగుళాల ఎల్‌జీ టివి,బీరువా,నాల్గు ఐరన్ ర్యాక్‌లు,రెండు గ్రీన్ బోర్డులు, రెండు ఎస్ చైర్స్‌లతో పాలుగా 15 చైర్స్‌లను పాఠశాలకు అందించారన్నారు. పాఠశాలకు సహాయాన్ని అందించేందకు పాఠశాల ప్రదానోపాద్యాయురాలు సౌజన్య చేసిన కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ఇటువంటి వారిని అదర్శంగా తీసుకుంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయన్నారు.మరో అతిది ఎంపిపి చిన్న పోతుల హరిబాబు మాట్లాడుతూ విదులను అంకిత బావంతో నిర్వహించే ఉపాధ్యాయుల వలన పాఠశాలలు అభివృద్ధి చెందటంతోపాటుగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు నాంది పడుతుందన్నారు.పాఠశాల కు తన వంతు సహాయ సహాకారాలు అందించెందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.పాఠశాలలకు ఐరన్ మెష్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎంఈవో ఎస్ నిరంజన్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచిన ఉపాధ్యాయురాలు సౌజన్యను అభినందించారు.పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యాబుద్దులు నేర్పుతూ వారిలో మంచి క్రమశిక్షణ కల్గిన విద్యార్థులుగా తయారు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాద్యాయురాలు యాతం సౌజన్య డిఈవో కె.నారాయణ,ఎంపిపి చిన్నపోతుల హరిబాబు,ఎంఈవో నిరంజన్‌బాబులను పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి ఎ ఒడి సాధిక్,తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ సిఎంగా జగన్ ఖాయం: 'వడ్రాణం'

పొన్నూరు, మార్చి 11,ప్రభాతవార్త: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహనరెడ్డి విజయబావుటా ఎగురవేయబోతున్నారని, అందుకు నిదర్శనమే నాలుగు ప్రాంతాల్లో నిర్వహించిన సిద్ధం సభలేనన్నారు. జగన్మోహనరెడ్డి ఈ ఐదేళ్ళలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఆచరణలో చేసి చూపించారన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమాని ్న, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావిస్తే, ఆయన తనయుడు నేటి సీఎం జగన్మోహనరెడ్డి మరో పదడుగులు ముందుకేసి సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. రాష్ట్రంలో 80శాతం పైగా ఉన్న పేద ప్రజలు సంక్షేమాన్ని



అందించిన జగన్‌వైపే ఉన్నారన్నారు. పేదల అభ్యున్నతికి అవసరమైన సంక్షేమాన్ని నేరుగా అందజేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పాలనను గ్రామ, వార్డుస్థాయిలోకి తెచ్చారన్నారు. గత ప్రభుత్వాలు పేదలను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయే తప్ప వారికి చేసిన ప్రయోజనం శూన్యమన్నారు. గత ప్రభుత్వాల పాలనకు ప్రస్తుత ప్రభుత్వ పాలనకు వ్యత్యాసాన్ని పేద ప్రజలు గుర్తించారన్నారు. అందుకే జగన్మోహనరెడ్డిపై అంత అభిమానం చూపిస్తున్నారన్నారు. ప్రజలంతా మళ్ళీఆలోచన చేసి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని వడ్రాణం కోరారు. ఈ కార్యక్రమంలో యందేటి వెంకటసుబ్బయ్య, షేక్ నాజర్, అంబటి వెంకటేశ్వరరావు, సుబ్బారావు, అంబటి కృష్ణ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే మాటలను ఖాతరు చేయని కమిషనర్

పొన్నూరు, మార్చి 11,ప్రభాతవార్త: దళిత, క్రైస్తవ స్మశాన వాటికకు మౌళిక వసతులు కల్పించాలని ఎన్నోమార్లు మునిసిపల్ కమిషనర్ దృష్టికి తెచ్చిన స్పందిచడం లేదని, స్థానిక ఎమ్మెల్యే మాటలకు మునిసిపల్ కమీషనర్ ఖాతరు చేయడంలేదని ఆయా సంఘాల నాయకులు అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్‌కు వినతిప్రతం అందించాక నాయకులు విలేకర్లతో మాట్లాడారు. స్మశాన వాటికకు చుట్టూ



పెన్సింగ్ వేయాలని, పల్లపు ప్రాంతంలో మెరక వేయాలని, కచ్చా రోడ్డు, విద్యుత్ పోల్స్, దీపాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా కమిషనర్ ఎమ్మెల్యే ఆదేశాలను కూడా పెడచెవిన ఎడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై స్పందించకపోతే ఈ నెల 16వ తేదీన మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అక్కిదాసు జాషువా, వేము మాధవ్ తదితరులున్నారు.

## మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

పొన్నూరు, మార్చి 11,ప్రభాతవార్త: తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడి వినియోగదారులను మోసగిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా తూనికలు-కొలతల శాఖాధికారి కొండారెడ్డి హెచ్చరించారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని భారత్ పెట్రోల్ బంక్‌లో మోసాలు జరుగుతున్నట్లు అందించిన ఫిర్యాదు మేరకు సోమవారం అధికారులు తనీఖీలు నిర్వహించారు. పెట్రోలు విక్రయించడంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. పట్టణానికి చెందిన చాన్‌బాషా అనే వ్యక్తి పెట్రోలు పోయించుకొంటే చాలా తేడా వచ్చిందని, ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో నిర్వహించే అనేక వ్యాపారాల తూనికలు-కొలతల్లో మోసాలు భారీగా జరుగుతున్నాయని ప్రజలు చెప్తున్నారు. మోసాలను అరికట్టాల్సిన అధికారులు నెలలో ఒకసారైనా



తనిఖీలు నిర్వహిస్తే ఇలాంటి వాటిని నిరోధించేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఒక్క పెట్రోలు బంకు మాత్రమే కాదు. అనేక రకాలపై వ్యాపారాలపై ఉన్నతాధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించాలని, దాడులు నిర్వహించిన అనంతరం కూడా పక్షపాత వైఖరి అవలంభించకుండా న్యాయాన్ని బ్రతికించే విధంగా చూడాలన్నారు.

## కొల్లిపరలో ఆలపాటి' పెళ్ళి కానుక అందజేత

తెనాలి, మార్చి 11, ప్రభాత వార్త : రాజీకయాలకు అతీతంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓ నిర్ధిష్ట ప్రణాళికతో ఆలపాటి పెళ్ళి కానుక కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో సోమవారం తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండల వాస్తవ్యులు కొండేటి ఏసురత్నం, దుర్గ దంపతుల కుమార్తె సుగుణాదేవి వివాహ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెళ్ళి కుమార్తెకు మంగళ సూత్రాన్ని బహుకరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెనాలి నియోజకవర్గ ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షునిగా పున్నయ్య

తెనాలి, మార్చి 11, ప్రభాత వార్త : స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో సోమవారం ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తెనాలి నియోజకవర్గ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనపర్తి రత్నాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో తెనాలి నియోజకవర్గ అధ్యక్షునిగా పుట్టా పున్నయ్య, ఉపాధ్యక్షులుగా ఎ.సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎస్ జహీర్, కోశాధికారిగా సి.హెచ్.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా బి.చంద్రమోహన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తామని, ఫెడరేషన్ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఫెడరేషన్ నాయకులు యు.షణ్ముకేశ్వరరావు పర్యవేక్షించారు.



## ఐతానగర్‌లో తెలుగు జనచైతన్య పాదయాత్ర

తెనాలి, మార్చి 11, ప్రభాత వార్త : జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తెనాలి నియోజకవర్గం పోటీ చేయనున్న జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్థానిక ఐతానగర్‌లోని పేరంటాళ్ళమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి 1,2,వార్డుల్లో తెలుగుజన చైతన్య పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో మనోహర్ వెంట రాగా ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. కార్యక్రమంలో మాజీ మహిళా కమీషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, అన్నాబత్తుని జయలక్ష్మీ, డాక్టర్ మనోహరం, బిజెపి నాయకులు పాటిబండ్ల రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు గుమ్మడి రమేష్, ఆయా పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిసి రోడ్లు ప్రారంభం

రేపల్లె, మార్చి 11, ప్రభాతవార్త : రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలంలో కోట్లబారు, మిరియాలవారిపాలెం గ్రామా ల్లో హెల్త్‌సెంటర్, యాదవు పాలెంలో పశువైద్యశాల, సిసి రోడ్లను సోమవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాత సొసైటీ కార్యాలయం వెనుక మసీదుకు శంకుస్థాపన చేశారు. గ్రామాలభివృద్ధికి తాను శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోపిదేవి వెంకటహరినాద్‌బాబు, మాజీ జెడ్పిటిసి ప్రసాదంవాసుదేవ, వైస్ ఎంపిపి ఉన్నవ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి నాజర్‌ఖాన్, బావాజిపాలెం, దిండి సర్పంచులు నాసర్‌అహ్మద్, రాంబాబు, స్థానిక ఉప సర్పంచ్ మార్కొండేయులు, పల్లవసేన ఉమ్మడి అధ్యక్షులు శివనాగరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సచివాలయం ప్రారంభం

రేపల్లె, మార్చి 11, ప్రభాతవార్త : రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజల అవసరాల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన విధానానికి శ్రీకారం చుట్టిన సచివాలయ వ్యవస్థను నడిపించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సోమవారంప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రూ.43లక్షల నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. సచివాలయ భవనం ద్వారా ఆ గ్రామాల్లో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కారానికి అవకాశం దొరుకుతుందన్నారు. సచివాలయాల ద్వారా అన్ని రకాల సర్టిఫికెట్లను త్వరితగతిన పొందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మంగళవారం రేపల్లె మండలంలోని 16 గ్రామాల్లో రహదారులు, నివేశన స్థలాల పంపిణీ కార్యక్రమాల్లో రూ.4కోట్ల74లక్షల39వేల పనులను ఆయన ప్రారంభించనున్నట్లు స్థానిక ఎంపిడిఓ తెలియచేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు రేపల్లె వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరి గణేష్, జెడ్పిటిసి, ఎంపిటిసి, ఎంపిపి, సర్పంచులు పాల్గొన్నాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోపిదేవివిజయనిర్మలహరినాద్‌బాబు, మాజీ జెడ్పిటిసి ప్రసాదం వాసుదేవ, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యం.శ్రీను, ఎంపిటిసి నాజర్‌ఖాన్, మారె ్కట్‌యార్డు ఛైర్మన్, ఆముదాలపల్లి సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీసుల కవాతు


రేపల్లె, మార్చి 11, ప్రభాతవార్త : రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్ ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో పోలీసులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు తమ ఓట్లను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుండి రింగురోడ్డు వరకు కవాతు నిర్వహించారు పట్టణ సి.ఐ నజీర్‌బేగ్, నియోజకవర్గాల పోలీసు స్టేషన్ల పోలీస్ సిబ్బంది, మిలటరి దళాలు పాల్గొన్నాయి.



## కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు.

--స్వర్ణకార సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్

మంగళగిరి, మార్చి 11,ప్రభాతవార్త : కేవలం ఎన్నికల్లో మరోసారి గద్దెనెక్కేందుకే స్వర ్ణకార కారొ ్పరేషన్ ను ఏర్పాటుచేస్తామని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మోసపూరిత వాగ్దానం చేశారని స్వర్ణకార సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ విమర్శించారు.స్వర్ణకార సంఘం గుంటూ రు జిల్లా అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వైఎస్సార్‌సిపీ నాయకులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ,సోమవారం నగరంలోని షరాఫ్ బజార్ నందు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.దీక్షలో కూర్చున ్న పారేపల్లి మహేష్ మాట్లాడుతూ,స్వర ్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామంటూ ఇందుకు సంబంధించి జీవో కూడా విడుదల చేస్తామని గత నెలరోజుల క్రితం రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.జీవోను కొందరు స్వార్థపూరితంగా తొక్కి పెట్టారని అర్థమవుతుందన్నారు.ప్రభుత్వం ఇదే పందాను కొనసాగిస్తే స్వర్ణకారుల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.రాష్ట్రంలో 1,80,000స్వర్ణకార కుటుంబాలు ఉన్నాయి వారంతా తమ ఓటు ద్వారా వైసీపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.చంద్రబాబు మరోసారి అధికారంలోకి వస్తే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చారని తర్వాత ఆయన అధికారంలోనికి రాలేదన్నారు.స ్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పోలీసుల వేదింపుల నుంచి విముక్తి కలిగించేందుకు జీవో నెంబర్ 272లో మార్పులు చేస్తామని గత పాదయాత్ర సమయంలో వైఎస్ జగనో ్మహనరెడ్డి హామీ ఇచ్చారన్నారు.స్వర్ణకారులకే తాళిబొట్టు తయారు చేసుకునే హక్కును కల్పిస్తామని స్వర్ణకారులకు 50సంవత్సరాలకే పింఛన్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.ప్రభుత్వం ఏర్పడి 58నెలలైనా ఆయా హామీలు నెరవేర్చలేదన్నారు.పైగా గత నెల రోజుల క్రితం మరోసారి ఇచ్చిన హామీని కూడా తుంగలో త్రొక్కారని మండిపడ్డారు.ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమం తీవ్రరూపం అవుతుందని అందులో వెనకాడేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మంగళగిరి గౌరవాధ్యక్షులు అవ్వారు సత్యకృపాల్ డాంగే,జగ్గారావు రాము,వైస్‌ప్రెసిడెంట్ రాము,నారాయణ రావు,గుంటి నాగరాజు,గాజుల శ్రీనివాస్‌రావు,మంద్రు సత్యనారాయణ,దామర మోహన్,దామర్ల నారాయణ,కాట్రు ధనుంజయ్, కందలు నాగార్జున,విజయ వాడ స్వర్ణకారుల సంఘం నాయకులు వాసు భావన్నారాయణ,జింక దివ్య నారాయణ,ఆచారి వంగర రవి,యనమల నరసింహారావు,ఇసు నూరి నరేష్,మహ్మద్ ఖాన్ చదరంగపూ కృష్ణ,తోలేటి అనిల్,స్వర ్ణకార సంఘం సభ ్యలు కొల్లి రామకుమార్,మంగళగిరి స్వర్ణకార సంఘం సభ్యులు కొల్లి రామ్‌కుమార్,వై.నారాయణ,వెంకట్రావు,కొల్లి నాగేంద్ర,బాలాజీ,ఉమ్మిలేటి శివకుమార్,ఓంకార్,షేక్ బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ నటుడు మర్ఫీ, ఉత్తమ దర్శకుడు నోలన్

## ఆస్కార్ అవార్డులు 2024

96వ అకాడమీ అవార్డులను తాజాగా జ్యూరీ ప్రకటించింది.. ఆస్కార్స్ 2024లో ఊహించిన విధంగా క్రిస్టోఫర్ నోలన్ 'ఓపెన్ హైమర్' పెద్ద విజయఢంకా మోగించింది.. ఉత్తమ నటుడు, ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ ఒరిజినల్ స్కోర్, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ చలనచిత్ర ఎడిటింగ్‌తోపాటు ఏడు అవార్డులను అందుకుంది.. సిలియన్ మర్ఫీ'రాబర్ట్ డౌనీ జూనియర్ ఈచిత్రంలో వారివారి పాత్రలకు ఉత్తమ నటుడు, ఉత్తమ సహాయ నటుడు విభాగాల్లో అకాడమీ అవార్డును అందుకున్నారు. అదేసమయంలో ఎమిలీబ్లంట్ ఉత్తమ





సహాయ నటి విభాగంలో నామినేట్ అయ్యింది.. ది. హోల్డోవర్స్ లోపాత్రకు గాన, డావిన్ జాయ్ రాండోల్ఫ్ ఈ విభాగంలో అవార్డులు అందుకున్నారు. సిలియన్‌మర్ఫీ తన భార వైవోన్నే మెక్‌గిన్నిస్‌తో కలిసి 96వ అకాడమీ అవార్డుల వేడకకు హాజరయ్యారు.. 2024 ఆస్కార్ రెడ్‌కార్పెట్ వేదికపై ఆధునిక ప్లీటెడ్ వైట్‌షర్ట్, హై వెయిస్ట్ బ్లాక్ స్ట్రెయిట్ ఫిట్టెడ్ ప్యాంట్, శాటిన్ వాచ్ లాపెల్‌తో టైలర్డ్ బ్లేజర్‌లో తో స్టైల్ ఐకాన్‌ను తలపించారు. రాబరన్ట డౌనీ జూనియర్ హైమర్‌లో తన పాత్రకు ఉత్తమ సహాయ నటుడు అకాడమీ అవార్డును గెలుచుకోవటంతో..ఇది తన కెరీర్‌లో మొదటి ఆస్కార్‌గా రికార్డుల కెక్కారు. రాబర్ట్ తన భార్య సుసాన్ డౌనీతో కలిసి రెడ్‌కార్పెట్ పైకి వచ్చారు. ఓపెన్ హైమర్‌లో అత్యుత్తమ నటనకు ఉత్తమ సహాయ నటి విభాగంలో నామినేట్ అయిన ఎమిలీ బ్లంట్, ఆస్కార్ 2024 రెడ్‌కార్పెట్‌లో షియాపరెల్లి నుంచి కస్టమ్ డ్రెస్‌లో కన్పించింది ఆలరించారు. తన భార్త జానన క్రాసిన్స్కితో కలిసి అకామడమీ అవార్డు వేడుకు హాజరయ్యారు. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో గత ఏడాది ఆర్‌ఆర్‌ఆర్ నాటు నాటు.. అవార్డు కొల్లగొట్టిన సంగతి తెలిసిందే.. 2024 ఆస్కార్స్‌లో ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'బార్బీ' సాంగ్, వాటీజ్ ఐ మేడ్ ఫర్' విజయం సాధించింది.బిల్లీ బలిష్ ఈపాటను పాడగా, ఫిన్నియాస్ ఒకానెల్ సాహిత్యం అందించారు.

## ఆద్యంతం ... కనులపండువగా

తాజాగా 96వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కనుల పండువగా జరిగింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగిన ఈ వేడుకలో ఓపెన్ హైమర్ సినిమా తన సత్తాచాటుకుంది.. అంతేకాదు ఈసారి అవార్డుల వేదికపై తెలుగు సినిమా ఆర్‌ఆర్‌ఆర్ లోని నాటు నాటు సాంగ్ మెరి


వేదికపై మెరిసిన మన 'నాటు నాటు..'సాంగ్







సింది. విశేషం ఏంటంటే బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌ను ప్రకటిం చేం దుకు ఇద్దరుఅందాల భామలు అరియానా గ్రాండే, సింథియో ఎరివో స్టేజి పైకి వస్తున్న సమయంలో బిస్ స్క్రీన్‌పై నాటు నాటు..పాట తళుక్కున మెరిసింది.. ఆ పాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్ వేసి ఫుల్ ఫేమస్ హుక్ స్టెప్ కన్పించింది.. అందుకు సంబంధించిన వీడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడి యాలో తెగ వైరల్ అయ్యింది.. అంతేకాదు ఆర్‌ఆర్‌ఆర్ అఫిషియల్ పేజీ కూడా ఆ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసింది.. ఆస్కార్ వేదికపై మరోమారు అంటూ క్యాప్షన్ ఇచ్చి ఫైర్ ఎమోజీలను యాడ్ చేసింది.. దీంతో నెటిజన్లు, ఆర్‌ఆర్‌ఆర్ అభిమానులు తెగ ఖుషీ అయ్యారు..



## 'గామి' విజయం మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది: నిర్మాత కార్తీక్ శబరీష్

విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి.. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రంలో చాందనీ చౌదరి హీరోయిన్.. విసెల్యులాయిడ్ సమర్పణలో మార్చి8న ఈచిత్రం విడుదలైఘన విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కార్తీక్ శబరీష్ మీడియాతో మాట్లాడారు.

**గామి చిత్రానికి వచ్చిన ప్రశంసలు ఎలా అన్పించాయి?**

మా లాంటి కొత్త వారికి సినిమా చేసిన తర్వాత అది విడుదల చేయటమే పెద్ద విజయం. లాంటిది... గామికి అన్ని చోట్ల నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కటం చాలా బాలాన్ని ఇచ్చింది. సినిమా విజయం సాధించటంతో ప్రశంసలు దక్కటం మరిన్ని మంచి చిత్రాలచేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది.. ఈ సందర్భంగా ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు


మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకం కల్గించింది...

**గామి జర్నీ ఎలా మొదలైంది?**

ననేనఉ తమాడ మీడియంలో షోప్రొడ్యూసర్‌గా షార్ట్‌ఫిల్మ్స్ కి పనిచేసేవాడిని.. అక్కడ చాలా మంది ఎన్నారైలు తమ పేరు చూసుకోవాలనే ఇష్టంతోషార్ట్ ఫిల్మ్స్ నిర్మించేవారు.. ఇలాంటి వారందరిని ఒక్క చోటికే చేర్చి ఒక సినిమా తీస్తే బావుంటుందనే ఆలోచన వచ్చింది.. అలాచేసి చిత్రమే మను. గామి చిత్రానికి కూడా అదే స్ఫూర్తి . అంతకుముందు దర్శకుడు విద్యాధర్‌తో షార్ట్ ఫిల్మ్స్ చేశా. తనతో మంచి అనుబంధం ఉండేది.. కలిసి గామి సినిమా చేయాలని నిర్ణయించుకోవటంతో ఈ జర్నీ మొదలైంది.

**క్రౌడ్ ఫండ్‌తో వచ్చిన నిధులతో ప్రాజెక్టు మొదలుపెట్టేశారా?**

నిజం చెప్పాలంటే క్రౌడ్ ఫండ్ అనౌన్స్ చేసిన తర్వాత మాకు వచ్చిన ఫండ్ చాలా తక్కువ. అయితే ప్రాజెక్టుకు కావాల్సిన మొత్తం ఫండ్ ఉన్నపుడే మొదలుపెట్టాలని భావిస్తే అది జరగదు..ముందు దూకేయాలనే ఓ ధైర్యంతో నెల్లూరులో మొదటి షెడ్యూల్ పూర్తి చేయగలిగాం.. తర్వాత ఏమిటనేది సవాల్... ఈ సమయంలో దర్శకుడు నాగ్‌అశ్విన్ గారు మా వీడియో చూసి కాల్ చేశారు.. మా ఆఫీసుకు వచ్చి మా వర్క్ అంతా చూసి సినిమా గురించిబైట్ ఇచ్చారు.. ఆయన మాట్లాడిన తర్వాత జనాలు కొందరు పెట్టుబడి పెడతామని వచ్చారు.. అసోసియేషన్స్ దొరికాయి.. దాని తర్వాత వర్క్ కాస్త స్మూత్‌గా జరిగింది.

**వి.సెల్యులాయిడ్ వచ్చిన తర్వాత బడ్జెట్‌ను ఇంకాస్త ఎక్స్‌ప్యాండ్ చేశారా?**

విశ్వక్ మార్కెట్ పెరిగిన దగ్గర నుంచి బడ్జెట్ ఎక్స్‌ప్యాండ్ చేయటం మొదలుపెట్టాం. విశ్వక్ సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ హిట్ అవ్వటంతో నాకు ధైర్యం వచ్చింది.. విసెల్యులాయిడ్ వచ్చిన తర్వాత మేం సేఫ్ అనే ఫీలింగ్ వచ్చింది... రాజీపడకుండా చేయొచ్చనే ధైర్యం వచ్చింది.

**గామి కథలో మీకు బాగా నచ్చిన పాయింట్?**

గామి..ని ఓ రెండు సినిమాలతో పోల్చటం గమనించాను.. నిజానికి ఆ సినిమాలు స్టార్ట్ కాకముందే గామిని మొదలుపెట్టాం.. క్లైమాక్స్‌లో వచ్చే యూనిక్ పాయింట్ చాలా బావుంది.. దర్శకుడు చెప్పినపుడే చాలా కొత్తగా అన్పించింది.. అది నచ్చేసినిమా చేయాలని నిర్ణయించాం..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

ప్రస్తుతం చిరంజీవిగారి విశ్వంభర చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నాను.. అది పూర్తయిన తర్వాత కొత్త సినిమా గురించి ఆలోచిస్తాను.



## దర్శకుడు సూర్య కిరణ్ మృతి

ప్రముఖ దర్శకుడు, బిగ్‌బాస్ 4వ కంటెస్టెంట్ సూర్యకిరణ్ (46) అనారోగ్యం తో కన్నుమూ శారు. జాండిస్ తీవ్రంగా అస్వస్థ



తకు లోనై మృతి చెందినట్టు తెలిసింది.. చెన్నైలో ఆయన తుది శ్వాస విడిచారు. జీవితం లో ఎన్నో ఒడిదుడుకులను చూసిన సూర్య కిరణ్ సుమంత్ హీరోగా సత్యం, ధన 51 వంటి చిత్రాలతో విజయాలు అందుకున్నారు. తొలుత సూర్య కిరణ్ తన కెరీర్ ను మాస్టర్ సురేష్ అనే స్క్రీన్ నేమ్‌తో బాలనటుడిగా రంగప్రవేశం చేశారు.. ఆ తర్వాత సినిమాలకు దర్శకత్వం వహించాలనే కలను సాకారం చేసుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'సత్యం' బ్లాక్ బస్టర్ అందుకుంది.. అప్పటి మేటి కథానాయిక కళ్యాణిని సూర్యకిరణ్ వివాహం చేసుకు న్నారు. ఆ తర్వాత విడిపోయారు.. సూర్య కిరణ్ బిగ్‌బాస్ తెలుగు సీజన్4లో పాల్గొ న్నారు. సూర్య కిరణ్ మృతిపట్ల పలువురు ఇండస్ట్రీ ప్రము ఖులు సంతాపం తెలిపారు.

## 'షరతులు వర్తిస్తాయి' లిరికల్ సాంగ్ రిలీజ్



చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 15న రిలీజ్ కానుంది.. సోమవారం ఈచిత్రం తురుమై వచ్చేయ్.. అనే లిరికల్ సాంగ్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతులమీదుగా విడుదల చేశారు.. కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయటం సంతోషకరమని అన్నారు. తెలంగాణ నేపథ్యంగా మరినినన సినిమాలు రావాలని ఆశిస్తున్నానని అన్నారు.. హీరోచైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి తదితరులు మాట్లాడారు.

## ఇది శాశ్వతంగా నిలిచిపోతుంది: విశ్వక్‌సేన్



నేటితరంతోపాటు అందరికీ అర్ధమయ్యేలా సంపూర్ణ భగవద్గీత తాత్పరనం చాలా అద్భుతంగా రికార్డు చేసిన ఆర్పీ పట్నాయక్‌గారికి ధన్యవాదాలు అని హీరో విశ్వక్‌సేన్.. ఇది చాలా గొప్ప కార్యమని, శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీపట్నాయక్ రికార్డుచేసిన సంపూర్ణ భగవద్గీత తాత్పర్యంలోని విశ్వరూప దర్శనం అధ్యాయంను విశ్వక్‌సేన్ లాంచ్ చేశారు.

## 'ఫ్యామిలీ స్టార్'



స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ఫిల్మ్ ఫ్యామిలీ స్టార్. ఈసినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని పరశరామ్ పెట్ల తీర్చిదిద్దుతున్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం విడుదల కానుంది. వచ్చా..వచ్చా. అనే లిరికల్‌సాంగ్‌ను మంగళవారం విడుదల చేయనున్నట్టు తెలిపారు..

## 'జయం' ఫస్ట్‌లుక్ లాంచ్



స్రవంతి సినిమా పతాకంపై కంటూరురవికుమార్ చౌదరి నిర్మాతగా, జి,.కిరణ్‌కుమార్ దర్శ కత్వంలో సత్య మేరుగు దీపిక జంటగా రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ జయం... ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈసందర్భంగా యూనిట్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమానికి నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, పీపుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కిరణ్‌కుమార్, నటీనటులు ప్రసంగించారు.

## 'చరిత్రను తెరపైకి తీసుకురావాలనే ప్రయత్నమిది'



బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్‌దేశ్ పాండే నటీనటులుగా సమీర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో రూపొందిన చిత్రం రజాకార్.. గూడూరు సత్యనారాయణరెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 15న దక్షిణాది భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రానికి సంబంధించిన విశేషాలను దర్శకుడు సత్యనారాయణ తెలిపారు. ఆయన మాటల్లోనే.. చరిత్ర ఆధారంగా ఈచిత్రానిన తీశాను.. మనజీవిత చరిత్రను ఉన్నది ఉన్నట్టుగా తీశాం.. అలాంటి సినిమాకు , అలాంటి చరిత్రకు రేటింగ్ ఇవ్వటం కరెక్ట్ కాదనిపించింది.. అందుకే రేటింగ్స్ ఇవ్వొద్దు అన్నారు.. సినిమా నచ్చలేదని, దర్శకుడు బాగా చేయలేదని విమర్శించే హక్కు అందరికీ ఉంటుంది. చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే పిచ్చి. పైగా మన చరిత్రను చెప్పాలని కోరిక ఉండేది..నాకు ఈ నిర్మాతతో పదేళ్ల నుంచి పరిచయం ఉంది. కానీ ఆయనకు సినిమాల్లోకి రావాలనే కోరిక లేదు. కానీ కొన్నేళ్లుగా మంచి సినిమా తీయాలని చరిత్రలో నిలిచిపోవాలనే సినిమా తీయాలని అన్నారు. రజాకార్ సినిమాచేద్దామని అన్నాను.. ఆయన కూడ ఒకే అన్నారు. బడ్జెట్ సెట్ అవ్వదేమో అనుకున్నా... కానీ ఆయనే పట్టుబట్టి తీద్దామని అన్నారు. అలా రజాకార్ మొదలైంది. ఇందులోచరిత్రను చూపించాను.. మన చరిత్ర చెప్పాలనుకున్నాను. తెరపైకి తీసుకొచ్చాను. రేపు సినిమా చూశాక అది కాంట్రవర్సీ కాదని అందరికీ అర్ధమవుతుంది. సెన్సార్ నుంచి ఎలాంటిఅభ్యంతరాలు రాలేదు.. 1947 ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్17 వరకు జరిగిన ఘటనలను ఇందులో చూపించాం..

## 'రెడ్ పిన్' అసలు కథ..


ఆస్కార్స్ అవార్డుల్లో జరిగిన వింత ఆసక్తి కరంగా మారింది..ఈ వేదికపై స్టార్ సెలబ్రిటీలు రెడ్‌పిన్‌లను ఎందుకు ధరించారు? అనేదిచర్చనీయాంశంగా మారిం ది.. దీని వెనుక ఉన్న అసలు సంగతి ఇలా ఉంది. సంఘీభావం తెలపటం ద్వారా మారణహోమాన్ని ఆపటం.. అనే దాన్నిస్టార్లు ఎంచుకున్న విధానం ఆశ్చర్యం కల్గించింది.. బిల్లీ ఎలిష్, ఫిన్నియాస్, మార్క్ రుఫెలో, అవా డు వేర్నే, రామీ



యూసఫ్ సహా చాలా మంది ప్రముఖులు ఈ అవార్డుల వేడుకలో రెడ్ పిన్‌లను బ్రేజర్‌కు ధరించి రెడ్‌కార్పెట్‌పైకి వచ్చారు. ఈ పిన్స్ బ్లాక్ హార్ట్‌తో ఉన్న సిల్హౌట్‌ను కలిగియున్నాయి. ఈ ప్రదర్శన దేని కోసం అంటూ అభిమానుల్లో ఒకింత ప్రశ్నలు రేకెత్తాయి.. అయితే ఈవిషయంపై పూర్ థింగ్స్ నటుడు రామీ యూసఫ్ ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ఇప్పటికీ కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో తక్షణం శాశ్వత కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చేందుకు ఈ ప్రదర్శన అని అన్నారు. పాలస్తీన ప్రజలకు భద్రత, న్యాయం, శాశ్వత శాంతి ఆవశ్యకతను నొక్కిచెబుతూ, గాజాలో శాంతిని కోరుతూ క్రియేటివ్ విభాగం ఇలా చొరవ చూపిందని ఆయన పేర్కొన్నారు.

## 'ది గోట్ లైఫ్' ట్రైలర్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన తాజా చిత్రం 'ది గోట్ లైఫ్'. ( ఆడు జీవితం) ఈసినిమా ఈ నెల 28న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా దర్శకుడు బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని మలయాళ చిత్ర పరిశ్రమ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.. సోమవారం ఈ సినిమాట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు బ్లెస్సీ మాట్లాడుతూ, నా దృష్టిలో ది గోట్ లైఫ్ ( ఆడు జీవితం) లాంటి గొప్ప సర్వైవల్ అడ్వెంచర్ సినిమా ఇప్పటి వరకు వెండితెరపై రాలేదన్నారు.సినిమా మేకింగ్ కోసం పదేళ్ల సమయం తీసుకున్నామని తెలిపారు. హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, ఈచిత్రం కోసం టీం అంతా చాలా కష్టమైన సుదీర్ఘమైన ప్రయాణం చేసిందన్నారు



12-3Pg5fB.qxd:12-3Pg5fB.qxd 01/01/01 6:58 AM Page 1



# 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు పిఎం శంకుస్థాపన

## ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని

**గురుగ్రామ్, మార్చి 11:** ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హర్యానా సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం గురుగ్రామ్‌లో ప్రారంభించారు. అలాగే దేశవ్యాప్తంగా 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇవి ఏకంగా లక్షకోట్ల రూపాయల విలువైనవి. ఎనిమిది లైన్ల హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే దేశంలోనే తొలి ఎలివేటెడ్ హైవే. ఈ రహదారి ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య నేషనల్ హైవే 48పై ట్రాఫిక్‌ను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేయనుంది. 19 కిలో మీటర్ల పొడవున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేను రూ. 4,100కోట్లతో నిర్మించారు. ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం రూ. 10,000కోట్లతో నిర్మిస్తుండగా హర్యానా విభాగంలో రెండు ప్యాకేజీలు ఉన్నాయి. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి ఆర్‌ఒబి (10.2కి.మీ),బసాయి ఆర్‌ఒబినుంచి ఖేర్కి దౌలా (క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్) (8.7 కి.మీ) వరకు.

**మహిళా శక్తి అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి లిఖిస్తా: ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ :** తాను మూడోసారి ప్రధానమంత్రిగా గెలిస్తే దేశంలో మహిళల అభ్యున్నతికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సశక్త నారీ-వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ



సమాజం అయితే మహిళల అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తుందో ఆ సమాజం వృద్ధి చెందుతుందని తాను నమ్ముతానని అన్నారు. తమ ప్రభుత్వం వనితల కోసం అమలుచేసిన కేంద్ర ప్రభుత్వపథకాలను ఉదహరించారు. కార్య క్రమంలో భాగంగా స్వయంసహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) బ్యాంకు రుణాలుగా దాదాపు రూ. 8,000 కోట్లను మోడీ పంపిణీ చేశారు. రాబోయేలోక్‌సభ ఎన్నికల్లోఅధికారాన్ని నిలుపుకో గలమన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 8 లక్షల కోట్లకుపైగా నగదును మహిళలకు పంపిణీ చేశామని ప్రధాని మోడీ తెలిపారు. ఇప్పటివరకు కోటి మంది స్త్రీలు లఖపతి దీదీలుగా మారారని ఆయన అన్నారు. మహిళలకు చిన్న సహాయం చేసినా వారు తిరిగి ఇతరులకు సహాయం చేస్తారనే విషయం తన అనుభవం ద్వారా తెలుసుకున్నానన్నారు. తమ కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించే రాజకీయ నాయకులు దీనిని ఎప్పటికీ అర్థం చేసుకోలేరని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చేవి కావని తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో పథకాలను చేపట్టిందని తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించడానికి వారికి మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం గురించి అవగాహన కల్పించడం, వంట చెరుకు పొగ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడం వంటి మహిళల సమస్యల గురించి మాట్లాడిన మొదటి ప్రధాని తానే అని మోడీ పేర్కొన్నారు. ఇలా చేసినందుకు కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు నాడు తనను ఎగతాళి చేశాయని, అవమానించాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి పని గురించి అడిగి తెలుసుకున్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ మద్దతుతో విజయం సాధించిన, స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి సహకరిస్తున్న 'లఖపతి దీదీ'లను మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలకు కోసమే డ్రోన్‌లను ఆపరేట్ చేయడానికి ఎంపికైన 1,000 మంది 'నమో డ్రోన్ దీదీస్' మహిళలకు వాటిని అందజేశారు.

# ఆస్కార్ వేదికపై పరువు పోగొట్టుకున్న ట్రంప్



**న్యూఢిల్లీ, మార్చి 11:** ఆస్కార్ అవార్డుల వేదికపై డొనాల్డ్ ట్రంప్ నవ్వుల పాలయ్యారు. ఈ వేడుకల వ్యాఖ్యాతను ఉద్దేశించి ఆయన పోస్టు చేసిన గంటలోనే ప్రతిస్పందన వచ్చింది. అవార్డుల ప్రదానోత్సవంపై ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. దీనిలో వ్యాఖ్యాత జిమ్మీను విమర్శించారు. ఈ విషయం వేడుకలు జరుగుతుండగానే అతడి దృష్టికి వచ్చింది. ఇక ఉత్తమ సినిమా అవార్డు ప్రకటించే సమయంలో జిమ్మీ ప్రేక్షకులను ఉద్దేశించి మాటాడుతూ ఇప్పుడే తన పనితీరుపై ఓ సమీక్ష అందిందని పేర్కొన్నాడు. ట్రంప్ పేరు చెప్పకుండా సోషల్ మీడియా పోస్టును చదువుతూ 'ఆస్కార్ వేడుకల్లో జిమ్మీని మించిన చెత్త హోస్ట్ ఎవరూ లేరు. సాధారణ స్థాయి కంటే తక్కువ వ్యక్తి తనకు సాధ్యంకాని దాన్ని ప్రయత్నిస్తున్నట్లు ఉంది. అది ఎప్పటికీ జరగదు. ముందు అతడిని తొలగించి ఎవరైనా చౌకబారు వ్యక్తితో భర్తీ చేయండి అతడు కూడా వేదికను బలంగా చేయ గలడు. బ్లా.. బ్లా.. బ్లా.. అని ' రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇక దీనికి సమాధానంగా కిమ్మెల్ స్పందిస్తూ మీరు ఆ పోస్టును ఏ మాజీ అధ్యక్షుడు ట్రూత్ సోషల్లో రాసి ఉంటారో ఊహించగలరని అతిథులతో అన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని వీక్షించినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత ' మీ జైలు గడువు ఇంకా ముగియలేదా?' అని వెటకారంగా ప్రశ్నించాడు. ఈ మాటకు అక్కడున్న ప్రేక్షకులు గొల్లున నవ్వారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వాటికి సంబంధించిన విచారణలు కూడా వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు ట్రంప్ 2024 ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

## కరడుగట్టిన అల్ ఖైదా ఉగ్రవాది మృతి..

# అతడి తలపై రూ.40 కోట్ల రివార్డు

**వాషింగ్టన్, మార్చి 11:** ఉగ్రసంస్థ అల్-ఖైదా యెమెన్ శాఖ నాయకుడు ఖలీద్ అల్-బలర్ఫీ మృతి చెందినట్లు మిలిటెంట్ గ్రూప్ ప్రకటించింది. అతడి మృతికి గత కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. అల్-ఖైదా జెండాలో చుట్టి ఉన్న మృతదేహాన్ని చూపుతూ ఓ విడియో విడుదల చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. అతని వయసు 40 యేళ్ల వరకు ఉంటుందని అంచనా. ఖలీద్ తలపై అమెరికా గతంలో దాదాపు రూ.40 కోట్ల రివార్డు ప్రకటించింది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకరమైన గ్రూపుగా యెమెన్ శాఖ అవతరించినట్లు చెబుతుంటారు. ఇకపై సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉగ్రసంస్థ తాజా విడియోలో వెల్లడించింది. పలుసార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చిన కారణంతో అక్కడి ప్రభుత్వం ఇతడిపైనా దాదాపు రూ.50 కోట్ల రివార్డు ప్రకటించింది. అమెరికాలో ఓ వాణిజ్య విమానాన్ని పేల్చివేసేందుకు అల్ ఖైదా యెమెన్ శాఖ 2009లో విఫలయత్నం చేసింది.

# సిఎం యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేక్ విడియో వైరల్..

**లక్నో, మార్చి 11:** సమాజానికి ముప్పుగా మారుతున్న డీప్‌ఫేస్ విడియోలు, ఫోటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపడుతున్నా వీటి బెడద మాత్రం తప్పడం లేదు. మార్ఫింగ్ విడియోలను ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేస్ విడియో నెట్టింట వైరల్‌గా మారింది. డయాబెటిక్ ఔషధానికి ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉంది. మధుమేహ బాధితులు ఔషధాన్ని కొనుగోలు చేయాలంటూ ఆదిత్యనాథ్ ప్రోత్సహిస్తున్నట్లు కేటుగాళ్లు ఈ విడియోను సృష్టించారు. ఓ న్యూస్ ఛానల్ క్లిప్‌లో ఆయన మాట్లాడుతున్నట్లుగా ఉంది.




హజ్రత్‌సింగ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నకిలీ విడియోలు వైరల్‌గా మారిన విషయం విదితమే. వారు బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్నట్లు మార్ఫింగ్ చేశారు. తీవ్ర ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులను కేంద్రం ఆదేశించింది.


# ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకు కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** సార్వత్రిక ఎన్నికలకు ముం దు ఎన్నికల కమిషనర్ల నియామకం కొత్త వివా దానికి తెరలేపింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కమిటీ వీరిని ఎంపిక చేయనుంది. అయితే దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023లో నాటి తీర్పును అను సరించి ఈ నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సం ఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాం గ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రక్రి యను సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత జయా ఠాకుర్ సుప్రీంకోర్టు పిటిష్ దాఖలు చేశారు. ఈసీల నియామకాలపై 2023 లో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి తాజాగా నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెం టులో చట్టం చేసేవరకు, ప్రధానమంత్రి నేతృ త్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కలిసి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే గతేడాది డిసెంబరులో కేంద్రం దీనిపై కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. ఎంపిక కమి టీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్ర మంత్రిని చేర్చింది. ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎంపిక కమిటీలో కేం ద్రానికి ఎక్కువ అధికారం ఉంటే, ఈసీ స్వతం త్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆరోపించాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై ఏప్రిల్‌లో విచారణ జరగనుంది.

# ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు భేష్



ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం తీసి పంపించిన భూమి



**శ్రీహరికోట (తడ), మార్చి 11**

**ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత నెల 17న ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు ప్రారంభించింది. ఈ శాటిలైట్‌లోని ఆన్‌బోర్డులో ఆధునిక ఇమేజర్, సౌండర్ పేలోడ్ల ద్వారా భూమి యొక్క అందం చిత్రీకరించబడింది. ఈ ఉపగ్రహంలోని అత్యంత సాంకేతిక ఉపకరణాలు అద్భుతంగా పనిచేస్తున్నట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా షార్ నుంచి ఈ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం అందిన మొట్టమొదటి డేటా భారతీయ శాస్త్రవేత్తలకు మిరియోలాజికల్ అధ్యయనాలు, వాతావరణ సూచనలతో పాటు వాతావరణ డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైన ఇన్‌పుట్‌గా ఉపయోగపడుతుందని ఇస్రో సోమవారం ఎక్స్‌లో పేర్కొంది. గతంలోను ఇన్‌శాట్ తరహా సమాచార, వాతావరణ అధ్య యనాలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఉపగ్రహాలు భూకేంద్రాలకు ఇప్పటికీ సమాచారం అందిస్తూనే ఉన్నాయి. అయితే సరికొత్త సాంకేతిక విప్లవం ఈ ఇన్‌శాట్ 3డిఎస్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అందడం మొదలుపెట్టింది.

**ముఖద్వారాల ప్రారంభం మళ్లీ వాయిదా:** శ్రీహరికోట సమీపంలో బంగాళాఖాతం, పులి కాట్ సరస్సులు కలిసేచోట డ్రెడ్జింగ్ పనులకు మరోసారి అంతరాయం ఏర్పడింది. మంగళ వారం పులికాట్ పూడిక తీత పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేస్తారని ప్రకటించి ఉన్నారు. ఇందుకు సంబంధించి తడ లో ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. అయితే సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు స్థానిక అధికారులకు సమా చారం అందింది.

# ప్రధాని మోడీ 'అరుణాచల్ పర్యటనపై చైనా అక్కసు!

**బీజింగ్,మార్చి 11:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. ఈ విషయమై భారత్‌తో దౌత్యపరంగా తమ నిరసనను తెలియజేసినట్లు సోమవారం వెల్లడించింది. 'జాంగ్‌నన్ ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు ..సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని డ్రాగన్ విదేశాంగ మంత్రి ప్రతినిధి వాంగ్‌వెన్‌బిన్ పేర్కొనడం గమనార్హం. అరుణాచల్‌ను చైనా 'జాంగనన్'గా పేర్కొంటోంది. జాంగ్‌నన్ ప్రాంతం చైనాలో భాగం. చట్ట విరుద్ధంగా ఏర్పాటుచేసిన అరుణాచల్‌ను మేం ఎన్నడూ గుర్తించలేదు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇరుదేశాల సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. జాంగ్‌నన్‌ను అభివృద్ధి చేసే హక్కు ఆ దేశానికి లేదు. ఇటువంటి చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత జటిలం చేస్తాయి.

# బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి ఎంపి రాహుల్ కాశ్వాన్

**జైపూర్, మార్చి 11:**రెండుసార్లు చురు నియోజ కవర్గంనుంచి ఎంపిగా గెలిచిన షెకావత్‌ప్రాంత జాట్ నాయకుడు యువ లోక్‌సభ సభ్యుడు రాహుల్ కాశ్వాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలో ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. 47 ఏళ్ల కాశ్వాన్ 2.94 లక్షల ఓట్ల మార్జిన్‌తో 2014ఎన్నికల్లో గెలిచారు. చురు లోక్‌సభ నియోజకవర్గం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ మెజార్టీని ఆయన సాధించారు. తనతండ్రి రామ్‌సింగ్ కస్వాన్ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో మరోసారిచురు నియోజకవర్గంనుంచే కాశ్వాన్ ఎన్నికయ్యారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రఫీక్ మాండేలియాపై సుమారు 3.34 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఢిల్లీనుంచి డిగ్రీ పొందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సేల్స్‌నుంచి డిప్లొమా కూడా తీసుకున్నారు. విద్యార్థి దశనుంచేక్రి యాశీలక రాజకీయాల్లో ఎక్కువ పాల్గొనే రాహుల్ సొంతంగా వ్యాపార సంస్థను నెలకొ ల్పారు. కశ్వాన్ పూర్వీకులు చురు జిల్లాలోని కల్రి గ్రామానికి వలసవచ్చారు. హర్యానాలోని భివాని జిల్లా మాతాని తహసీల్‌లో ఉంది. నీలు కాశ్వా న్‌ను 2000వ సంవత్సరంలో వివాహం చేసుకున్న రాహుల్‌కు ఇద్దరు కుమారులున్నారు. కాశ్వాన్ తాత దీప్‌చంద్ కాశ్వాన్ స్వాతంత్ర్య సమరయోధులు. తల్లి కమలా కాశ్వాన్‌కూడా సాదుల్‌పూర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. చురుజిల్లాలో ఆయనకు మంచి పలుకుబడి ఉంది. సీనియర్ బిజెపినేత మాజీ సీఎం వసుం ధరరాజేకు అత్యంత ఆప్తునిగా కొనసాగారు. రాజస్థాన్‌లో 15శాతం వాటాతో ఉన్న పవర్‌ఫుల్ జాట్ తెగకు చెందిన నాయకుడిగా మంచి పేరుంది. రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేసిన కుట్రలను ఆయన తీవ్రంగా వ్యతిరే కించారు. బిజెపికి ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎంపి పదవికి కూడారాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో కశ్వాన్‌కు పార్టీఇ టికెట్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. పారాలింపిక్స్ నక్రీడాకారుడు దేవేంద్ర ఝఝూరియాకు చురు టికెట్ ఇస్తోంది. అందు వల్లనే కాశ్వాన్ వెంటనే రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.



భారతదేశం ప్రగతి యొక్క ప్రయాణం
సంపదవైపు నిరవధిక పురోగమనం
ఈ పురోగమనం అభివృద్ధిపథంలో చేరండి.
మీ పన్నులు మార్గం సుగమం చేస్తాయి.



చెల్లించండి
4వ మీ ముందస్తు పన్ను వాయిదా
15వ మార్చి, 2024





ముందస్తుపన్ను చెల్లించవలసిన పన్ను చెల్లింపుదారులు
ఏ మదింపుదారుడైనా, జీతం పొందే ఉద్యోగితో సహా ఆర్థిక సంవత్సరానికి ఎవరి పన్ను చెల్లింపు బాధ్యత పన్ను తీసివేత / సేకరణ మూలం వద్ద రూ. 10,000/- లేదా ఎక్కువ తగ్గింపుగా ఉంటుందో వారు
వ్యాపారం/వృత్తి నుండి ఆదాయం లేని నివాసిత సీనియర్ సిటిజన్ పన్ను చెల్లింపు బాధ్యత వుండదు.

చెల్లింపు యొక్క పద్ధతి
1961 ఆదాయం-పన్ను చట్టం యొక్క 44 AB సెక్షన్ క్రింద ఆడిటెడ్ అవసరమైన అకౌంట్లు వున్న మదింపుదారులందరూ మరియు అన్ని కార్పొరేట్‌లకు ఇ-చెల్లింపు
ఇ-చెల్లింపు ఇతర పన్ను చెల్లింపుదారులకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. ఎందుకంటే ఇది సరైన క్రెడిట్ నిర్ధారిస్తుంది

షెడ్యూల్

| గడువు తేది | మొత్తం |
| --- | --- |
| 15వ మార్చి, 2024న లేదా ముందు | చెల్లించవలసిన ముందస్తు పన్ను 100% |

ముందస్తు పన్ను చెల్లింపు యొక్క వాయిదా లేదా చెల్లించకపోవడం ఫలితంగా వడ్డీ యొక్క విధింపు వుంటుంది

cbc 15401/13/0023/2324

ఇ-బ్రోచర్ కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

ఆదాయపు పన్ను శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్
మరింత ఎక్కువ సమాచారానికి దయచేసి దర్శించండి: www.incometax.gov.in

మరింత సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి

@IncomeTaxIndia @IncomeTaxIndia.Official @incometaxindiaofficial @IncomeTaxIndia @Income Tax India Official

12-3pg6exHMNWJQE.qxd:12-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:58 AM Page 1



# విద్యుత్ ఛార్జీలు పెరగవు

## : ఎపి ఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి




విద్యుత్తు టారిఫ్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు వినియోగదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది.కరెంటు చార్జీలు పెంచేదిలేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు పెరుగుతాయనే ఆందోళన అవసరం లేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులపై అదనపు భారం పెరగకుండా కొత్త టారిప్‌ను రూపొందించడం జరిగిందని వివరించారు.విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ,. రైతు శిక్షణా కేంద్ర సభా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్తు టారిఫ్‌ను జస్టిస్ నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు.చట్టప్రకారం టారిప్ రూపకల్పన జరిగిందన్నారు.ఇంధన ధల అంచనాలకు,వాస్తవికతకు తేడా ఉంటుందన్నారు.అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్షిక ఆదాయం అవసరాల నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.56,573.03 కోట్లకు ప్రతిపాదనలు పంపగా రూ.56,501.81 కోట్లకు కమిషన్ ఆమోదం తెలిపిందన్నారు. వార్షిక ఆదాయం అంతరం నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.13,624,67కోట్లు ప్రతిపాదించగా రూ.15,299.18కోట్లకు కమీషన్ ఆమోదించిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ మూడు డిస్కమ్‌లకకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13,589,18కోట్లు సబ్సిడీ3 ఇవ్వ నుం దన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవ త్స రం రూ.3, 45 3. 96 కోట్లు ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుందన్నారు. రైల్వే ట్రాక్షన్‌కు మినహా మరే ఇతర వర్గానికి చార్జీల పెంపు లేదన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10,1355.22 కోట్లు రాయితీ పోలిస్తే వచ్చే ఆర్థిక సంవత్సరం మొత్తం 13,598.18 కోట్లు రాయితీ భారాన్ని భరించేందుకుఉ రాష్ట్ర ప్రభుత్వం ముందుకుఉ రావడంతో తద్వారా పంపిణీ సంస్థల ఆదాయలోటును పూడ్చుకోవడానికి, వినియోగదారులపై చార్జీలను పెంచాల్సిన అవసరాన్ని నివారించడంలో ప్రభుత్వం ఎంతగానో సహకరించిందన్నారు.

# రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో 1,134 కి.మీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం : ప్రధాని నరేంద్రమోడీ

### - వర్చువల్‌గా ఎపిలోని 35 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో 1,134 కి.మీటర్ల పొడవైన జాతీయ రహదారులను నిర్మిస్తున్నారు.35 ప్రాజెక్టులుగా వీటి నిర్మాణం చేపడుతున్నారు. ఈ రోడ్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు.వీటన్నింటిని ప్రధాని మోడీ హర్యానాలోని గురుగ్రామ్ నుంచి ప్రారంభించారు.ఏపీలో ప్రారంభించిన జాతీయరహదారుల ప్రాజెక్టులతో పాటు ఆయన రూ.1లక్ష కోట్లుకుపైగా వ్యయంతో 114 జాతీయ రహదారి ప్రాజెక్టులు ప్రారంభించారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో జాతీయ రోడ్డు రవాణ ,జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన జాతీయ రహదారుల నిర్మాణ సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు ఈ ప్రాజెక్ట్‌లకు సంబంధించి ప్రధానికి వివరణాత్మకం తెలిపారు.ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర ఆర్థిక పెరుగుదలకి.సమగ్రాభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయన్నారు.




ఎపిలో వర్చువల్‌గా ఏపీలోని 35 జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న ప్రధాని మోడీ

విజయవాడ ఈస్ట్‌బైపాస్., బోగాపురం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం వల్ల భారీ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రధానంగా ప్రయాణీకుల భద్రతతో పాటు సురక్షిత.వేగవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తున్నామన్నారు.తద్వారా ట్రాఫిక్ తగ్గడమేగాక సమయం,డబ్బు ఆదా అయి ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారుఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా నేడు ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 30శాతం ఏపీకి చెందినవే,.ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేలోని హరియాణా సెక్షన్(ఢిల్లీ- గూర్(గ్రామ్), ఏపీ దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారులను జాతికి ప్రధాని మోడీ అంకితం చేసారు. .2047 నాటికి వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ప్రపంచవ్యాప్తంగా 3వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలన్నదే తమ లక్ష్యమన్నారు.ఎంపీ సీఎం రమేష్. ఎంపీ వల్లభనేని శౌరి.కెఆర్ రామకృష్ణరాజు,మాజీ ఎంపీ డి.పురందేశ్వరి, రాష్ట్రరోడ్లు,.భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న,ఎన్‌హెచ్ఏఆర్ రీజినల్ ఆఫీసర్లు రాకేష్‌కుమార్,ఆర్అండ్‌హబి చీఫ్ ఇంజినీరింగ్ వి.రామచంద్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్ నీరజ్‌గుప్తా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరంతా కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసారు.

# పారిశ్రామిక ఉపాధి దిక్సూచిగా ఎపి

### - విశాఖ రాజధాని ఏర్పాటుతో మారనున్న రాష్ట్ర ముఖచిత్రం




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 11,ప్రభాతవార్త:** రానున్న ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక,ఉపాధి రంగాలకు దిక్సూచిగా నిలుస్తుందని ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన ఫ్రర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో సోమవారం వాయిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇన్ఫరే ్మషన్ టెక్నాలజీ అనే అంశంపై పరిశ్రమలు,ఉపాధి కల్పించే అధికారులకు అవగాహన సదస్సును విశ్వవిద్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ పారిశ్రామిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందుతుందని,మరో ఐదేళ్ళలో రాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందనా న్నరు.ఎల క్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్,ఐటి ఇండస్ట్రీ అభివృద్ధి జరుగుతుందని వివరించారు.ఏపి ఎన్ఆర్‌టి చైర్మన్ ఎస్.వెంకట్ మేడపాటి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాదీవెన,వసతి దీవెన,విదేశీ విద్యాదీవెన,ఏపి ఎ న్నార్టీ ద్వారా ఉచితంగా జిఆర్ఈ,టోఫెల్,ఐఈఎల్టీఎస్ కోచింగ్‌లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన్ఫరే ్మషన్ టెక్నాలజీ అకాడమి సీఈవో డాక ్టర్ డివి రామకోటిరెడ్డి మాటా ్లడుతూ మరో ఐదేళ్ళలో పారిశ్రామిక రాజధానిగా ఏపి గుర్తింపు పొందుతుందన్నారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్మోహనరెడ్డి విప్లవాత్మకమైన మారు ్పలు తీసుకొచ్చారని వెల్లడించారు.రాష్ట్రంలో ప్రతి ఏటా దాదాపు లక్షమంది విద్యార్థులు ఆయా కోర్సులు పూర్తి చేస్తున్నారని అందులో 60వేలమంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.ఏ విద్యార్థి కూడా నిరుదో ్యగిగా ఉండకూడదనే లక్ష్యంతో సీఎం రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.చెన్నై నుంచి హెచ్‌సిఎల్ ప్రతినిధిగా పాల్గొన్న వినోద్ మాట్లాడుతూ ఏపి ఐటిఏ,హెచ్‌సిఎల్‌లు సంయుక్తంగా డేటా ఇంజనీరింగ్,ఫుల్‌స్టాక్ జావా కోర్సుల్లో శిక్షణతోపాటు సర్టిఫికేట్ అందజేస్తామని వివరించారు.విజయవాడ హెచ్‌సిఎల్ ప్రతినిధి సిహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనికేషన్స్ సి ్కల్స్ మెరుగుపర్చుకోవాలని తద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ ్చని వివరించారు.టెక్ మహేంద్ర ప్రతినిధి వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్న్‌షిప్,సర్టిఫికేషన్,. వ్యాల్యూయాడెడ్ కోర్సుల ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.కార ్యక్రమంలో ఫిక్కిటి ఎడెక్స్ ఉపాధ్యక్షుడు మూర్తి నిరంజన్,వరి ్సటీ రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,డీన్ ఆచార్య ఈ శ్రీనివాసరెడ్డి,ఏపిటిపిఓ కన్సార్టియం సెక్రటరీ డాక్టర్ ఎన్వి సురేంద్రబాబు,ఐక్యూ ఏసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్,డాక్టర్ గోపీకృష్ణ, టిపిఓలు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు,ఉద్యోగులు సిబ్బంది,విద్యారు ్థలు పాల్గొన్నారు.

# కాకాణి చేష్టలు ఘోరం

### ఏ ఒక్క కేసులో నుంచి తప్పించుకోలేడు: మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు క్రైం, మార్చి 11, ప్రభాతవార్త** వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేష్టలు అడవి మృగాలకన్నా ఘోరంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించాడు. సోమవారం నగరంలోని నెల్లూరు జిల్లా కోర్టుకి కాకాణి సృష్టించిన నకిలీ డాక్యుమెంట్లపై సోమిరెడ్డి సివిల్ పరువు నష్టం దావాకు సంబంధించి ఆయన కోర్టుకు వచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి 2016 డిసెంబర్ 23న నాతోపాటు నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యికోట్ల ఆస్తులున్నాయని, నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి మీడియా ముందు పెట్టాడన్నాడు. నన్ను మానసికంగా, రాజకీయంగా, ఆరోగ్యపరంగా దెబ్బతీయాలనే కుట్రతోనే నకిలీ డాక్యుమెంట్లు, పాస్‌పోర్టులు, వీసాలు సృష్టించాడన్నాడు. ఈ కుట్రపై అప్పట్లోనే నేను క్రిమినల్ కేసు పెట్టడంతోపాటు సివిల్, క్రిమినల్, పరువునష్టం దావాలు వేశానని తెలిపాడు. సివిల్ పరువు నష్టం దావాలో ఇప్పుడు విచారణ మొదలై, డాక్యుమెంట్ల మార్కింగ్ చేశారన్నాడు. మళ్ళీ 15న మరికొన్ని డాక్యుమెంట్ల మార్కింగ్ జరగనుందని, 21వ తారీఖున విజయవాడలోని ప్రత్యేక కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసులోనూ విచారణ ప్రారంభం అవుతుందన్నాడు. క్రిమినల్ కేసుకు సంబంధించి హియరింగ్ కూడా త్వరలోనే మొదలు అవుతుందన్నాడు. మలేషియాలోని పలు బ్యాంకుల్లో నాకు నా కుటుంబానికి ఖాతాలు ఉన్నట్లు, నిలాయ్ సిటీలో 68ఎకరాల భూమి, కౌలాలంపూర్‌లో ప్లాటు, మలేషియాకి చెందిన ఇద్దరితో మాకు నగదు లావాదేవీలు జరిగినట్లు, బ్యాంకాక్‌లో పవర్ ప్రాజెక్టు ఉన్నట్లు, హాంకాంగ్, సింగపూర్‌లలోనూ ఆస్తులున్నట్లు కాకాణి నకిలీ పత్రాలు, స్టాంపులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు తయారు చేయించాడన్నాడు. 2014 ఎన్నికల సమయంలో విషపూరితమైన నకిలీ మద్యాన్ని పంచి ఏడుగురి ప్రాణాలని బలితీసుకున్నాడని సోమిరెడ్డి చెప్పాడు. అవే కాకుండా వావిలేటిపాడులో రూ.25కోట్లు విలువ చేసే దళితుల భూములను కబ్జా చేశాడని ఆయన తెలియచేశాడు. ఉదయగిరి నారాయణ మృతదేహం పోస్టుమార్టమ్ రిపోర్టుని మార్చిన ఘనుడన్నాడు. వెంకటాచలంలో ఇద్దరు ముస్లింలను చంపిన ఎస్పైని వెనుకొచ్చాడు. ఈ పాపాలన్నింటికి కాకాణి ఫలితం అనుభవించకతప్పదన్నాడు. ఇకపై ఆయన పాత ఇనుముకోసం కోర్టు ఆవరణలోకి దొంగలు రాకూడదని, కుక్కలు అరిచి వారితో పైళ్ళ దొంగతనం చేయించే పరిస్థితులు తీసుకురాకూడదని కోరుకుంటున్నానని చంద్రమోహన్‌రెడ్డి అన్నాడు. గోవర్ధన్‌రెడ్డి దుర్మార్గపు పనులకి శిక్ష అనుభవించక తప్పదన్నాడు. నేను పెట్టిన ఏ ఒక్క కేసులోనూ ఆయన తప్పించుకోలేడన్నాడు.



# రైతులను ఆదుకోవటంలో జగన్ సర్కార్ వైఫల్యం

### -టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ధ్వజం

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణను విస్మరించి, రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షానికి కారణమైన జగన్ సర్కార్, నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ఘోరంగావిఫలమైందని టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, వైకాపా ప్రభుత్వ అసమర్థత విధానాలతో రాష్ట్ర రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారని అన్నారు. కరువు మండలాల ప్రకటన, కేంద్ర ప్రభుత్వం నుంచి కరువుసాయం పొందటంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరించిందన్నారు. రాష్ట్రప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలతోరాష్ట్రంలో సుమారు 93.2 శాతం సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను జగన్ సర్కార్ పట్టించుకోనందునే రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షం నెలకొందని తెలిపారు.. ప్రకృతి విపత్తులు, కరువు వల్ల రాష్ట్ర రైతాంగం రూ. 80వేల కోట్లు పంట నష్టపోయిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ధాన్యం సేకరణలో వైకాపా దళారుల దోపిడీతో వరిరైతులు 5 ఏళ్లలో రూ.21వేల కోట్లు నష్టపోయారని చెప్పారు. విద్యుత్ సబ్సిడీ ధర పెంపుతో ఆక్వా రైతులు రూ.10వేల కోట్లు నష్టపోతే , సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లేక రైతాంగం రూ.10వేల కోట్లు నష్టపోయిందని అన్నారు. చంద్రబాబు పాలనలో ఖరీఫ్, రబీ సీజన్లలో కోటి 42 ఎకరాలు సాగైతే, జగనరెడ్డి హయాంలో 2023-24 రెండు సీజన్లలో కూడ కేవలం 30 లక్షల ఎకరాలు మాత్రమే సాగైందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం గడచిన 5 ఏళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు యాంత్రీకరణ పరికరాల కోసం రూ.65 కోట్లు ఖర్చుచేస్తే, జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.30వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసిందని కనకమేడల విమర్శించారు.

# లోకేష్ 'శంఖారావం' సభకు భద్రత కల్పించటంలో పోలీసులు విఫలం

### -డిజిపికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కళ్యాణదుర్గం, రాయదుర్గం శంఖారావం సభలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయటంలో పోలీసులు వైఫల్యమంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోమవారం డిజిపికి లేఖ రాశారు.. భద్రతా ఏర్పాట్లు కల్పించాలని పోలీసులను ముందుగానే కోరినా, కావాలనే విస్మరించారని పేర్కొన్నారు. సభకు విచ్చేసిన అశేష ప్రజానీకం తోసుకోవటంతో లోకేష్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది రాంబాబు గాయాలపాలయ్యారని తెలిపారు.. లోకేష్ యువగళం పాదయాత్రకు సైతం సరైన భద్రత కల్పించలేదని పేర్కొన్నారు.. కళ్యాణదుర్గం, రాయదుర్గం సభా ప్రాంగణాలకు సమీపంలోఒక్క పోలీసులు అధికారి కూడా కన్పించపోవటం ఆశ్చర్యం కల్గిస్తోందని తెలపారు. భద్రతా లోపాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు గతంలోఇచ్చినా పోలీసు అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడటం లేదన్నారు.. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించపోవటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలోనైనా తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# బిజెపి, టిడిపి, జనసేన పొత్తు ఎపిలో ఘన విజయం సాధిస్తాం

### కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్



పవన్ కళ్యాణ్.,గజేంద్ర షెకావత్

**విజయవాడ.మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపీ టీడీపీ జనసేన పోత్తుకు ఎట్టి పరిస్థితుల్లో ఘన విజయం సాధిస్తామముపి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ స్పష్టం చేసారు.ఏపీలె ఇంత రాక్షసత్వంతో కూడిన పరిపాలన సాగిందపి ఉహించలేదన్నారు విజయవాడలో ఆయనను జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు.ఇతరశాలు షెకావత్‌కు పవన్ కల్యాణ్ వివరించారు.మహాకూటమిలో అభ్యర్దుల ఎంపిక నిమిత్తం ఆయన ఒక్కడికి వచ్చాచు.పార్టీ కీలక నేతల సమావేశం అనంతరం ఆయనను పవన్ కలిసారు.పోత్తులో జనసేనకు 24 ఎంఎల్‌ఏలు,బీజెపి ఆరు ఎంపీ సీట్లు కేటాయించినట్లు ప్రచారం జరుగుతంది.తాము బిజెపి కలిసి వున్న తాము 30సీట్లు 10 అసెంబీ సీట్లు పోటీ చేసారు . మహాకూటమి పోత్తు ఏపీలో వైకాంగ్రెస్ గెలవదన్నాదన్న దీమాతో బిజెపి కూటమి ఉంది.పొత్తులో టీడీపీ బిజెపి- జనసేనను ఒక కూటమిగా పరిగణించి అడుగులు ముందుకు వేస్తోంది.ఈ క్రమంలో టీడీపీ జనసేనకు మూడు పార్లమెంటు సీట్లు కేటాయించినా బిజెపి,జనసేనను ఒక్కటి పరిగణించి కేవలం రెండు సీట్లు కేటాయించింది.ప్రస్తుతం చంద్రబాబు నివాసగృహంలో టీడీపీ.జనసేన- బిజెపికి కేటాయించే సీట్లపై అధ్యయనం చేస్తోంది.ఈ సమావేశంలో చంద్రబాబు.పవన్ కల్యాణ్,నాదెండ్ల మనోహార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జగన్ వివక్షకు తెరపడుతుంది - దగ్గుపాటి పురందేశ్వని జగన్ బీసీ.ఎస్టీ,ఎస్సీ,మైనారిటీలకు.,మహిళల సంక్షేమానికి న్యాయం పేరుతో నిజమైన ఇతర సామాజిక వర్గాలకు సంక్షేమం అందించలేదని బిజెపి దగ్గుబాటు పురందేశ్వరి ఆరోరించారు.పథరాల లోపాలను గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.జగప్ మోసగాడన్నారు.రాష్ట్రంలో బిజెపి ఆధ్వర్యంలో మహాకూటమి దెబ్బకు వైకాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుని పోతుంది,కూటమిలో ఎవ్వరికి ఎన్ని సీట్లు అనే అంశంపై క్లారిటీ ఈ రోజు వచ్చే అవకాశం ఉందన్నారు. దేశంలోను,రాష్ట్రంలోను బిజెపి కూటమిదే విజయమన్నారు.

# బిజెపిలో అంతర్గతపోరు

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారతీయ జనతా పార్టీ టీడీపీ.జనసేన పోత్తుపై బిజెపిలో అంతర్గతపోరు సాగుతుంది.జనసేనతో కలిసి బీజెపీ టీడీపీ పొత్తులో భాగంగా కొత్త సమీకరణలు వెలుగు చేసాయిజ రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు అడిగిన బిజెపి,చివరికి జనసేనతో కలిపి అన్నట్లుగా 30అసెంబ్లీ స్దానాలకు.10 లోక్ సభ స్దానాలకు పోటీ చేయాలని నిర్ణయించుకుంది.ఇప్పటి వరకు బిజెపి అభ్యర్దులకు సంబంధించి లీకైన పేర్లు దగ్గుబాటు పురందేశ్వరి.కిరణ్‌కుమార్,సుజనా చౌదరి.సీఎం రమేష్‌తో సహా టీడీపీ వలసవాదేలకు అభ్యర్దిత్వాలు ఇస్తున్నటున లీకులు వచ్చాయి ఈ సీట్లును గమనించినప్పుడు దశాబ్దాలు పార్టీ అంకిత భావంతో పనిచేసిన సోము వీర్రాజు,జీవీఎల్ నరసింహారావుకు సీటు దకే అవకాశాలు కన్పించడం లేదు.అమిత్‌షాను రాళ్ళకొట్టించిన ఘపత చంద్రబాబుకు ఉంటే,అందుకు స్కెచ్ వేసిన వ్యక్తి బిజెపిలో చేర్చుకోవడం తప్పయితే ఎంపీ సీటు ప్రాధానత్యను ఇవ్వడాన్ని వారు తప్పుపడుతున్నారు.యురేనియం గనుల ద్వారా పదుగురి ప్రాణాలని ప్రయత్నించి.సీబీఐ నిందితుడైన ఓ నేతకు విజయవాడ వంటీ సీటు ఇవ్వడం దారుణమని వారు వాపోతున్నారు.ఏపీలో బిజెపి ప్రత్యమ్నయ రాజకీయ శక్తి అవుతుందిపి చెబుతున్నా చంద్రబాబుతో కలడడమేమిటపి వాదిస్తున్నారు.కుటుంబ పాలన కోసం పురందేశ్వరి బిజెపి చంద్రబాబుకు తాకట్టుపెట్గిందంటున్నారు.పురందేశ్వరి, చంద్రబాబుతో కలిసి ఒక సామాజిక వర్గ ప్రయోజనాలకు ప్రయత్నించిందని వారు ఆరోపిస్తున్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్లుకు ఉపయోగపడేలా హెల్త్ కార్డ్స్ ఉండాలి

### నేటికి పూర్తి స్థాయిలో అమలు కాని ఎంప్లాయిస్ హెల్త్ స్కీం

### అవస్థలు పడుతున్న ఉద్యోగులు, పెన్షనర్లు చికిత్సలు అందాలంటే నెట్‌వర్క్ ఆసుపత్రులకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి

### ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**సచివాలయం. మార్చి 11. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లో ఎం ప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా చికిత్సలు పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షనర్లు నెల వారి చందా చెల్లిస్తున్నప్పటికీ పూర్తి స్దాయిలో వైద్య సేవలు అందక ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఎం ప్లాయిస్ హెల్త్ కార్డ్ మీద సీఈఓతో జరిగిన సమావేశంలో బొప్పరాజు మాట్లాడుతూ ఎం ప్లాయిస్ హెల్త్ స్కీంలో ఉన్న అనేక సమస్యలపై మంత్రి వర్గ ఉప సంఘం, ఉన్నతాధికారుల దృష్టికి అనేక పర్యాయాలు తీసుకెళ్లిన్పటికి ఎలాంటి ప్రయోజనం లేదని, ఇప్పటికైనా ఇ.హెచ్.యస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు ఇ.హెచ్.యస్ సీ ్కమ్‌కు సొంత డబ్బులు చెల్లిస్తున్నటికీ నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా పూర్తి స్దాయిలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు వైద్య సేవలు అందక పోవడానికి ప్రధాన కారణం నెట్ వర్కు ఆసుపత్రులకు ప్రతి నెల చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదన్నారు. అంతేకాకుండా అత్యవసర పరిస్దితులు, ప్రమాదాలు జరిగిప్పుడు కూడా ఉద్యోగులకు సకాలంలో వైద్య సౌకర్యాలు అందక ఇంబంది పడే పరిస్దితులు ఉన్నాయన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు అవసరమైతే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి సంవత్సర ం నెట్‌వర్కు ఆసుపత్రులతో సమావేశాలు నిర్వహించి టారిఫ్‌లను మార్చుకొనేలా ఒప్పందాలు చేసుకొని ఉద్యోగులు, పెన్షనర్లుకు సరైన వైద్య సౌకర్యాలను క్యాష్ లెస్ పద్దతిలో అందేలా చూడాలని కోరారు.

# రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవారెడ్డిని బదిలీ చేయండి

### -కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.వాసుదేవారెడ్డిని బదిలీ చేయాలని పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.. ఎపిలో మద్యం ఉత్పత్తి చేస్తున్న డిస్టిలరీలు ఎక్కువ శాతం అధికార పార్టీ నాయకుల ఆధీనంలో ఉన్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. మద్యం ఉత్పత్తి నఉంచి అమ్మకాలు వరకు మొత్తం ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనడుస్తోందని తెలపిఆరు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటర్లకు లిక్కర్ పంపిణీ చేసేందుకు అధికార పార్టీ వైకాపా నాయకులు ఇప్పటికే పెద్దఎత్తున స్టాక్ పెట్టుకున్నారని తెలపిఆరు.. అందుకు ఎపి బేవరేజెస్ కార్పొరేషన్, ఎక్సయిజ్ శాఖ, పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోందని తెలిపారు.. ప్రభుత్వ అవుట్‌లెట్లలో లిక్కర్ అమ్మకాలు చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం వెఎస్సార్సీకి చెందిన కార్యకర్తలే అని అన్నారు. వైకాపా పార్టీ సమావేశాలకు ప్రజలను ప్రలోభ పెట్టి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే లిక్కర్ పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఐఆర్‌టిఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డికి రాష్ట్రంలోని అధికార పార్టీ లిక్కర్ మాఫియాతో దగ్గర సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# కొలిక్కిరాని టిడిపితో బిజెపి సీట్ల పంచాయితీ

### - వాళ్లకు వద్దు.. వీళ్లకు వద్దు అని ఫిర్యాదుల పరంపర

### - మార్చి 14, 15 తేదీల్లో ఫైనల్‌గా ఖరారయ్యే అవకాశం

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి భారతీయ జనతా పార్టీతో ఎట్టకేలకు పొత్తు ఖరారైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మూడు పార్టీలు ఏప స్థానాలు భారతీయ జనతాపార్టీకి వదలాలి, ఆయా స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్న విషయం సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు వైజయంతి పాండెలు బిజెపి తరుపున సోమవారం విజయవాడకు వచ్చి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసం ఉన్న ఉండవల్లికి వచ్చి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అంతకు ముందు బిజెపి రాష్ట్ర నాయకులతో కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమాలోచనలు చేశారు. టిడిపి, జనసేనతో బిజెపి నేతలు చేసిన చర్చలు ఒక మేర సత్ఫలితాలు ఇచ్చినా పూర్తి స్థాయిలో కొలిక్కి రాలేదని సమాచారం. మంగళవారం కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాండె విజయవాడలోనే ఉండి ఆంధ్రప్రదేశ్ బిజెపి నాయకులతోనూ అభ్యర్థులతోనూ పూర్తిస్థాయిలో సమాలోచనలు చేయనున్నట్లు అందులో భాగంగా టిడిపి, జనసేన అభిప్రాయాలను కూడా వారికి చెప్పనున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల 14వ తేదిన బిజెపి పార్లమెంటరీ కమిటీ సమావేశం ఉందని ఆ సమావేశంలోనే బిజెపి తరుపున ఏప లోక్ సభ, ఏప అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బరిలో దింపాలన్నది ఖరారవుతుందని పార్లమెంటరీ కమిటీ సమావేశం జరగకముందే ఏదీ ఖరారయ్యే కాదని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన కూటమి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో కొందరిలో సంతోషం ఉన్నా, కొందరిలో ఇబ్బందిపడేవారు కూడా ఉన్నారు. తమ సీట్లకు ఎసరు పెడతారేమోనని తెలుగుదేశం నాయకుల్లో అంతర్మదనం కొనసాగుతోంది. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రస్తుతం బిజెపిలో ఉన్న రాష్ట్ర నాయకులకు టికెట్లు ఇవ్వవద్దని కొందరు బిజెపి నాయకులు పార్టీ అధిష్టాన వర్గానికి గతంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సీఎం రమేష్, సుజనా చౌదరి లాంటి ముఖ్య నేతలకు టికెట్లు ఇవ్వవద్దని అప్పట్లో పార్టీలో మొదటి నుంచి ఉన్న కొందరు బిజెపి నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. సోమవారం విజయవాడలో అంతర్గతంగా జరిగిన చర్చల్లో సోము వీర్రాజు, జెవిఎల్, సూర్యనారాయణరాజు లాంటి బిజెపి ముఖ్య నాయకులకు ప్రస్తుతం టికెట్లు ఇవ్వవద్దని వారికి గతంలో వైసీపీ వారితో సంబంధాలు ఉన్నాయని కొందరు టిడిపి నేతలు బిజెపి ముఖ్యులకు ఫిర్యాదులు చేసినట్లు తాజా సమాచారం. విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థలు పార్టీ ముఖ్యులకు దృష్టికి తీసుకుపోవడంతో స్థానాలు కుదిరినా, వాటితోపాటు అభ్యర్థుల ఎంపిక మరికొంత జాప్యం జరిగే అవకాశం కనిపిస్తోంది.

12-3pg7exHMNWJQE.qxd:12-3pg7exHMNWJQE.qxd 01/01/01 8:02 AM Page 1



# అంగరంగ వైభవంగా శ్రీముఖలింగేశ్వర చక్రతీర్థ స్నానాలు

**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), మార్చి 11 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో సోమవారం చక్రతీర్థ స్థాన ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 12.2 నిమిషాలకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ పార్వతీ పరమేశ్వరులను బయటకు తెచ్చారు. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, జిల్లా ఎస్పీ రాధిక, టెక్కలి డిఎస్పీ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను నంది వాహనంపై ఆసీనులను చేసి, వంశధార నది వద్దకు ఊరేగింపుగా తెచ్చారు. అక్కడ ఎల్ఎల్‌పేట మండలం మిరియాబిల్లి గ్రామస్తులు స్వామికి స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పందిరిలో ప్రత్యేకపూజలు చేశారు. వంశధార నది తీరం భక్తజన సంద్రమైంది. పుణ్య జలాలలో స్నానం ఆచరించి భక్తి లోకం పులకరించింది. దారులన్నీ స్వామి వైపే సాగాయి. తర్వాత చక్రతీర్థ స్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పోలీస్ బందోబస్తు నడుమ వంశధార నదికి అర్చిక స్వాములు తీసుకొచ్చారు. ఈ మహత్తర వైభవాన్ని కనులారా తిలకించేందుకు వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. గంటల తరబడి స్వామివారిని దర్శించుటకు క్యూలైన్లఓ దారి పొడవునా కిటకిటలాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రాధిక చర్యలు తీసుకున్నారు. ఉత్సవ మూర్తులను ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకరరావు, వెంకటాచలం పట్టుకోగా ఈఓ ప్రభాకరరావు, సర్పంచ్ తమన్నగారు సతీష్ ఆలయ కమిటీ చైర్మన్ బసవ వెంకటరమణమూర్తి, జనార్ధన, పూజారులు, సిఐ ప్రసాదరావు, స్థానిక ఎస్సై మధుసూదనరావు ఆధ్వర్యంలో నంది వాహనంపై తెచ్చారు. సాయి భజన మండలి, సీఎంఆర్ కంపెనీ వారు జిఎన్ గోల్డ్ షాపు వారు భక్తులకు మజ్జిగ, త్రాగునీరు ప్యాకెట్లు అందజేశారు. దేవదాయ, రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు భక్తులకు



ఎటువంటి ఆటంకాలు కలగకుండా కృషి చేశారు. ముందుగా రెవెన్యూ శాఖ డీటీ శ్రీనివాసరావు స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయను కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీఓ దామోదరరావు, ఆర్ఐ సతీష్, సిబ్బంది ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ వెంకటేశ్వరరావు, చైతన్య పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఉచిత వైద్య సేవలను అచ్యుతాపురం పిహెచ్ వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్న, ఈఓ బి.ఎం.నాయుడు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. అదే విధంగా సోంపేట ఈఓ బి.రామారావు, పాటపత్నం ఈఓ వాసుదేవరావు, ఎక్స్ ఈఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరులో బయటపడ్డ పురాతన విగ్రహాలు

**-ఆలయ పునర్నిర్మాణ పనులలో బయటపడ్డ వరదరాజస్వామి,శ్రీదేవి,భూదేవి విగ్రహాలు -ఆలయం కింద మరో ఆలయం గుర్తింపు**

**పలమనేరు,మార్చి 11,ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలోని కూర్మాయి గ్రామంలో శ్రీవరదరాజస్వామి ఆలయంలో ఆదివారం కొన్ని వేల సంవత్సరాల పురాతన విగ్రహాలు బయటపడ్డాయి. ఎంతో ప్రాచీన ఆలయం పునర్నిర్మాణ క్రమంలో ఆలయంలో చేపటిన్న పనులలో ఆలయం క్రింది భాగంలో మరో ఆలయం అందులో సుమారు 2 వేల సంవత్సరాల క్రితం నాటి విగ్రహాలు బయటపడ్డాయి.మండలంలోని కూర్మాయి వరదరాజస్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనది.ఈ ఆలయంలో 1952 నుండి 1962 మధ్య కాలంలో వరదరాజస్వామి విగ్రహం ఉన్న గర్భగుడిలో పలు అభివృద్ధి పనులను చేపట్టారు.అప్పటి నుండి ఆలయంలో నెలకొన్న వరదరాజస్వామికి ఆలయ కమిటీ పూజలు నిర్వహిస్తున్నారు. డా.ఆదినారాయణ పి.హెచ్‌డి చేసే క్రమంలో ఈ ఆలయంపై పలురకాల పరిశోధనలు చేసి 2005న గంగవరం మండలంలోని కీలపట్ల ఆలయం,కూర్మాయి ఆలయం,యాదమరి ఆలయాల చరిత్రలపై పుస్తకాన్ని రూపొందించారు.కూర్మాయి ఆలయ ధర్మకర్తల అధ్యక్షతన ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.ఈ క్రమంలో ప్రభుత్వం ఆలయ పునర్నిర్మాణానికై కోటి రూపాయలను కేటాయించారు.దీంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఆలయంలోని వరదరాజస్వామి విగ్రహాని గర్భగుడి నుండి ఆలయంలోని మరో ప్రాంతంలో ప్రతిష్టించి గర్భగుడిలో నిర్మాణ పనులను చేపట్టారు.ఈ క్రమంలో ఆదివారం ఆలయం గర్భగుడి వద్ద ఉన్న మట్టిని తొలగించే క్రమంలో వరదరాజస్వామి,శ్రీదేవి,భూదేవి విగ్రహాలతో పాటు పలు పూజాకైంకర్యాలకు ఉపయోగించే వస్తువులు బయటపడ్డాయి. దీంతో ఆలయ నిర్వాహకులు ఆ విగ్రహాలను తీసి భద్రపరచి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.దీంతో తహసీల్దార్ రంగనాయకులు ఆలయానికి చేరుకుని విగ్రహాలను పరిశీలించి అధికారులకు సమాచారం అందించి ఆలయానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నో వేల నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయం అందులో ప్రస్తుత ఆలయం నుండి సుమారు 10 అడుగుల లోపల విగ్రహాలు ఆ ప్రాంతంలో పురాతన ఆలయ నిర్మాణాలు గుర్తించడంతో పురాతన రాతిశిలాఫలకాలు బయటపడడంతో గ్రామస్తులు ఆలయంపై పూర్తి స్థాయి పరిశోధనలు చేసి ఆలయం చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

## హైకోర్టులో మాజీ ఎంపి కొత్తపల్లి గీతకు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** అరకు మాజీ ఎంపీ కొత్తపలత్లి గీతకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. అవినీతి కేసులో ఆమెకు సిబిఐ కోర్టు గతంలో ఐదేళ్ల శిక్ష విధించగా ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో సిబిఐ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి అనుమతించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసి రుణం పొందారనే కేసులో సిబిఐ కోర్టు గీత.ఆమె భర్తతో పాటు మరో ఇద్దరికి సెప్టెంబర్ 13, 2022లో ఐదేళ్ల శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కొత్తపల్లి గీత పోటీ చేయనున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సిబిఐ కోర్టు తీర్పు వల్ల పోటీకి అనర్హులయ్యే అవకాశం ఉందని వాదించారు. విచారణ అనంతరం ధర్మాసనం స్టే విధించి... లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించింది. కాగా, కొత్తపల్లి గీ అరకు నియోజకవర్గం నుంచి 2014లో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచారు.

## ఏప్రిల్ 8 నుంచి 18 వరకు ఎస్ఎ-2 పరీక్షలు

**23న ఫలితాల ప్రకటన..**

**24 నుంచి వేసవి సెలవులు**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలను ఏప్రిల్ 8 నుంచి ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 18 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్ సోమవారం పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేశారు. 7వ తరగతి వరకు ఉదయం పూట పరీక్షలను నిర్వహించాలని.. 8, 9 తరగతుల వారికి మధ్యాహ్నం పరీక్షలను నిర్వహించనున్నారు. 18 వరకు పరీక్షలను నిర్వహించిన అనంతరం 22 వరకు జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగిస్తారు. ఏప్రిల్ 23న పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసి ఫలితాలను ప్రకటించనున్నారు. అనంతరం ఏప్రిల్ 24 నుంచి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి.

## టి-శాట్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్కిల్ అకాడమిక్ అండ్ ట్రైనింగ్ టి-శాట్‌నెట్ వర్క్ ఛానళ్ళ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రముఖ పాత్రికేయుడు బోదనపల్లి వేణు గోపాల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ ఐటి శాఖ అదనపు కార్యదర్శి కిరణ్‌కుమార్ ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో చానల్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బోదనపల్లి వేణు గోపాల్ మాట్లాడుతూ చానళ్ళను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు.టిసాట్‌ను విస్తరించడం జరుగుతందని ఆయన తెలి పారు. రైతులు, వ్యవసాయం, గ్రామీణ, వైద్యం సంబంధించిన అంశాలలో ప్రజలకు చైతన్యం పెంచేలా చేస్తామని ఆయన తెలిపారు.

## నకిలీ పాస్‌పోర్టుల స్కాంలో ముగ్గురు పోలీసులుసహా నలుగురి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** హైదరాబాద్, బోధన్ కేంద్రంగా వెలుగు చూసిన నకిలీ పాస్‌పోర్టు స్కాంలో మరో నలుగురిని సిఐడి అధికారులు సోమ వారం అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు పోలీసు అధికారులున్నారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 22కు చేరింది. రెండు నెలల క్రితం వెలుగు చూసిన ఈ స్కాం వల్ల శ్రీలంకతో పాటు బంగ్లాదేశ్‌కు చెం దిన పలువురు భారత పౌరులుగా చలామణి అయి విదేశాలకు భారత పాస్‌పోర్టులతో ఉడాయించడం తెలిసిందే. ఈ స్కాంలో నకిలీ పాస్‌పోర్టులు పొందిన వారితో పాటు వీరికి సహకరిం చిన బ్రోకర్లను అరెస్టు చేయడం విదితమే. చెన్నై, బెంగళూరులలో దళారులు పట్టుబడిన క్రమంలో ఈ స్కాం రట్టయ్యింది. కాగా ఈ స్కాం తెలంగాణలోని హైదరాబాద్, బోధన్ కేంద్రంగా కొనసాగినట్లు సిఐడి విచారణలో తేలింది. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు 18 మంది అరె స్టయ్యారు. తాజాగా ఈ కేసులో నగరంలోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన కొప్పిశెట్టి కల్యాణ్ అనే వ్యక్తితో పాటు మారెడ్‌పల్లి ట్రాఫిక్ విభాగం ఏఎస్ఐ తిప్పన్న, పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ నజీర్ పాషా, హాకా భవన్‌లోని షీ బృందాల విభాగం ఏఎస్ఐ గుంటూరు వెంకటేశ్వర్లు అరెస్టయ్యారు. వీరిని నాలుగు రోజులుగా వి చారించిన సిఐడి అధికారులు సోమవారం నాడు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి న్యాయస్థానం ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఈ స్కాంలో మొత్తం 125 మంది నకిలీ పాస్‌పోర్టులు పొందినట్లు సిఐడి గుర్తించింది. ఇందులో 95 మంది శ్రీలంక పౌరులుండగా మిగతా 30 మంది ఇతరులున్నారు. వీరి పాస్‌పోర్టులు అక్రమమని తేలడంతో దీనిపై పాస్‌పోర్టు విభాగానికి ఫిర్యాదు చేశారు. తప్పుడు పద్ధతులతో నకిలీ పాస్‌పోర్టులు పొంది విదేశాలకు ఉడాయించిన వారిని అరెస్టు చేసేందుకు ఆయా దేశాలలోని రాయబార కార్యాలయాలకు సమాచారం అందించి లుకవుట్ నోటీసులు జారీ చేశారు. సిఐడి అదనపు డిజి శిఖా గోయల్ ఈ కేసును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## ఎసిబికి పట్టుబడిన టాక్స్ ఇన్‌స్పెక్టర్

**ఓనర్‌షిప్ మార్పునకు రూ. 8 వేలు డిమాండ్**



ఎసిబికి పట్టుబడిన రాధాకృష్ణ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 11, ప్రభాతవార్త:** లంచం తీసుకుంటుండగా ఓ జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్స్పెక్టర్‌ని రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్లాట్ ఓనర్‌షిప్ మార్పు చేసేందుకు రూ.8వేల లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో సరూర్‌నగర్ సర్కిల్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణను ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. లింగోజిగూడకు చెందిన టి.శ్రీధర్ తన ఇంటి యాజమాన్య మార్పు సంబంధించి టాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణను సంప్రదించాడు. యాజమాన్య మార్పు చేయడం కోసం రాధాకృష్ణ డబ్బులు డిమాండ్ చేయడంతో శ్రీధర్ వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించి వివరాలను వెల్లడించారు. శ్రీధర్ చెప్పిన వివరాలను తెలుసుకున్న ఏసీబీ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఏసీబీ అధికారుల ప్రణాళిక ప్రకారం సోమవారం రాధాకృష్ణకు కార్యాలయంలో రూ.8వేల నగదు అప్పగించగా అక్కడికి చేరుకున్న ఏసీబీ అధికారులు వెంటనే రాదాకృష్ణను అరెస్ట్ చేశారు. నిందితుడు రాధాకృష్ణను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రబుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వివేకా హత్య కేసు.. శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు సోమవారం నాడు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల రూపాయల పూచీకత్తుతో కూడిన బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ప్రతీ సోమవారం ఈ కేసును విచారిస్తున్న పోలీసుల ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. సిబిఐ కోర్టులో ట్రయల్ జరిగేటపుడు ఎపిలో వుండకూడదని హైకోర్టు పేర్కొంది. పాస్ పోర్టు ను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. 2021 సెప్టెంబర్ 17వ తేదీన శివశంకర్ రెడ్డి అరెస్టవడం తెలిసిందే. శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరవడంతో ఆ యన సోమవారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలై పులివెందులకు వెళ్లారు.

## కెటిఆర్.. నోటి కొచ్చినట్లు మాట్లాడకు

**ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, వెడ్మబొజ్జపటేల్**

**హైదరాబాద్,మార్చి 11,ప్రభాతవార్త:** బిడ్డా కెటిఆర్ మా ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడుతావా నీకు మా రేవంత్‌రెడ్డిపై విమర్శచేసే స్థాయి ఉందా అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జ పటేల్ నిలదీశారు. సోమవారం శాసనసభ కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ముసుగులో ఇచ్చిన హామిలు నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారు అని ఎమ్మెల్యేలు విమర్శించారు. రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజల్లో ఆధరణ చూసి ఓర్వలేకపోతున్నారని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎష్ నామరూపాలు లేకుండా పోతుంది అని వారు అన్నారు.

# ఎపిలో వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు

**- అభ్యర్థుల ఎంపికలో షర్మిలరెడ్డి బిజీ బిజీ**

**- 14, 15 తేదీల్లో వామపక్షాలతో చర్చలకు సన్నాహాలు**

**- షర్మిల, రఘువీరారెడ్డి బరిలో లేనట్లేనా?**

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ వైఎస్.షర్మిలరెడ్డి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు సన్నాహాలు చేస్తోంది. గత కొద్ది రోజులుగా తమకు టికెట్ కావాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో వేర్వేరుగా మాట్లాడినట్లు సమాచారం. అభ్యర్థులు అభ్యర్థులతో ముఖాముఖిగా మాట్లాడి తీసుకున్న సమాచారంతోపాటు ఆదివారం రోజు అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలతో వేర్వేరుగా ఫోన్‌లో వైఎస్.షర్మిలరెడ్డి సంప్రదించి ఏ నియోజకవర్గానికి ఏ అభ్యర్థి అయితే బాగుంటుంది వారి బాలా బలాలు, ఆర్థిక పరిస్థితులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పిసిసి అధ్యక్షులు షర్మిల కొన్ని పేర్లు చె ప్పి వీరైతే ఎలా ఉంటుందని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ విధంగా వచ్చిన సమాచారంతో ఇప్పటికి ఉన్న పరిస్థితుల ప్రకారం ఏ స్థానానికి ఎవరైతే బాగుంటుందనేది ప్రాథమికంగా ఒక జాబితాను షర్మిల తయారు చేసుకుందని తెలుస్తోంది. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కాంగ్రెస్ హవాలో తమదైన శైలిలో పనిచేసిన నేతలు, మాజీ ఎంపిలు, మాజీ మంత్రులు, మాజీ రాజ్య సభ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో ఇప్పటికీ ఉన్నారు. రాబోయే ఎ న్నికల్లో అభ్యర్థుల ఎంపిక సంబంధించి వైఎస్ షరిర్మల ప్రత్యేకంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోను, అభ్యర్థుల తోనూ మాట్లాడింది కానీ ఆయా జిల్లాల్లో సీనియర్ నేతలు అభిప్రాయాన్ని ఇప్పటికీ ఇప్పటి వరకు తీసుకోలేదని రాబోయే రోజుల్లో తీసుకుంటుందా లేదా అన్నది తెలియటం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాకి సంబంధించి మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి శైలజానాథ్ సింగనమల స్థానం నుంచి బరిలో దిగే అవకాశ్ణ ఉంది. మాజీ ఎమ్మెల్యేంసుధాకర్ మడకశిర ఎస్సీ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి రాబోయే ఎన్నికల్లో బరిలో దిగేందుకు ఆసక్తి కనపరచడం లేదని కాంగ్రెస్ వర్గాల ద్వారా సమాచారం. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం ను ంచి రఘువీరారెడ్డి పోటీ చేయాలని ఆ ప్రాంత కాంగ్రెస్ అభిమానులు, నాయకులు గత క ఒన్ని నెలలుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. వయస్సు దృష్ట్యా ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేసేంఉదకు రవిరెడ్డి ఆసక్తి చూపలేదని సమాచారం. ఇదేవిధంగా పసిసి చీఫ్‌గా ఉన్న వైఎస్ షర్మిలరెడ్డి రాష్ట్రంలో ఏ స్థానం నుంచి పోటీ చేస్తారనేది కూడా సస్పెన్స్‌గా ఉంది. అసలు షర్మిల పోటీ చేస్తారా లేదా అన్నది కూడా మనసులో మాట కూడా బయటికి రావడం లేదని కాంగ్రెస్ ముఖ్య నేతలు కూడా అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. తాజా సమాచారం బట్టి కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలో స్టార్ కాంపైనర్‌లు పిసిసి చీఫ్ షర్మిలరెడ్డి, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, రాష్ట్రంలో పర్యటించి కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఆంధ్ర ప్రదేశ్‌కు సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నందున ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఇతర నేతలు సహకారం తీసుకొని కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ముఖ్యులు ఉన్నట్లు సమాచారం. ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా ఉన్నందున సిపిఐ, సిపిఎం నేతలతో ఈ నెల 18తేదీలోగా రెండు విడుతలుగా సమావేశాలు జరపాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇప్పటికే ఎంపి అభ్యర్థుల సంబంధజంచి ఒక ప్రతిపాదన మాజీ రాజ్య సభ సభ్యులు మధుసూధన్ మిశ్రా ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీకి పంపినట్లు, ఆ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారని, ఆ కమిటీ కూడా అన్ని పరిశీలించి కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి నివేదిస్తుందని సమాచారం. ఎంపి అభ్యర్థులతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఢిల్లీ సా థయిలోనే ఫైనల్ కావాలసి వస్తుంది. ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రయత్నాలు ఎవరికి లాభం ఎవరికి నష్టం అన్నది పక్కన పెడితే రాష్ట్రంలో కాంగ్రెస్ బలం అవుతుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# డిప్యూటీసిఎంకు అవమానంతో బయటపడిన కాంగ్రెస్ నిజస్వరూపం

**సిఎం రేవంత్‌రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి**

**బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా అవమానించారని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. భట్టిని అవమానించి కాంగ్రెస్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. ఇది యావత్ దళిత జాతిని అవమానించినట్టుగా బీఎస్‌పీ భావిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా ట్వీట్టర్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. నిత్యం ఇందిరామ్మ రాజ్యం, ప్రజాపాలన, 6 గ్యారంటీలు అంటూ ఊదరగొడుతున్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఏ పాపం చేశారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను అవమానించారని ప్రశ్నించారు.

తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. యాదాద్రి దేవాలయంలో పూజల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దంపతులతోపాటు సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలను గౌరవంగా ఎత్తయిన కుర్చీలపై కూర్చోబెట్టి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అవమానకరంగా తక్కువ ఎత్తయిన పీఠలపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పేద ప్రజలంటే గౌరవం లేదని విమర్శించారు. అధికార పర్యటనలో ప్రోటోకాల్ పాటించకుండా దళితులను అవమానించడం దారుణమన్నారు.

# మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



సోమవారం సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించినున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుంచి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్‌ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉన్న సీట్ల వరకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న మహిళలకు సరిపడా సీటింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బారికేడింగ్, ప్రత్యేక క్యూ లైనట్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజిపి రవిగుప్తా, అడిషనల్ డిజి అభిలాష బిస్త్, సిటీ పీలసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, మున్సిపల్ శాఖ డైరక్టర్ దివ్య. పంచాయతీరాజ్‌శాఖ కమిషనరన అనితా రామచంద్రన్, హైదరాబాద్, మేడ్చేల్ మల్కాజిరిగి జిల్లా కలెక్టర్లు అనుదీప్, గౌతమ్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరికృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్.

## నయా దేశ్‌ముఖ్ రేవంత్ పాలనను ఎండగట్టాలి: బాల్క సుమన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** దళితులు,బీసీ మంత్రులను,ఉపముఖ్యమంత్రులను వాళ్ల కాళ్ల దగ్గర కూర్చోపెట్టుకుంటున్న ఈ నయా దేశ్‌ముఖ్ రేవంత్‌రెడ్డి పాలనను ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రజలను కోరారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ ఇలా లేదని, ఇది కొత్త సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో కులం సంఘం మీటింగ్‌లో పాల్గొని మేమే పరిపాలన చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సీ,బీసీలు పాలించబడేటోళ్లు, మేం దేశ్‌ముఖ్‌లం... పాలించేటోళ్లం అని రేవంత్ చెప్పారని, ఇవాళ అది ఆచరణలో చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్?

**బిఆర్ఎస్ టికెట్ వద్దంటున్న గుత్తా తనయుడు**

**చేవెళ్ల, నల్లగొండ, భువనగిరిలో అభ్యర్థుల ఎంపికపై కెసిఆర్ కసరత్తు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** బిఆర్ఎస్ తరఫున చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పేరు ఖరారైనట్లు సమాచారం. చేవెళ్లతో పాటు నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల(భువనగిరి,నల్లగొండ) ఎన్నికల కార్యాచరణపై పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దిశానిర్దేశం చేశారు. చేవెళ్లలో సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి ఎన్నికల పోటీ నుంచి తప్పుకోవడంతో ప్రత్యామ్నాయంగా అభ్యర్థి విషయమై సమావేశంలో చర్చించారు. కొన్ని వ్యక్తిగత,ఇతర కారణాల రీత్యా రంజిత్‌రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, ఆయన ఎక్కడికీ వెళ్లరని పార్టీలోనే కొనసాగుతారని కెసిఆర్... పార్టీ నేతలకు వివరించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పరంగా చూస్తే మెజారిటీ ఉందని, లోక్‌సభ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థిత్వానికి నేతలు మొగ్గు చూపినట్లు సమాచారం. లోక్‌సభ టికెట్ ఆశించి, ఆ తర్వాత వెనక్కి తగ్గిన గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతల సమావేశానికి హాజరు కాలేదు.

## ముస్లింలంటే చిన్నచూపు.. గాడ్సే ఆలోచనల ప్రతిరూపమే సిఎం

**ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** కేంద్ర ప్రభుత్వ 'పౌరసత్వ సవరణ చట్టం-2019(సిఏఏ) అమల్లోకి తీసుకురావడంపై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి స్పందించారు. మతం ఆధారంగా కాకుండా హింసకు గురైన వారికి ఆశ్రయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది విభజన చట్టం... ముస్లింలను రెండో తరగతికి పంపాలన్న గాడ్సే ఆలోచనలకు ఇది ప్రతిరూపమని ఆరోపించారు. 'సిఏఏపై మాకున్న అభ్యంతరాలు అలాగే ఉన్నాయి. వీటి నిబంధనలను ఐదేళ్లుగా ఎందుకు పెండింగ్‌లో పెట్టారు? ఇప్పుడే ఎందుకు అమలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. వీటికి కేంద్రం సమాధానం చెప్పాలన్నారు. ముస్లింలే లక్ష్యంగా సిఏఏ, శీఎన్‌పిఆర్- శీఎన్‌ఆర్‌సీ తెచ్చారని ఆరోపించారు. ఈ మేరకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు.

# పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని ఊరు, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయనిక్క మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కేసీఆర్ పాలన అంటే నలుగురి కుటుంబ పాలన అనీ, కాంగ్రెస్ పాలన అంటే నాలుగు కోట్ల మంది ప్రజా పాలనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపుతామనీ, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

# జీవితాలు దీపాల కాంతివంతం
# చిరునవ్వుల వెలుగుల వ్యాప్తివంతం



## 2017 నుండి
## 1.65 కోట్లు
## విద్యుత్ కనెక్షన్లు జారీ

- 1,21,324 గ్రామాలకు విద్యుద్దీకరణ (మజ్‌రాలు)
- రూ.21,000 కోట్ల పెట్టుబడితో 176 ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్‌లు మరియు విద్యుత్ లైన్‌ల చైతన్యవంతం
- 2600 మెగావాట్‌ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ల స్థాపన
- గ్రామీణ ప్రాంతాలకు 18 నుంచి 20 గంటలు, తహసిల్ హెడ్ క్వార్టర్‌లకు 21 నుంచి 22 గంటలు, మరియు జిల్లా హెడ్ క్వార్టర్‌ల వద్ద 24 గంటలు విద్యుత్ సరఫరా
- 33/11KV కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 740, స్థాపించడం మరియు 1589 విద్యుత్ సబ్ స్టేషన్‌ల సామర్థ్యం పెంపుదల.
- 16,348 MW నుండి 28,900 MW కు విద్యుత్ ప్రసార విధానం యొక్క మొత్తం సామర్థ్యం పెంపుదల
- కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ ప్లాంట్, బయో బొగ్గు, బయోడీసెల్/బయో ఇథనాల్‌ల అభివృద్ధి.
- గోరఖ్‌పూర్‌లో కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ స్థాపన
- 'బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్'వేను 'సౌర విద్యుత్ ఎక్స్‌ప్రెస్ వే'గా పురోగతి
- 328 MW సౌర పైకప్పు విద్యుత్ ఉత్పాదక ప్లాంట్ స్థాపన
- అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాలను నమూనా సౌర విద్యుత్ ఉత్పాదక నగరాలుగా పరివర్తన
- ప్రస్తుతం అయోధ్యలో 10కిమీ రోడ్ పొడవున సౌర విద్యుత్ సుందర వీధి దీపాల అలంకరణతో ప్రపంచ స్థాయిలో కొత్త రికార్డు
- బుందేల్‌ఖండ్‌లో హరిత ఇంథన కారిడార్-2 ప్రాజెక్ట్ క్రింద సౌర విద్యుత్ వెలుగులు
- 4000 MW సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పాదన ప్రణాళికకు పార్క్ అభివృద్ధి
- విద్యుత్ విధానం యొక్క స్మార్ట్ మీటరింగ్ మరియు ఆధునీకరణ పురోగతి కొరకు ప్రసార పంపిణీ రంగంలో అధునాతన పథకాలు అమలు
- 1 లక్ష మందికంటే ఎక్కువగా రైతుల ప్రయోజనం పొందేటట్టుగా, డార్క్ జోన్స్‌లో ప్రవేటు గొట్టపుబావుల కనెక్షన్లపై ఆంక్షల తొలగింపు
- ప్రైవేట్ గొట్టపు బావులకు విద్యుత్ బిల్లులపై 100 శాతం రిబేటు మరియు 24 గంటలలో తప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌ల పునఃస్థాపించే హామీ చర్యలు.







## అవిఘ్నంగా నిరంతర విద్యుత్
## డబుల్ ఇంజన్ యొక్క ప్రభుత్వం

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఉత్తరప్రదేశ్.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14